(స్వాతంత్ర్య సమరానికి ఇక్షురాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక)

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
పదయం
• • •

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ శనివారం 3-6-89 సంపుటం:76 సంచిక:62 పుటలు:8 వెల: రు.1.10 పైసలు

POST BOX NO. 21 P. BUDDHA LAYOUT VIJAYAWADA A.P. HYDERABAD

అభినవ హనుమంతులు ఆ సోదరులు

తూర్పు జర్మనీలో ఉన్న సోదరుడిని తమ వద్దకు తప్పించుకునేందుకు, పశ్చిమజర్మనీకి చెందిన ఇద్దరు అపూర్వ సాహసానికి ఒడిగట్టారు తూర్పు, పశ్చిమ బెర్లిన్‌లను వేరు చేస్తున్న గోడను దాటి తూర్పు బెర్లిన్‌లో ఉన్న తమ సోదరుడుని అమాంతంగా ఎత్తుకొచ్చేశారు.

ఇంగో, హోల్గర్ అనే సోదరులు ఇద్దరూ ఒక రాత్రి పూట చీకటి పాట నిమగ్నాల్లో భారీ కావలాలో ఉన్న గోడను దాటి తూర్పు బెర్లిన్‌లో ప్రవేశించారు. ఒకతను బెర్లిన్ సోవియట్ వార్ మెమోరియల్ దగ్గర నక్కగా దిగగా మరొకతను గాలిలో చక్కెరు కొడుతూ ఉన్నాడు. కిందకు దిగిన వ్యక్తి అక్కడ ఉన్న తన సోదరుడి ఎగ్జిట్‌ను విమానంలో ఎక్కించుకోగానే, వారిద్దరూ తిరిగి క్షేమంగా పశ్చిమ జర్మనీకి చేరుకున్నారు. రాగానే తమ సాహస కార్యం విజయవంతమయినందుకు ముగ్గురు సోదరులు పార్టీ చేసుకోవడానికి విల్లారట ఈ కథ [illegible] వారే పోలీసులకు తెలిపారు సాహస కార్యం ముగియడానికి మొత్తం 20 నిమిషాలే ఎట్టేందని కూడా వారు చెప్తున్నారు.

ఇంగో, హోల్గర్‌లు కూడా 1974 1987లో తూర్పుజర్మనీ నుండి తప్పించుకు వచ్చిన [illegible] ఒక పత్రిక తెలిపింది ఈ సోదరులు ఈ మన కార్యాన్ని ఖచ్చితంగా చేశారా లేదా అనే విషయాన్ని, పశ్చిమ జర్మనీ వారి మిత్రులు నిర్ధారించలేదు వారు చెప్పే కథ [illegible]లాగానే ఉందని మాత్రం పశ్చిమ బెర్లిన్ పోలీసులు అంటున్నారు.

జపాన్ ప్రధాని యునో

టోకియో, జూన్ 2 : జపాన్ నూతన ప్రధానిగా శ్రీ సోసూక్ యునోను పార్లమెంటు మెజారిటీ వోట్లతో శుక్రవారం మధ్యాహ్నం ఎన్నుకుంది. ఆయన ఇరువైలపాటు 'ప్రొబేషన్' లో వుంటాయి. ఆ తరువాత రెండేళ్లపాటు ప్రధానిగా ఆయన్ను ధృవీకరించడం జరుగుతుంది.

పదవీ విరమణ చేస్తున్న శ్రీ నోబొరు తకేషితా నుండి శ్రీ యునో ప్రధాని పదవి స్వీకరించారు. వీరిద్దరూ మద్యపానియాల తయారీ కుటుంబాలకు చెందిన వారే.

శ్రీ తకేషితా రిక్రూట్ కంపెనీ లంచాల కుంభకోణానికి బాధ్యత వహిస్తూ ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఈ కుంభకోణం గత ఏడాది జపాన్ రాజకీయ ప్రపంచాన్ని కుదిపివేసింది. దీని ఫలితంగా జపాన్ అధికార పక్షానికి చెందిన చాలా మంది పదవులు కోల్పోయారు.

అంతకు ముందు ఉదయం అధికారపక్షమైన లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన పార్లమెంటు ఉభయ సభల సభ్యులు శ్రీ యునోను ఏకగ్రీవంగా పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. పార్టీలో తిరుగుబాటుదారులైన 48 మంది "యువతురుష్కులు" శ్రీ యునో నామినేషన్‌ను ఖండించారు. పోటీ అభ్యర్థిని నిలబెట్టేందుకు వాళ్లు చేసిన ప్రయత్నాన్ని పార్టీ కార్యవర్గం పూర్తిగా తిరస్కరించింది.

ఈ తిరుగుబాటు దారులను నలుగురు పార్టీ నాయకులు బలపరచారు. ఈ నలుగురు నాయకులలో ముగ్గురికి వారి వర్గాలంటూ వున్నాయి. అయితే వారు ఆఖరు క్షణంలో శ్రీ యునో నామినేషన్ ఏకగ్రీవంగా జరిగిందనిపించేందుకు నామినేషన్ వేశారు.

శ్రీ యునో వయస్సు 66 ఏండ్లు. యుద్ధానంతరం ఈయన జపాన్ 15వ ప్రధాని. 1889లో,

అనగా 100 ఏళ్ల క్రితం దేశ రాజ్యాంగ చరిత్ర ప్రారంభమైనప్పటి నుండి చూస్తే ఈ 47 వ ప్రధాని. 1987 లో శ్రీ తకేషితా తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు శ్రీ యునో విదేశాంగ మంత్రి అయ్యారు.

రిక్రూట్ కంపెనీ లంచాల కుంభకోణంలో శ్రీ తకేషితా ప్రభుత్వంలోని అతిరథ మహారథులంతా పదవులు కోల్పోయారు. 20 కోట్లకు పైగా ఎన్‌లు పుచ్చుకున్న శ్రీ తకేషితా కూడా గత ఏప్రిల్ 25న తన రాజీనామాను ప్రకటించారు.

నూతన ప్రధాని శ్రీ యునో శ్రీ కనక పోనే సహచరుడు. విదేశాంగ మంత్రిగా శ్రీ యునో రష్యావట్లు కలిసి వైఖరి ప్రదర్శించారు. అమెరికాతో జపాన్ ప్రత్యేక సంబంధాలను సౌహార్దమైనంత ఎక్కువ ప్రయోజనకరంగా వాడుకున్నారు. జపాన్‌ను ఆసియా-పసిఫిక్ ప్రాంతము ఒక నియోజకవర్గము వంటిదనే భావాన్ని వెంపొందించారు.

కుంభకోణాల కళంకంలేని కొద్ది మందిలో శ్రీ యునో ఒకరని ఆయన్ను బలపరచిన వర్గాలలో ఒక వర్గం నాయకులు అన్నారు.

శ్రీ యునో శ్రీ తకేషితా నుండి పార్టీ అధ్యక్ష పదవిని, ప్రధాని పదవిని చేబట్టారు. అంతేగాకుండా విస్తృతమైన రాజకీయ సంస్కరణల గురించి మార్గదర్శక సూత్రాలను కూడా స్వీకరించారు.

ప్రధానిగా శ్రీ తకేషితా పదవీకాలం అక్టోబరు ఆఖరు వరకు వుండవలసింది. ఆయన రాజీనామా చేయడంవల్ల, యిప్పుడు ఆయన స్థానే శ్రీయునో ఎన్నిక కావడం వల్ల శ్రీ యునో ఇప్పటి నుండి అక్టోబరు ఆఖరు వరకు ఆసన్నర్గ ప్రధానిగా వుంటారు. తరువాత రెండేండ్లు పూర్తికాలపు ప్రధానిగా ఆయన్ను పార్లమెంటు ధృవీకరించవలసి వుంటుంది.

రాజస్థాన్ మంత్రి రాజీనామా

జైపూర్, జూన్ 2 : దగ్గరి బంధువుకు గనులు త్రవ్వకం కౌలును మంజూరు చేయించడంలో ఆయన పాత్ర వుందనే ఆరోపణతో వచ్చిన వివాదం కారణంగా రాజస్థాన్ గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్ రాజీనామా యిచ్చినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

ఢిల్లీలో గురువారం ఆయన తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి శ్రీ శివచరణ్ మాథుర్‌కి యిచ్చారు. ముఖ్యమంత్రి ఆ లేఖను ఆమోదార్థం గవర్నర్‌కు పంపుతారని అధికార వర్గాలు తెలిపాయి.

మంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్‌పై వచ్చిన రిట్ దరఖాస్తును రాజస్థాన్ హైకోర్టు మొన్ననే అడ్మిట్ చేసుకుంది.

పంచాయతీలలో రెవిన్యూ విలీనం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2 : పంచాయతీరాజ్ శాఖలో రెవెన్యూ శాఖను విలీనం చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ డి.వీరయ్యచౌదరి తెలిపారు.

శుక్రవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో రెవిన్యూ శాఖను విలీనం చేయాలని చాలా మంది ప్రజానీకం కోరుతున్నారని, రెవిన్యూ శాఖను పంచాయతీరాజ్ శాఖలో విలీనం చేయడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.

పంచాయతీరాజ్ శాఖలో రెవిన్యూశాఖ విలీనం విషయంపై రెవిన్యూ శాఖ ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను కూడా తెలుసుకుని ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ఈ రెండు విభాగాలను విలీనం చేయడం వల్ల ప్రజలకు సమర్థవంతమైన పరిపాలనను అందించవచ్చని ఆయన తెలిపారు.

ఈ రెండు విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తీసుకువస్తే ప్రజల సమస్యలు పరిపాలనా సమస్యలకు పరిష్కారం జాప్యం చేయడానికి అవకాశము వుండేదని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్‌కు ఒక పాఠశాల భవనానికి అవసరమైన స్థలాన్ని రెవిన్యూ శాఖ మంజూరు చేయవలసి వున్నదని, ఈ స్థలం మంజూరుకు రెవిన్యూ శాఖ అభ్యంతరాలతో కొన్ని నెలల పాటు జాప్యం చేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. పంచాయతీ, రెవిన్యూ శాఖల కార్యాలయము ఒకే ప్రాంగణంలో వున్నప్పటికి ఒక శాఖకు అవసరమైన సమాచారం తెలుసుకొనడానికి చాల రోజులు పడుతుందని ఒక శాఖ అధికారులతో సమస్యలను చర్చించి పరిష్కరించకండ పైళ్ళపై వ్యవహారం నడుపుతూ నెలల తరబడి జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖను పటిష్టం చేస్తాం

భూముల రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి పేరుకు పోయిందని ప్రజలలో భావన నెలకొని వున్నదని ఈ శాఖలో అవినీతిని నిరోధించడానికి పటిష్టం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

నగరంలో భూమి విలువను తక్కువ చేసి వాల్యూషన్ ఆఫీసర్ ఒక నెలలో ప్రభుత్వానికి రావలసిన ఇళ్ల రూపాయల అదాయం చేయాల్సివుంటుందని ఆయన అన్నారు.

వి.పి.పై చంద్రశేఖర్ చంద్రనిప్పులు

న్యూఢిల్లీ, జూన్ 2 : పార్టీలో కొందరు సీనియర్ నాయకులు వివాదాస్పదమైన నియామకాలు, బహిష్కరణలు చేయడం ద్వారా పదవీ స్థాయిలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని జనతాదళ్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ ఆరోపించారు. వీరెంతో కాలం ఈ అధికారాన్ని నిలుపుకోలేరని ఆయన అన్నారు.

గురువారం రాత్రి శ్రీ చంద్రశేఖర్ యు.ఎన్.ఐ. తో సంభాషించారు. సమస్యలు సృష్టించడానికి ప్రయత్నించేవారుఎంతోకాలం వుండరని ఆయన పేర్కొన్నారు. పార్టీ పటిష్టతను, కాంగ్రెస్ (ఐ)కు వ్యతిరేకంగా దళ్ ఐక్యంగా కృషి చేయాలని తాను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయాలంటే ఇచ్చి పుచ్చుకొనే వ్యవహారమే గాని, ఏకపక్షం కాదని ఆయన అన్నారు.

భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమాలపై ఆయన తన అనుచరులతో గత రాత్రి వరకు పలుపార్లు సమావేశాలు జరిపారు. బీహార్ జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ రఘునాథ్ ఝూను శ్రీ వి.పి. సింగ్ తొలగించిన విషయమై ఆయన శ్రీ దేవీలాల్‌కు గత వారం ఒక లేఖ రాశారు. లేఖలో ఆయన ఈ వ్యవహారంపై తమ విరసన తెలిపారు. దీని గురించి ప్రస్తావిస్తూ, శ్రీ చంద్రశేఖర్, శ్రీ దేవీలాల్ సమాధానం కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. శ్రీ ఝూ విషయంలో శ్రీ సింగ్ చర్యకు శ్రీ దేవీలాల్ ఆమోదం తెలిపారన్న వార్తల గురించి మాట్లాడుతూ, పత్రికల వార్తల బట్టి మాట్లాడనని, శ్రీ దేవీలాల్ సమాధానం కోసం వేచి ఉంటానని శ్రీ శేఖర్ చెప్పారు.

పార్టీ నాయకుల నియామకాలు, బహిష్కరణల వల్ల గందరగోళమే కాక, అసంతృప్తి కూడా కలుగుతున్నట్లు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

అయితే తన కుడిభుజం లాంటి ఝాని తీసివేసినందుకు తాను బాధపడడం లేదని ఆయన తెలిపారు. ఇలాంటి తొలగింపులు కొన్ని గమనికలో కూడా లేవని చెప్పారు. తమిళనాడు దళ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. నెంగలియప్పన్‌ను కూడా సరైన కారణం లేకుండానే తీసేశారని ఆయన విమర్శించారు.



సునీల్ దత్‌కు అవార్డు

బొంబాయి, జూన్ 2: ప్రముఖ నటుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ సునీల్ దత్‌కు ప్రముఖ్ అకాడమి వారి ప్రతిష్టాత్మకమైన "జాతీయ సమైక్యత అవార్డు" లభించింది.

సెప్టెంబరు 19న జరిగే అకాడమి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా లక్ష రూపాయలు అవార్డును సునీల్ దత్‌కు అందజేస్తామని అకాడమి అధ్యక్షులు శ్రీ నానిక్ కృపాలి ప్రకటించారు.

జాతీయ సమైక్యత అవార్డు కమిటీలో మహారాష్ట్ర మంత్రులు సుశీల్ కుమార్ షిండే, విలాస్‌రావ్ దేశ్‌ముఖ్‌లు వున్నారు.

ప్రతిమూడేళ్ళకు ఒకసారి వ్యక్తులకుగాని, సంస్థలకుగాని ఈ జాతీయ సమైక్యత అవార్డు ఇస్తారు.

మంత్రి ఎన్నిక చెల్లదు

చండీఘర్, జూన్ 2 : హర్యానా రవాణా శాఖ సహాయ మంత్రి శ్రీ ధర్మవీర్‌సింగ్ ఎన్నికను పంజాబ్, హర్యానా హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఆయన్ను 6 ఏండ్ల పాటు అనర్హుణ్ణి చేస్తూ తీర్పు యిచ్చింది.

శ్రీ ధర్మవీర్ సింగ్ గత అసెంబ్లీ ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌ను భవానీ జిల్లాలోని తోషం నియోజకవర్గం నుండి వోడించారు.

న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎస్. కాంగ్ తీర్పు యిచ్చారు.

శ్రీ అమర్ సింగ్, మరో యిద్దరు వేసిన రిట్ దరఖాస్తును అనుమతిస్తూ, వారికి ఖర్చుల క్రింద రు. 5 వేలు చెల్లించాలని, న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

ఎన్నిక చెల్లదని ప్రకటిస్తూ, రెండు విషయాలలో శ్రీ ధర్మవీర సింగ్ తప్పు చేశారని, తాను ఎన్నికయ్యేందుకు సహాయం చేయవలసిందిగా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఎం.ఎల్. సారవడ్‌ను కోరారని, శ్రీ బన్సీలాల్‌కు అనుకూలంగా పోలైన ఓట్ల రూపురేఖలను చెడగొట్టాడని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు.

ఎన్నికల సమయంలో అసత్యము చెప్పనందుకు ఎందుకు తనను ప్రాసిక్యూట్ చేయరాదో సంజాయిషీ యిచ్చుకోవలసిందిగా కూడా కోర్టు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ సరవడ్‌కు [illegible] యిచింది.

పంజాబ్‌లో 4 గురి హతం

చండీఘర్, జూన్ 2 : పంజాబ్‌లో గత 24 గంటలలో జరిగిన సంఘటనలలో ఇద్దరు ఉగ్రవాదులు సహా నలుగురు వ్యక్తులు మరణించారు.

అమృత్‌సర్ జిల్లాలోని కోట్ మహతాబ్ అనే గ్రామంవద్ద నేటి ఉదయం భద్రతా దళాలు జరిపిన కాల్పులలో గుర్తుతెలియని ఒక ఉగ్రవాది మరణించాడు.

కాంగ్రెస్‌కౌన్సిలర్లకు తాఖీదులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2: ఉప్పల్ కలాన్, తిరుపతి మునిసిపాలిటీలల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపాధ్యక్షులపై వచ్చిన అవిశ్వాసతీర్మానాలకు అనుకూలంగా ఓటు చేసినందుకు కాంగ్రెస్ కౌన్సిలర్‌లకు పి.సి.సి. సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. మదన్‌మోహన్ తెలిపారు.

ఈ మునిసిపాలిటీలలో తొమ్మిది లేక పదిమంది కౌన్సిలర్‌లుపార్టీ ఇచ్చిన విప్‌ను ధిక్కరించి ఉపాధ్యక్షులకు వ్యతిరేకంగా ఓటు చేశారని శుక్రవారంనాడు ఆయన విలేకరులకు తెలిపారు. ఉప్పల్ కలాన్ మునిసిపాలిటీలో కౌన్సిలర్‌లు విప్‌ను ధిక్కరించడమే కాక తెలుగుదేశం, బి.జె.పి. పార్టీలతో కుమ్మక్కయ్యారని ఆయన చెప్పారు. కౌన్సిలర్‌లను ఏక తాటిపై ఉంచలేకపోయినందుకు తిరుపతి కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. శ్రీ మబ్బు రామిరెడ్డికి కూడా నోటీసు జారీ చేశానని ఆయన చెప్పారు. తిరుపతి మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడి ఎన్నికకు ఈనెల 8వ తేదీని నిర్ణయించారని, అయితే ఆ రోజు ఓటింగ్‌కు హాజరు కాకుండా అందరూ కలసి అభ్యర్థిని నిర్ణయించుకోవాలని పార్టీ కౌన్సిలర్‌లకు లేఖలు రాసిందని తెలిపారు.

హైదరాబాద్ నగర్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ పి. జనార్దన్‌రెడ్డికి నోటీసు జారీ చేశారా అని అడగ్గా ఆ విషయం అధిష్టాన వర్గమే చూసుకుంటుందని ఆయన చెప్పారు.

ప్రధానికి చెన్నారెడ్డి లేఖ

కర్నూలు జిల్లా అత్మకూరు మండలం పడ్లరామాపురం గ్రామంలో ఈనెల 29వ తేదీ జరిగిన ప్రమాదంలో నష్టపోయిన వారికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ పి.సి.సి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి ప్రధానికి లేఖ రాశారు. ఈ ప్రమాదంలో 350 ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఐదుగురు చనిపోయారని, ప్రధాని సహాయ నిధి నుంచి లక్ష రూపాయలు సహాయం ఇప్పించాలని కోరుతూ కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ దుసాల ఈశన్న పి.సి.సి. అధ్యక్షునికి టెలిగ్రాం పంపారు.

ఇస్లామాబాద్, జూన్ 2 : అఫ్ఘనిస్తాన్ తిరుగుబాటుదారులు రాకెట్‌లు కాబూల్‌పై దాడి చేయగా నలుగురు చనిపోయారని మరో తొమ్మిది మంది గాయపడ్డారని కాబూల్ అధికార రేడియో నేడు తెలిపింది.

ప్రశ్నాపత్రాల చోరి : సైన్యాధికారి అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 2 : సైన్యంలో హవాల్దార్ ఉద్యోగాలకొరకు నిర్వహించ తలపెట్టిన పరీక్షల ప్రశ్నాపత్రాలను చోరి చేశారనే ఆరోపణపై అరెస్టు చేసిన సైనిక ప్రధాన కార్యాలయ అధికారిని ఢిల్లీ కోర్టు రిమాండ్‌కు పంపించింది.

నిందితుడైన అధికారి శ్రీ ఆర్.కె. శర్మను నిన్న మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. మే 29 న శర్మను సి.బి.ఐ. అరెస్టు చేసింది.

6 నెలలో రైతులందరికి పాస్ పుస్తకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2: రాష్ట్రంలో రైతులకు భూముల వివరాలకు సంబంధించి, పాస్ పుస్తకాలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమయిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ డి. వీరయ్యచౌదరి తెలిపారు.

శుక్రవారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భూమి వివరాల పుస్తకాల చట్టం ప్రకారం రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయడానికి నోటిఫికేషన్ ఈ నెల మొదటివారంలో జారీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతుల పాస్ పుస్తకాలకు సంబంధించి నిబంధనలను కూడా రూపొందించామని ఈ [illegible] రోజులు నాటికి వాటిని [illegible] పూర్తవుతుందని [illegible] తెలిపారు.

రైతులు తమ భూముల వివరాలను ప్రకటించడానికి నోటిఫికేషన్ [illegible] మని మంత్రి శ్రీ వీరయ్యచౌదరి చెప్పారు. దినామీ భూముల వివరాలను కూడా ప్రకటించాల్సి ఉన్నదని ఆయన తెలిపారు. దినామీ భూములను పగడ్బందీగా తనిఖీ చేస్తామని ఆయన చెప్పారు. రైతులకు పాస్ పుస్తకాలు జారీచేయడానికి జిల్లా కలెక్టర్‌కు పూర్తి అధికారాలు ఇచ్చామని, ఇందుకుగాను, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించడానికి జీపులను, నిధులను సమకూర్చడం జరిగిందని మంత్రి తెలిపారు.

నగరంలో ప్రభుత్వ ముద్రణాలయంలో ముద్రించిన పాస్ పుస్తకాలను కూడా జిల్లా రెవెన్యూ అధికారులకు ఇచ్చామని శ్రీ చౌదరి తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన బాధాదేవీలను సబ్-కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవాలని ఆ తర్వాత జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవాలని ఆయన చెప్పారు. పాస్ పుస్తకాలకు రాష్ట్రపతి ఆమోదం కూడా లభించినదని, రుణాల విషయంలో రిజర్వ్ బ్యాంకు కూడా ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి అన్ని బ్యాంకులు అంగీకరించాయని, బ్యాంకర్ల సమావేశం కూడా ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఈ పాస్ పుస్తకాలు రైతులకు చట్టపరమైన డాక్యుమెంట్లుగా ఉపయోగపడతాయని శ్రీ చౌదరి చెప్పారు.

పాస్ పుస్తకాల అసలు ప్రతి, నకలు రెండూ పుస్తకాలుగా జారీ చేస్తామని, పట్టాదారులకు, కౌలుదారులకు కూడా ఈ పుస్తకాలను ఇస్తామని రెవెన్యూ మంత్రి తెలిపారు. కౌలుదారులు కూడా ఈ పాస్ పుస్తకాల ద్వారా రుణాలు పొందవచ్చని ఆయన చెప్పారు.

మండలాల పునర్‌వ్యవస్థీకరణ

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుమేరకు రాష్ట్రంలో రెవెన్యూ మండలాలను పునర్‌వ్యవస్థీకరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అత్యవసరమైన సందర్భాలలో మండల కేంద్రాలను మార్చడం, ప్రజలకు అవసరం అనుకున్నపుడు మరి కొన్ని కొత్త మండలాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పా-

(మిగతా 2 వ పేజీలో)

సున్నాగా మారిపోయే
చెన్నారెడ్డి ఇష్టాల్!
పీ.సీ.సీ. నేతకింక
అడుగడుగున కష్టాల్!!

పక్షమాన తాలిగో
పస్తానుల బాజ్యం!
గాంధీ టోపీలెగాని
క్రమశిక్షణ పూజ్యం!!

- మధుర

అష్టసది

ఆంధ్రపత్రిక

పాఠకులకు మనవి
న్యూస్‌ప్రింటు ధర,యితర ముడిసరకులు గణనీయంగా పెరిగినందున తేది.4-6-1989 నుండి ఆదివారం సంచికను రు.1-50 పైసలకు పెంచడమైనది. పాఠకులు, ఏజెంట్లు విషయమిది తమ సహకారాన్ని అందిస్తారని ఆశిస్తున్నాము.

హర్యానా ఎమ్మెల్యేపై 'దేవి' ఆగ్రహం!

చండీఘర్, జూన్ 2 : హర్యానా జనతాదళ్ శాసనసభ్యుడు శ్రీ రఘుయాదవ్‌ను పార్టీవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు ఐదేళ్ళపాటు పార్టీనుండి బహిష్కరిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ శుక్రవారంనాడు ప్రకటించారు.

శ్రీ రఘుయాదవ్ రాష్ట్రంలో జనతాదళ్ ప్రధాన కార్యదర్శిగా కూడా వున్నారు. అందువల్ల శ్రీ యాదవ్‌కు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్నందుకు షోకాజ్ నోటీసును కూడా యిచ్చామని శ్రీ దేవీలాల్ అన్నారు.

శాసన యిచ్చినట్లు నోటీసుకు శ్రీ యాదవ్ యిచ్చిన సమాధానం అసంతృప్తికరంగా వున్నందున లెజిస్లేచర్ పార్టీనుండి ఐదేళ్ళపాటు బహిష్కరించాలని నిర్ణయించినట్లు శ్రీ దేవీలాల్ చెప్పారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న శ్రీ యాదవ్‌పై తగు చర్య తీసుకోవాలని రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడైన శ్రీ ఓమ్‌ప్రకాశ్ చౌటాలాకు కూడ ఒక లేఖ వ్రాసినట్లు శ్రీ దేవీలాల్ అన్నారు.

మహేందర్‌ఘర్ జిల్లాలోని రేవారి నియోజకవర్గానికి శ్రీ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సహకార శాఖమంత్రి శ్రీ రఘువీరసింగ్‌పై అనేక అరోపణలను చేసినందుకు యింతకుముందే లెజిస్లేచర్ పార్టీనుండి ఆయన్ని సస్పెండ్ చేశారు.

రేపటి ఆంధ్రపత్రిక ఆహ్లాదవేదిక

మీ కోసం
మీ అభిమాన సంస్థ కానుక
అమ్ముల పొదిలో
ఆగ్నేయాస్త్రం
భారత రక్షణ శాస్త్రం సంధించిన అగ్ని
వివరాలు, విశ్లేషణ,
పూర్వాపరాలు
హాయిగొల్పే హాలీవుడ్
కథ

కలల కర్మాగారం హాలీవుడ్ అలనాడు, యాభై సంవత్సరాల
కింద ఎలావుండేది ? ఐదు దశాబ్దాల పరిణామక్రమంలో
హాలీవుడ్ పొందిన మార్పులేమిటి ?

మాయాత్యాగి పౌరుషాగ్ని

తొమ్మిది సంవత్సరాల కింద ఖాకీ కసాయితనానికి జీవితం బలైపోయిన
మాయా త్యాగి పౌరుషాగ్ని ప్రజ్వలనం.

ఇంకా...
దుస్సహదృశ్యం, సంసార చక్రం, బిస్కట్ల కంపెనీ [illegible]
ఘర్షణ, మానసికారోగ్యం సాధించే ధ్యానం,
ఖేలావిలాసం, పురుషపురాని ముచ్చట్లు ...
ఎన్నెన్నో....

నిరుద్యోగయువతీ,యువకులకు

నెలకు 750 రూ.ల వరకు సంపాదించటానికి అవకాశం!

మీకు ఎదుటి వారిని ఒప్పించ గల చొరవ, ఫలితాలు రాబట్టగల దీక్ష, పట్టుదలగా ఇచ్చిన పనిని సమర్థవంతంగా నెరవేర్చగలనే ఆత్మవిశ్వాసం, విరివిగా ప్రయాణించుటలో ఆసక్తి, పని చేయుటలో మురుకుదనం, ఉత్సాహం వుంటే, "ఆంధ్రపత్రిక" ప్రచురణలకు "ప్రమోటర్"గా పని చేయుటకు మీరు అర్హులే!

కనీస విద్యార్హతగా ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన వారు, పూర్తి వివరములతో ఈ దిగువ అడ్రసుకు 6-6-89వ తేదీన, పొయంత్రం 5 గంటలకు స్వయంగా హాజరు కాగలరు.

విపణి న్యూస్‌పేపర్ మార్కెటింగ్ ప్రై. లిమిటెడ్
14-9-16, తిరుమలరావుస్ట్రీట్,
హనుమాన్ పేట, విజయవాడ-520 003.

South Central Railway
NOTIFICATION

No. P(RC)563/CP/Technical

In continuation of this Railway's notification No P(RC)563/CP/Technical dt. 10-4-89 the receipt of applications is extended upto 15-6-89 inrespect of category No. 3-App. Mechanic/TXSs in scale Rs. 1400-2300(RSRP) only. The other conditions/qualifications for the said category remain unchanged.

Chief Personnel Officer

Pub 139/89-90

RAILWAY RECRUITMENT BOARD, MADRAS-86

NOTIFICATION NO. 16/88-89

FOR THE ATTENTION OF CANDIDATES APPEARING FOR THE WRITTEN EXAMAINATION CONDUCTED BY RAILWAY RECRUITMENT BOARD, MADRAS, FOR THE CATEGORIES OF CATERING SUPERVISOR GRADE-III OF EMPLOYMENT NOTICE NO. : 2/87-88 AND TYPIST (ENGLSH)& JUNIOR STENOGRAPHER (ENGLISH) OF EMPLOYMENT NOTICE NO. : 2/87-88 & 1/88-89.

Further to this office Notification No. 15/88-89 dated 3 5 1989, the above written examination scheduled to be held on 7 5 1989 at various centres at Madras, Tiruchirapalli and Madurai and which had been postponed due to Ramzan will now be held at various centres at Madras, Tiruchirapalli and Madurai on 18th JUNE, 1989 (SUNDAY) Individual intimation to all the candidates has already been sent by post.

Madras-86,
Dt, 3 6 1989 CHAIRMAN.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్, వర్క్స్‌బ్రాంచ్

టెండర్ నోటీసు

No DEN/II/BZA/23/89/Dt. 30-5-89

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు తేది 10-7-89 సా. 3 45 గంటల వరకు సీల్డు టెండలు యీ దిగువ సంతకపుదారునికే కోరబడుచున్నవి

వ నెం	టెండరు నెంబరు	పనివివరము	సుమారు విలువ రు.	ధరావతు సొమ్ము రు.
1	54/DEN /I/89	రాయనపాడు వాగన్ వర్క్ షాపు-స్క్రాప్ డిపోలో వాగన్లనుండి స్క్రాప్‌ను అన్‌లోడ్ చేయుట మరియు పి.ఎల్.నెంబర్ల ప్రకారంలాట్లు కట్టుట. (ఒక బటం మాత్రం)	240000	6000

నిర్ణీత టెండరు ఫారములను సెట్టు 13 రు. 31-85 పైసలు చెల్లించి నగదు రశీదులు దాఖలు చేసుకొని స్వయముగాను లేదా సెట్టు 13 రు 41-85 పైసలు చెల్లించి పోస్టు ద్వారాను డివిజనల్ రైల్వే మేనేజరు/వర్క్స్ బ్రాంచి, ద.మ.రైల్వే, విజయవాడ వారి కార్యాలయము నుండి పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదును డివిజనల్ క్యాషియర్/పే/దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ వారికిగాని లేదా దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషను మాస్టరుకైననూ చెల్లించి సదరు రశీదును వినతి పత్రంలో టెండరు ఫారము సరఫరా కోసం ఈ కార్యాలయంలో దాఖలు పర్చవలెను. టెండరు ఫారములు యితరులకు మార్చుకోనరాదు మరియు టెండరు ఫారములు ఖరీదు తిరిగి యివ్వబడదు. ఈ కార్యాలయములో సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. టెండరు షెడ్యూళ్ళు సరఫరా కోసం డిమాండుడ్రాఫ్టులు, మని ఆర్డర్లు, పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు. లేది 10-7-89న ఏకారణము చేతనైన శెలవు దినముగా ప్రకటించినప్పుడు టెండర్లు ఆ మరుసటి పని దినమున తెరవబడును.

గమనిక: టెండర్లతోపాటు తమ యోగ్యతలు అనగా సాల్వెన్సీ, అనుభవం, ప్రస్తుత ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌లను మరియు కోరదగిన ధరావతు సొమ్మును టెండర్లతో తప్పనిసరిగా దాఖలు పరచవలెను. లేని పక్షంలో టెండర్లు నిరాకరించబడును.

పోస్టు ద్వారా టెండరు ఫారములు జారీకి ఆఖరు తేది: 26-6-89
ఖుద్దున టెండరు ఫారములు జారీకి ఆఖరు తేది: 6-7-89
ధరావతు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది: 7-7-89

టెండర్లు దాఖలుచేయు ఆఖరు తేది సమయం: 10-7-89 సా. 3-45గం.

టెండర్లు తెరచు తేది, సమయం 10-7-89 సా 4-00 గం

డివిజనల్ ఆఫీసు, వర్క్స్‌బ్రాంచి డివిజనల్ రైల్వే మేనేజరు,
విజయవాడ, తేది 30-5-89 విజయవాడ
B/W 496/I/4/TN/T V/Open

ఉమ్మడి చిహ్నంపై సంప్రదింపులు

చండీగఢ్, జూన్ 2 : రానున్న లోక్ సభ ఎన్నికలలోఉమ్మడి చిహ్నంపై పోటీ చేసేందుకు జనతాదళ్ అధ్యక్షులు శ్రీ వి.పి.సింగ్ యితర జాతీయ ఫ్రంట్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ తెలియజేశారు.

కేంద్రంలో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వాన్ని కుప్పకూల్చేందుకు అన్ని ప్రతిపక్ష పార్టీల మధ్య ఎన్నికల పొత్తు సాధ్యంకాగలదని అశిస్తున్నట్లు పత్రికాగోష్ఠిలో ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఎన్నికల సర్దుబాట్లపై భారతీయ జనతా పార్టీ నాయకులతో జరుపుతున్న సంప్రదింపుల విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ విషయమై జనతాదళ్, బి.జె.పి.ల జాతీయ నాయకులు తమ ప్రతినిధి వర్గాలకు మార్గదర్శక సూత్రాలను జారీ చేశారని అన్నారు.

ఈ విషయమై ఎక్కువ వివరణ నిచ్చేందుకు తిరస్కరించారు. ఏ రాష్ట్రంలోను కూడా ఉభయ పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుకు ఇబ్బంది వుండదన్నారు.

హర్యానాకు సంబంధించినంత వరకు ఎటువంటి ఇబ్బంది వుండదని అన్నారు.

రైతులను వేధిస్తే సస్పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2 : రైతులను వేధిస్తూ బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్న సహకార బ్యాంకు అధికారులను సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తమకు వాగ్దానం చేసినట్లు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీబండారు దత్తాత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు.

బుధవారం ఆయన బలవంతపు వసూళ్ళపై ముఖ్యమంత్రికి మెమొరాండం ఇవ్వగా శ్రీ రామారావు పై విధంగా చెప్పినట్లు తెలిపారు.

నాకౌట్ దశలో కేరళ, కర్నాటక

షోలాపూర్, జూన్ 2 : ఇక్కడ జరుగుతున్న జూనియర్ జాతీయ బాస్కెట్ బాల్ పోటీలలో కేరళ, కర్నాటక బాలికల జట్లు నాకౌట్ దశలో ప్రవేశించాయి.

కేరళ బాలికలు 72-35 పాయింట్లతో బీహార్‌ను, కర్నాటక జట్టు 54-32 పాయింట్లతో పశ్చిమ బెంగాల్‌ను ఓడించాయి.



ప్రెసిడెంట్ ట్రస్టీయన్ నాయకులతో మాట్లాడుతున్న సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ కె.వి.వి.కె.

నున్నలో 400కె.వి. స్విచ్ యార్డు

విజయవాడ, జూన్ 2 : రామగుండంలోని సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి విజయవాడకు నేరుగా సులభంగా విద్యుత్ సప్లయికోసం నేషనల్ థర్మల్ విద్యుత్ కార్పొరేషన్ వారు విజయవాడ సమీపంలోని నున్న గ్రామంలో నిర్మించ తలపెట్టిన 400 కె.వి.స్విచ్ యార్డు పుపయోగపడుతుంది.

నున్న గ్రామంలో 30 కోట్ల రూపాయల వ్యయంతో ఎన్.టి.పి.సి. 130 ఎకరాల స్థలంలో ఈ ప్రాజెక్టు నిర్మించ తలపెట్టింది.

ఇదివరకు రామగుండంలో నుంచి 400 కిలో వాట్టు లైన్ ద్వారా నాగార్జున సాగరుకు చేరి అక్కడి నుంచి 210 కె.వి.లు వి.టి.పి.ఎస్. సబ్ స్టేషన్ మీదుగా గుణదలసబ్ స్టేషన్‌కు ఎ.పి.ఎస్.ఇ.బి.లైన్స్‌లో చేరి విజయవాడ పరిసర ప్రాంతాలకు సప్లయి అవుతూ వున్నది. ఈ కొత్త స్విచ్ యార్డు వల్ల విజయవాడకు నేరుగా రామగుండం నుంచి 400 కిలోవాట్టుల విద్యుత్ సప్లయి అవుతుంది. ఈ లైను విశాఖపట్టణం దాకా సప్లయి అవుతుంది. దీనివల్ల మార్గ మధ్యంలో విద్యుత్ ఎక్కువగా వృధా కాకుండా నివారించడానికి వీలవుతుంది.

1978లో నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ ఏర్పడింది. దక్షిణ భారతదేశంలో కడప, బెంగుళూరు, హైదరాబాద్, నాగార్జున సాగర్‌ల తరువాత విజయవాడ స్విచ్ యార్డు అయిదవది.

రామగుండంలో ఉత్పత్తవుతున్న 1500ల మెగావాట్ల విద్యుత్‌లో మన రాష్ట్రానికి 27 శాతం మాత్రమే సప్లయి చేస్తుంది. నున్న గ్రామంలో ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని సేకరించడానికి విజయవాడ రెవిన్యూ అధికారులు చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు.

ఈ స్థలంలోనే సిబ్బందికి క్వార్టర్లు, కార్యాలయమూ పెద్ద ఎత్తున నిర్మించడానికి ప్రాజెక్టు లో భాగంగా కృషి సాగుతోంది.

స్థలసేకరణ అనంతరం 2 సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి కాగలదని విశ్వసనీయంగా తెలిసింది.

ట్రాన్స్‌మిషన్ శక్తి నష్టాల్ని నివారించడానికి లోవోల్టేజి సమస్య పరిష్కారానికి ఎన్.టి.పి.సి. ఈ ప్రాజెక్టు తలపెట్టింది.

కొండపల్లి వర్గం రవి ఎస్.పి.కి లొంగుబాటు

కాకినాడ, జూన్ 2 : పీపుల్స్‌వార్ గ్రూప్ అయిన కొండపల్లి సీతారామయ్య వర్గంలోని, ఏజెన్సీలోని నాగులకొండ దళానికి చెందిన రవి అనే కందా నాగేశ్వరరావు మే 31న తూ.గో.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ డి.టి. నాయక్‌కు లొంగిపోయినట్లు ఈ రోజు పోలీసు అధికార్ల సమక్షంలో కాకినాడలో పత్రికా విలేఖర్లకు ఆయన వెల్లడించారు.

రవితో కలిపి ఇంత వరకు 8మంది స్వచ్ఛందంగా లొంగిపోగా 14మందిని అరెస్టు చేయడం జరిగింది. అయితే ఏజెన్సీ ప్రాంతంలో లొంగిపోయిన మొదటి ఉగ్రవాది, రవి అని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ నాయక్ తెలిపారు. దళంలో, ముగ్గురు మహిళలు జయమ్మ, పార్వతక్కలతో పాటు 10మంది కలరని, ఈ దళానికి శంకరన్న కమాండర్ అని, రవి వెల్లడించారు. జనవరి నెలలో బెడ్డిపాలెంలో చెరుకూరి జమీందారు కాళ్ళు నరికిన సంఘటనలో వున్నట్లు రవి వెల్లడించారు. దళ సభ్యులు సుమారు నాల్గు గంటలు మాత్రమే రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారనీ, ఆ సమయంలో రివాల్వర్ రేంజిలో, సెంట్రీ గస్తీ తిరుగుతూ వుంటారని, అధునాతనమైన ఎ.కె. 67 రివాల్వరులు కూడా వారు పుపయోగిస్తారనీ, రవి వివరించాడు.

రక్షణశ్రేణి సమీపంలో యిలసన్ అనే అతి ప్రమాదమైన ప్రేలుడు పదార్థాన్ని ముందు జాగ్రత్త చర్యగా వుంచటం జరుగుతుందనీ రవి వెల్లడించారు.

డా. ఎల్.ఎన్. రావు సస్పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2 : వైద్యవిధాన పరిషత్ మాజీ కమీషనర్ డాక్టర్ ఎల్.ఎన్. రావును రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

డాక్టర్ రావు ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా వున్న రోజులలో మందుల కొనుగోలు విషయమై అవకతవకలు జరిగాయన్న అభియోగంపై ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

పోలీసువ్యవస్థ పటిష్ఠతకు చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 2 : రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ టి. మాధవరెడ్డి ఈ మధ్యాహ్నం విశాఖపట్నంలో ప్రసంగిస్తూ, విశాఖలో పోలీసు బలగం పెంచనిదే పోలీసు కమీషనరేట్ ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని స్థానిక శాసనసభ్యుడు తదితర ప్రముఖులు చేసిన సూచనలు గమనించానని పోలీస్ కమీషనరేట్ సమర్థవంతంగాను, సమర్థంగాను పని చేయడానికి విశాఖపట్టణంలో పోలీసు సిబ్బందిని పెంచే ప్రతిపాదన పరిశీలించగలనని తెలియజేసారు.

విశాఖపట్నంలో పోలీసు కమీషనర్‌కి ఎక్కువ అధికారాలు ఇచ్చే యోచన కూడా ఇస్తున్నట్లు హోంశాఖామంత్రి తెలిపారు.

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి అనేక చర్యలు తీసుకోబడుతున్నాయని 390 పోలీసు స్టేషన్లకి స్వంత భవనాలు నిర్మించడానికి నిధులు మంజూరు చేసామని కూడా మంత్రి తెలిపారు.

పోలీసు ఉద్యోగులకి ఇప్పటివరకు 15 వేల ఇళ్లు నిర్మించామని కూడా ఆయన చెప్పారు.

స్థానిక పోలీసు అధికారులు భవననిర్మాణానికి స్థల సేకరణ చేస్తే దాన్ని మంజూరు చేస్తామన్నారు. శాంతి భద్రతలు అమలుపరచడంలో దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని కూడా ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో తీవ్రవాదుల కార్యకలాపాలు ప్రస్తావిస్తూ రాజకీయ సిద్ధాంతాలు చెబుతున్న తీవ్రవాదులు దొంగతనాలకి దిగుతున్నారని ప్రజల సహకారం ఉంటే తీవ్రవాదుల కార్యకలాపాలను అరికట్టగలమని, మంత్రి శ్రీ మాధవరెడ్డి తెలియజేసారు.

విశాఖపట్టణంలో రు. 2 లక్షల వ్యయంతో నిర్మించిన పోలీసు స్టేషన్ భవనానికి ఈ మధ్యాహ్నం మంత్రి ప్రారంభోత్సవం గావించారు.

ఎక్సయిజు శాఖామంత్రి శ్రీ అప్పలనరసింహరాజు, దేవాదాయ శాఖామంత్రి శ్రీ కోళ్ల అప్పలనాయుడు పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్, పోలీసు హౌసింగ్‌బోర్డు చైర్మన్ శ్రీ రామ్మోహనరావు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. ఎస్. రాజు, విశాఖ మేయర్ శ్రీ డి. సుబ్బారావు కూడా ప్రసంగించారు.

విశాఖ పోలీసు కమీషనర్ శ్రీ మహాంతి స్వాగతం పలికారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వద్ద, కె.జి. ఆస్పత్రి వద్ద నిర్మించిన పోలీసు వసతి గృహానికి కూడా మంత్రి ఈ మధ్యాహ్నం ప్రారంభోత్సవం గావించారు.

పొత్తుపై రాష్ట్రశాఖలకు స్వేచ్ఛ:వి.పి.

అల్లాపల్లి (మహారాష్ట్ర), జూన్ 2: ఆయా రాష్ట్రాలలో తమ పార్టీ శాఖలు బి.జె.పి.తో సహా తక్కిన రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకునే విషయమై పూర్తి స్వేచ్ఛను యిచ్చామని, మహారాష్ట్ర శాఖ తీసుకున్న నిర్ణయానికి పార్టీ కట్టుబడి వుంటుందని జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి.పి. సింగ్ చెప్పారు.

ఆకాశవాణి, దూరదర్శన్ వంటి వార్తా యంత్రాంగాన్ని కాంగ్రెస్ ప్రచార సాధనాలుగా కేంద్రమంత్రి శ్రీ కె. తివారి పూర్తిగా మార్చివేశారని శ్రీ సింగ్ ఆరోపించారు.

తను ప్రారంభించిన 'తునికాకు పర్యటన'లో భాగంగా ఇక్కడకు వచ్చిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తన వ్యక్తిత్వంపై ప్రధాని సెక్రటేరియట్ నుండి పత్రికలకు అనేకానేకమైన ఆరోపణలు పంపిస్తున్నారని, అయితే అవి తిరిగి వారివైనే మోపబడతాయని చెప్పారు

చంద్రశేఖర్, తనను వారిని నాయకుడుగా గుర్తించడంలేదన్న వ్యాఖ్యకు బదులు చెప్తూ అందులో తప్పేమీ లేదని, వ్యక్తిగత రాజకీయాలను దూరంగా ఉంచగమే దీని ఉద్దేశ్యమని చెప్పారు.

తమ పార్టీలో సంయుక్త నాయకత్వం ఉందని, పార్టీలోని వారందరూ స్నేహితులు, సహచరులు వలె వుంటున్నామని శ్రీ సింగ్ చెప్పారు. ఈ రాష్ట్రంలో బి.జె.పి. శివసేనతో పొత్తు ఉండటం చేత, ఈ పార్టీలతో జనతాదళ్ తెగతెంపులు చేసుకుంది.

నమ్మకస్థులతో తెగతెంపులు చేసుకోవాలన్న సూచనపై స్పందిస్తూ, తను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఆర్థిక నేరస్థులను ఎవ్వరినీ ఒదిలిపెట్టలేదన్నారు. అయితే ఒక్క రాజీవ్‌గాంధీని మాత్రం ఒదిలిపెట్టవలసి వచ్చిందన్నారు.

జయప్రకాశ్ నారాయణ్ తనపై వ్యాఖ్యలు చేసాడన్న వార్తలపై ఆయన సన్నిహిత సహచరులే ఆ ఉత్తరాల నిజానిజాలను గూర్చి ప్రశ్నించారన్నారు.

రాజీవ్ ప్రభుత్వం తమ పార్టీ ప్రవేశపెట్టదలచిన 18 సంవత్సరాల ఓటు హక్కును ప్రవేశపెట్టి తమ పథకాలను 'కాపీ' చేసిందన్నారు

అంతకు ముందు శ్రీ సింగ్, వి పి శుక్లా, పురుషోత్తమ్‌కౌశిక్, మృణాల్‌గోరే, సంజయ్ సింగ్‌లతోపాటు మహారాష్ట్ర ప్రభుత్వం విధించిన తునికాకు అమ్మకాన్ని ఉల్లంఘించి ఒక బండినిండా ఆకుకు ఆంధ్రాకు అమ్మకం నిమిత్తమై తీసుకువచ్చారు. ఆదివాసులకు ఈ ఆకును తక్కువ రేటు ఇస్తున్నందుకు ఈ ఉద్యమాన్ని వీరు చేపట్టారు.

పంచాయతిరాజ్ బిల్లుపై వ్యాఖ్యానిస్తూ రాజీవ్ రాజకీయ చతురానంతరం ఈ బిల్లు అదృశ్యమౌతుందన్నారు. రక్షణ కొనుగోళ్ళ వ్యవహారంలో లంచాల విషయమై ప్రజలు మర్చిపోలేదని వారి మనస్సులు ఒక కోర్టులాంటిదని, తీర్పును నిర్ణయించుకునే ఉన్నారని, ఎన్నికల సమయంలో దానిని బయటపెట్టగలరని చెప్పారు.

తమ పార్టీ ఆందోళనా కార్యక్రమం గూర్చి చెబుతూ జూన్ 26నుండి రాష్ట్ర రాజధానులు, ముఖ్యమైన నగరాల్లో పికెటింగ్ జరుపుతామని, ఈనెల 15 నుండి ఆగస్టు 5వరకు ఉద్యోగ హక్కు కోసం సంతకాల ఉద్యమం చేపడతామని, సెప్టెంబర్ 5న ఢిల్లీలో ర్యాలీ నిర్వహించనున్నట్లు శ్రీ సింగ్ తెలియజేసారు

సోవియట్‌కు థాచర్ హెచ్చరిక

గ్లాస్‌గో, జూన్ 2 : బ్రిటన్‌లో సోవియట్ యూనియన్ గూఢచారి కార్యకలాపాలు సాగిస్తే సహించేదిలేదని ప్రధాన మంత్రి శ్రీ మార్గరెట్ థాచర్ హెచ్చరించారు.

గూఢచారి కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణపై 11 మంది బ్రిటన్ పౌరులను మాస్కో బహిష్కరించటం, అంతకు ముందు 11 మంది సోవియట్ జాతీయులను తిరస్కరించడానికి ప్రతీకారంగానే జరిగిందని శ్రీమతి థాచర్ అన్నారు.

ఆ తర్వాత సోవియట్ యూనియన్‌లో పనిచేస్తున్న బ్రిటన్ సంస్థల సిబ్బందిని తగ్గించాలని మాస్కో ఆదేశించింది. సిబ్బంది తగ్గింపు ఆ దేశాన్ని పునఃపరిశీలించాలని బ్రిటన్ కోరింది.

"అయినప్పటికీ సోవియట్ యూనియన్‌తో వ్యాపారం చేయాలనే భావిస్తున్నాం అయితే సహించరాని దానిని మాత్రం ఇంతేంతమాత్రం సహించలేము" అని శ్రీమతి థాచర్ స్పష్టం చేశారు

15న రాజీవ్ పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2 : ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఈ నెల 15వ తేదీన నల్గొండ, తిరుపతిలో జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారు. పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.మదన్ మోహన్ శుక్రవారంనాడు విలేఖరులకు ఈ సంగతి తెలిపారు.

ప్రధాని 15వ తేదీన ఉదయం 8 గంటలకు బెంగుళూరు నుంచి బయలుదేరి నేరుగా నల్లగొండ చేరుకుంటారని ఆయన చెప్పారు. అక్కడ బహిరంగ సభలో మాట్లాడి తిరుపతికి వెళ్ళి అక్కడ మరొక బహిరంగ సభలో ఉపన్యసిస్తారని ఆయన అన్నారు. ఆ తర్వాత ఆయన మద్రాసుకు వెళతారని ఆయన చెప్పారు.

చెన్నారెడ్డి పర్యటన

పార్టీని పటిష్టం చేసే విషయంలో స్థానికంగా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు మాజీ ఎం ఎల్.ఏలు తదితరులతో సంప్రదింపులు జరిపేందుకు పి.సి.సి.అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి ఈనెల 19 నుండి జూలై ఒకటవ తేదీ వరకు వివిధ జిల్లాల్లో పర్యటిస్తారు.

19వ తేదీ మహబూబ్‌నగర్, 20వ తేదీ మెదక్, 21వ తేదీ కరీంనగర్, 22వ తేదీ ఆదిలాబాద్, 23వ నిజామాబాద్, 24వ రంగారెడ్డి, 27వ కర్నూలు, 28వ అనంతపురం, 29వ తేదీన కడప, 30వ తిరుపతి, జూలై 1వ తేదీన చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు.

ధనలక్ష్మి ఫండ్స్‌చే ప్రజలకు శరగోపం

మద్రాసు, జూన్ 2: డిపాజిటర్లను రూ. 40 కోట్లకు మోసం చేసారనే నేరంపై ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ధనలక్ష్మి ఫండ్స్‌కు చెందిన ముగ్గురు ముఖ్యమైన అధికారులను పోలీసులు శుక్రవారంనాడు అరెస్టు చేసారు.

కంపెనీవారు ప్రకటించిన ప్రకటనలు చూచి ప్రజలు వారి వద్ద డిపాజిట్ రూపేణా పెద్ద మొత్తంలో దాచుకున్నారని, అయితే పూర్తి కాలమైన తరువాత వారి వద్ద డిపాజిట్ రూపేణా పెద్ద మొత్తంలో దాచుకున్నారని, అయితే పూర్తి కాలమైన తరువాత వారి డబ్బు తిరిగి చెల్లించలేదని పోలీసులు తెలియజేసారు.

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను గురించి ఈ అధికారులు గృహాలను సోదా జరుపగా రు. 1.5 లక్షల నగదు సర్టిఫికేట్‌లు, లభ్యమైనాయని పోలీసులు చెప్పారు.

జంటహత్య కేసులో ఐదుగురికి రిమాండ్

వెంకటగిరి, జూన్ 2 (నవవార్త): గూడూరు మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తల హత్య కేసుకు సంబంధించి తెలుగుదేశానికి చెందిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసారు

గత నెల 5వ తేదీన జరిగిన ఈ జంట హత్య కేసులో అల్లూరు సందారెడ్డి, ఉగ్గుముడి శ్రీనివాసులురెడ్డి, అతికల్ హరిబాబు, అల్లూరు మరుసూధనరెడ్డిలను గూడూరు పోలీసులు అరెస్టు చేసి గురువారంనాడు రిమాండుకు పంపారు

కార్మిక సంఘానికి జనార్దనరెడ్డి ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2- బుధవారం కేశోరాం సిమెంట్ కార్మిక సంఘానికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా శాసనసభ సభ్యులు శ్రీ పి. జనార్దనరెడ్డి రెండవసారి ఎన్నికయ్యారు. ఐ.ఎన్.టి.యు.సి. తరపున పోటీ చేసిన శ్రీ జనార్దనరెడ్డికి 1540 ఓట్లు రాగా, తన సమీప టి.ఎన్.టి.యు.సి. అభ్యర్థి శాసనసభ్యుడు శ్రీ దామోదర్ రెడ్డికి 482 ఓట్లు పోలయ్యాయి

రైతులకు పాస్‌బుక్స్

(1 వ పేజీ తరువాయి)

రు. మండల కేంద్రాలను మార్చాలని, కొన్ని గ్రామాలను ఒక మండలం నుండి వేరొక మండలానికి మార్చవలసిందిగా ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, ఈ విషయంపై రేపు చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖలో పని చేస్తున్న విలేజి అసిస్టెంట్లు పంచాయతీరాజ్ విధులను నిర్వహించడం ఆచరణలో సాధ్యం కాదని మంత్రి అన్నారు.

విలేజి అసిస్టెంట్ల సంఖ్యను పెంచడం ఆర్థిక భారంతో కూడుకున్న పని అని, అందు వల్ల ఇది ప్రస్తుతం సాధ్యం కాదని మంత్రి చెప్పారు.

విలేజి అసిస్టెంట్లు తమ పరిధిలో గల గ్రామాలను ఎప్పుడు సందర్శించేది కూడా ఒక కార్యక్రమంలో రూపొందిస్తున్నామని ఆయన చెప్పారు. దీని వల్ల ప్రజలకు, రైతులకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. విలేజి అసిస్టెంట్ల వల్ల గతంలో కొన్ని సమస్యలు ఉండేవని, ఇప్పుడు వారి పని తీరు పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని మంత్రి చెప్పారు.

గ్రామాధికారులుగా పని చేసిన వారిలో 400మందిని విలేజి అసిస్టెంట్లుగా నియమించామని, సుప్రీం కోర్టు తీర్పు వచ్చాక, గ్రామాధికారులను విలేజి అసిస్టెంట్లుగా నియమించే విషయం ఆలోచిస్తామని శ్రీ వీరయ్య చౌదరి చెప్పారు.

నా హయాంలో కేంద్ర నిధులు మళ్ళించలేదు

కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో వివిధ పథకాలకు సమకూర్చిన నిధులను, తాను రెవెన్యూ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఇతర పథకాలకు మళ్ళించలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నిధులను మళ్ళించడం విషయం తమకు తెలియదని ఆయన చెప్పారు. కేంద్రం నిధులను ఇతర పథకాలకు మళ్ళించినట్లు ఆడిటర్ జనరల్ నివేదిక పేర్కొన్నట్లు పత్రికలలో చూశానని మంత్రి తెలిపారు. ఆ విషయాలను అధికారులతో చర్చిస్తామని ఆయన చెప్పారు.

కరవు పనులకు సంబంధించి నెల్లూరు, ఆదిలాబాద్ జిల్లాలకు నిజామాబాద్ జిల్లాలో మూడు మండలాలకు నిధులను విడుదల చేశామని శ్రీ వీరయ్యచౌదరి తెలిపారు

రక్తపరీక్షతోనే ఎయిడ్స్‌ను గుర్తించలేం

బోస్టన్, జూన్ 2 : "ఎయిడ్స్" రోగాన్ని రక్త పరీక్ష సహాయంతో నిర్ధారించి చెప్పటంవల్ల ఎప్పుడూ సాధ్యంకాదని వైద్య పరిశోధనావేత్తలు తెలియజేశారు.

ఎయిడ్స్ వ్యాధికి మూల కారణమైన వైరస్ శరీరంలో మూడు సంవత్సరాలపాటు కదలిక లేకుండా ఉండగలదు. సులభంగా గుర్తించటానికి వీలుగా రక్తంలో వైరస్‌వల్ల మార్పులు మూడు సంవత్సరాల తర్వాతనే సంభవిస్తాయని శాస్త్రవేత్తలు అన్నారు.

రక్త పరీక్షలలో ఆరోగ్యవంతులని నిర్ధారించిన ప్రతి నలుగురిలో ఒకరికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నదని ఆ తర్వాత పరీక్షలలో రుజువయింది.

లైంగిక సంబంధాలు, సరాల ద్వారా మందులు తీసుకోవటంవల్ల ప్రధానంగా ఎయిడ్స్ జబ్బు వస్తుంది రక్తంలో ఎయిడ్స్ రోగ క్రిములను అవి ప్రవేశించిన ఆరు నెలలో గుర్తించవచ్చునని తొలుత భావించారు

అయితే లాస్ ఏంజిల్స్‌లో 1637 మంది స్వలింగ సంపర్కులపై నిర్వహించిన పరీక్షలలో ఎయిడ్స్ రోగ క్రిమి పరిపక్వత పొందేందుకు ఎక్కువ కాలం పడుతుందని నిర్ధారణ అయింది.

రక్త పరీక్షలలో ఎయిడ్స్ రోగం లేదని రుజువయిన 133 మంది పురుషులలో 31 మందికి ఎయిడ్స్ వైరస్ ఉనట్లు కాలిఫోర్నియా పరిశోధకులు నిర్ధారించారు. వైరస్‌ను గుర్తించటం చాలా కష్టమైనందున ఇంకా ఎక్కువ మందికే ఎయిడ్స్ రోగం ఉండవచ్చునని పరిశోధకులు తెలిపారు

జర్నలిస్ట్ ఇవాన్ ఫెరా మృతి

బొంబాయి, జూన్ 2, 'ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా' ప్రత్యేక విలేఖరిగా పనిచేస్తున్న శ్రీ ఇవాన్ ఫెరా (36) బుధవారం రాత్రి బొంబాయిలోని బోరివ్‌లీ ప్రాంతంలోగల ఒక ఆసుపత్రిలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో మరణించారు. ఆయనకు భార్య, తల్లి, ఒక సోదరి కలరు.

పంచాయతీపై ప్రజాభిప్రాయం

రాజకీయ లాభంకోసమే

ఏ కార్యక్రమమైనా రూపొందించటానికిదానికిఒకక్రమవద్ధతివుంది. దానిని పక్కకు పెట్టి నేరుగా పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలనడం రాజకీయలాభం కోసమే. ఎన్.ఆర్.ఇ.పి ఆర్ ఎల్ ఇ జి పి. వి.ఆర్ డి పి. పథకాలను రద్దుపరచి పేరు మార్చి "నెహ్రూ రోజ్‌గార్ యోజన పథకం' గా రూపొందించి ఆ నిధులను నేరుగా పంచాయతీలకు ఇవ్వాలనడంలో అర్థంలేదు ఎన్ ఆర్.ఇ.పి. ఆర్ ఎల్ ఇ జి పి లు కూడా గతంలో గ్రామాలలోనే ఖర్చుచేయబడ్డాయి. కాని సత్ఫలితాలను ఇవ్వలేదు. జిల్లా మండల యంత్రాంగాలు ఏవి చేసినా గ్రామాల అభివృద్ధి సాధించలేకపోయాయి దానికి కేంద్రప్రభుత్వం వారు సూచించిన నియమనిబంధనలే కారణం నిధులు సమకూర్చవలసిన బాధ్యత కేంద్రానిది అమలుజరిపే విధానంలో రాష్ట్రప్రభుత్వానికి ప్రాధ్యాన్యతనివ్వాలి రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో కేంద్రం జోక్యం చేసుకోవడం రాష్ట్రాధికారాలను హరించటం అవుతుంది అందుకనే పై పథకాలు సత్ఫలితాలు ఇవ్వలేదు క్రొత్త సీసాలో పాత సారాయి మాదిరిగా ఈ నెహ్రూ రోజ్ గార్ యోజన పథకం వచ్చి పడింది

కానీ ఈ పథకం కూడా ఘోరంగా 'విఫలమవుతుందనండంలో సందేహం లేదు. గ్రామాలలోని రైతుకూలీల నిరుద్యోగ సమస్య పరిష్కారంకు వారి పాలిట వరంగాచెప్పబడుతున్న నెహ్రూ రోజ్ గార్ యోజన పథకం అలద్దాల పుట్టగా చెప్పవచ్చు.



గతంలో గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.పి. పనులు పూర్తిచేయాలంటే జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు అమితమైన కృషి చేయవలసివచ్చేది. నిధులు మంజూరు చేస్తున్నామన్న పంచాయితీలు గాని, గ్రామాలలోని ప్రజలు కాని ఉత్సాహం చూపించేవారు కారు. నిధులు మురిగిపోవుట కూడా జరిగేది. అదే విధంగా ఈ రోజ్‌గార్ పథకం కేంద్ర నియమనిబంధనలకు నీరుగారుతుంది. మూడు మాసాలలో ఖర్చు కాకపోవడం, మురిగిపోవటం తధ్యం. ఎప్పుడూ కేంద్ర నిధులను రాష్ట్రాలకు సమకూర్చాలి. అవి కేంద్రం ఆదేశాలమేరకు పంచాయతీలలో ఖర్చుచేయబడతాయి. దానికి కొంతమంది కాంగ్రీ నాయకులు ఎన్.టి ఆర్ ప్రభుత్వం తమ పథకంగా చెప్పుకుంటున్నారని, అందుకని నేరుగా పంచాయతీలకు డ్రబులు పరుస్తున్నారని చెబుతున్నారు

గత 36 సంవత్సరాలుగా కాంగ్రెస్ వారు గ్రామాలను అభివృద్ధి పరచలేకపోయారు ఈ 6 సంవత్సరాల కాలంలో కేంద్రం నుంచి సక్రమంగా నిధులు సమకూర్చకపోయినా ఆశించిన మేరకు అభివృద్ధి చేయటానికి కృషి జరుగుతోంది ఇప్పటికే ఎన్నో పథకాలు గ్రామాలలో అమలు చేయటం జరిగింది అశోక్ మెహతాకమిటీనివేదికప్రకారంఅమలు జరుపుతున్న ఆంధ్ర కర్ణాటకలలో క్రమం తప్పకుండా 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎక్కడా ఎన్నికలు సక్రమంగా నిర్వహించకపోవటానికికారణం కేంద్రం చెప్పే పరిస్థితిలోలేదు. రేపునాడు పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేయడం అంటే పంచాయతీలపై పెత్తనం చెలాయించటం అన్నమాట ప్రధాని పంచాయతీ తప్ప మధ్యనున్న వ్యవస్థలను రద్దుచేస్తే కొన్ని వేల కోట్లు ఆదా అవుతుంది. దేశంలో క్రమశిక్షణ లేని రాజకీయ పార్టీగా పేరొందిన కాంగ్రెసు ప్రజల మనస్సు మళ్లించటానికి వేసినచిట్కా ఇది కాలక్రమేణా ఎన్నికల గోదాంలో దిగబోయేసరికి విపరీతంగా ఫ్లాప్ అవుతుంది. కాంగ్రెసు పార్టీ మోరపరాజయం పాలవుతుంది

రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో గల మండల ప్రజా పరిషత్‌లకు, జిల్లా ప్రజాపరిషత్‌లకు వెనుకబడిన తరగతుల వార్కి, మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించి గౌరవించింది కేంద్రం శాసన సభ్యులలో గాని, పార్లమెంటు సభ్యులలో గాని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించకపోవటంతో వారిచిత్త శుద్ధి అర్థమవుతుంది

నల్లమిల్లి శ్రీరామారెడ్డి, గాడువరం మండల అధ్యక్షులు, జిల్లా ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు (కాకినాడ)

గర్వించతగిన విషయం

యువ ప్రధాని రాజీవ్‌గాంధీ రాజ్యాంగసవరణ 368 క్రింద, 64 వ రాజ్యాంగ సవరణగా పంచాయితీ వ్యవస్థకు సంబంధించిన మార్పులతో పార్లమెంటు వందు ఈ బిల్లు ప్రవేశ పెట్టటం యావద్భారతావని గర్వించదగ్గ పరిణామం

ఈ బిల్లు వలన అధికార వికేంద్రీకరణ జరుగుతుందే తప్ప అధికార కేంద్రీకరణ ముమ్మాటికీ జరగదు

కొంతమంది విమర్శిస్తున్నట్లుగా ఇది ఫెడరల్ వ్యవస్థకు భంగం కలిగిస్తున్నదన్న వాదన కూడా శుద్ధ పిడివాదం. ఎందువల్లనంటే భారత రాజ్యాంగాన్ని యూనిటరీ, ఫెడరల్ రాజ్యాంగాలలోని మంచి లక్షణాలను భారతదేశం యొక్క పరిస్థితులకు అనుగుణంగా అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా మన రాజ్యాంగ నిర్మాతలు రూపకల్పన చేశారు

ఏ కార్యక్రమాల కోసం అయితే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందో ఆ లక్ష్యసాధనకు ఆ నిధులు ఖర్చుచేయకుండా, ఇతరత్రా ఆ నిధులను మళ్లిస్తున్నారన్న భావనతో నేరుగా నిధులు మంజూరుచేయాలని భావిస్తున్నదేతప్ప, రాష్ట్రాల మీద పెత్తనం చెలాయించటానికి కాదు నిధులు కేంద్రమే నేరుగా అందజేసినా, వాటి అజమాయిషీ కార్యక్రమాలను అమలు జరిపేది రాష్ట్రప్రభుత్వాలే అన్నది ఈ సందర్భంలో గమనార్హం

దేశమంతటికీ ఒకే విధమయిన గ్రామ స్వపరిపాలనా వ్యవస్థ యుండుట వలన భిన్నత్వంలో ఏకత్వం అన్న మాత్రం ఆధారంగా ఉన్న భారత జాతిని ప్రాంతీయ భావాలకు దూరంగా ఒక సుసంఘటితమైన జాతీయ పరిపాలనా వ్యవస్థగా ఈ బిల్లు తీర్చిదిద్దుతుంది

ప్రతి విమర్శను రాజకీయ పరంగా చేయకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు జరిపించవలసిన బాధ్యత మీది మాది మనందరిదీ

బుర్రా సూర్యభగవానులు, తణుకు

పల్లెవాసులకి వరం

"20 సంవత్సరాల క్రితం వున్న సామాన్య పట్టణాలు పెద్ద నగరాలుగా, చిన్న గ్రామాలు పెద్ద పెద్ద పట్టణాలుగా పెరిగి పోయాయి ప్రశాంతంగా, నిర్మలంగా వుండే నగరాలు నేడు రద్దీగా వుంటూ నరకంగా తయారయినాయి ఇందుకు కారణం పల్లె ప్రాంతాల నుంచి బ్రతుకు తెరువు కోసం ప్రజలు పట్టణానికి వలస రావడమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు"

మన భారతదేశం ఎక్కువగా పల్లెలలోనే కూడుకుని ఉంది కాని పల్లెసీమ మనం ఆశించినంత స్థాయికి అభివృద్ధి చెందలేదు వానరాశ, పంట పండక పేద ప్రజలు పల్లెసీమల నుంచి బ్రతకటానికి పట్టణ ప్రాంతానికి తరలి పోతున్నారు

ఇప్పుడు మన ప్రియతమ యువ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రవేశ పెడుతున్న పంచాయతీరాజ్ బిల్లు నిజంగా విప్లవాత్మక సంఘటన అనే చెప్పాలి దీనిని చిరస్మరణీయంగా అభివర్ణించవచ్చు. ఈ బిల్లు నిజంగా పల్లెసీమ వాసులకి ఒక వరంగా అనుకూలిస్తుంది పల్లెప్రాంతంలో ఉజ్వలంగా ఉంటున్న చేనేత పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, చేనేత కళలు ఈ బిల్లు నుంచి మరింతగా బ్రతుకుతూ కళకళలాడుతాయి.

ఎల్లసమ ప్రజలు సుఖ శాంతులతో బ్రతకగలరు. కాని ఈ బిల్లు కేవలం రాజకీయ విజయం కోసం ప్రవేశ పెట్టక దేశ సుభిక్ష, కోసం అమలు జరిగితే ఇది నిజంగా ఒక వరమేనని అనుకోవచ్చు.

-ఎస్. సిద్ధ బాసవ్వ, లింగాయత్ లేన్, హోలలగండి, కర్నూలు జిల్లా.

విఫలమైన ఆదివాసి ముక్తి మోర్చా

నాగపూర్, జూన్ 2 ఆదివాసీలకు చెందిన 5 వేల ఎడ్లబండ్లతో గడ్చిరోలి జిల్లా నుంచి తునికాకు తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్‌లో విక్రయించాలని చేపట్టిన ఆదివాసి ముక్తి మోర్చా కార్యాక్రమం ఘోరంగా విఫలమైంది దీనికి జనతాదళ్ నాయకుడు శ్రీ వి పి సింగ్ నాయకత్వం వహించవలసి ఉంది ఈ కార్యక్రమంలో ఒక్క ఆదివాసి కూడాపాల్గొన లేదు

జనతాదళ్ అధ్యక్షుడు, మహారాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మృనాల్ గోరె ఒక్కరే తునికాకును విక్రయించేందుకు తన ఎడ్ల బండితో ఆంధ్రప్రదేశ్ చేరుకున్నారు పొరుగు రాష్ట్రాలలో ఆదివాసీలకు చెల్లించే వేతనాల కంటే మహారాష్ట్రలోని ఆదివాసీలకు తక్కువ వేతనాలు చెల్లించడానికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు ప్రాణహిత నదిని దాటి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు చేరుకున్నారు అక్కడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు తరపున తెలుగుదేశం పార్టీకి చెందిన బిజ్జూర్ మండల అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమరావు వారికి స్వాగతం పలికారు

ఆదివాసీలు పాల్గొనకపోవడానికి నిషేధాజ్ఞలు విధిస్తూ జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేయడమే ప్రధాన కారణమని భావిస్తున్నారు బొంబాయి పోలీసు చట్టంలోని సెక్షన్ 37 (1) (3) క్రింద జూన్ రెండవ తేదీ వరకు ఐదుగురికి మించి గుమికూడడం గాని, ఆయుధాలను ధరించి తిరగడంగాని చేయరాదని జిల్లా యంత్రాంగం నిషేధాజ్ఞలు జారీ చేసింది

తునికాకు అమ్మకపు ధరపెంచాలని డిమాండ్ చేస్తూ షేత్కారీ సంఘరన మాజీ నాయకుడు శ్రీ అనీల్ గోటే ఈ మోర్చా నిర్వహించారు మంగళవారం నాడు శ్రీ గోటే విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి ఇప్పటికే ఆప్రాంతంలో నియమించిన పోలీసు బలగాలు కాక అదనంగా మరో ఎనిమిది ఎస్ ఆర్ పి బలగాలను పంపించారని చెప్పారు

పోలీసులు వారి వాహనాల మీద గడ్చిరోలి జిల్లాలోని గ్రామాలలో తిరిగి ఈ మోర్చాలో పాల్గొంటే అరెస్టు చేస్తామని మైకులలో హెచ్చరించారని శ్రీ గోటే అన్నారు.

ఈ సందర్భంగా అల్లపల్లిలో జరగవలసిన ఆదివాసి ముక్తి మోర్చా సమావేశం ప్రజలు ఎక్కువ మంది రానందున రద్దయింది. ఈ సమావేశంలో జనతాదళ్ నాయకులు శ్రీ వి పి సింగ్, శ్రీ సంజయ్ సింగ్, శ్రీ మృనాల్, శ్రీ గోటే మాట్లాడవలసి వుంది.

పోలీసుల నిర్బంధం వల్లనే ఆదివాసీలు ఈ మోర్చాలో పాల్గొనలేదని శ్రీ వి పి సింగ్ అన్నారు.

'చెర్నోబిల్ అణుకేంద్రం మూసివేయాలి'

మాస్కో, జూన్ 2 : చెర్నోబిల్ అణుకేంద్రాన్ని మూసివేయవలసిందిగా రష్యా పార్లమెంటు కోరింది.

కన్సర్వేటివ్‌గా భావించబడుతున్న పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎగోర్‌లిగాచెవ్‌ను పార్లమెంట్ తీవ్రంగా విమర్శించింది పార్టీ సిద్ధాంతకర్తగా ఆయన కృషి అసంతృప్తికరంగా వుందని సోవియట్ టి వి వ్యాఖ్యాత శ్రీ యూరీ చెర్నీచెంకో అన్నారు వ్యవసాయ విధానానికి సంబంధించిన పార్టీ కమీషన్ అధిపతిగా ఆయన్ని నియమించడంలో వివేకమేమిటని శ్రీ చెర్నోచెంకో ప్రశ్నించారు ఆపోరం దిగుమతి చేసుకోవడం దేశానికి సిగ్గు చేటని, రెండు మూడేళ్లలో ఆపోర దిగుమతులను నిలిపేయాలని ఆయన అన్నారు.

తిల్లిసి వివాదంలో మాస్కో నాయకత్వం తప్పులేదని పార్లమెంటు కితాబు యిచ్చింది. ఉపాధ్యక్షుడు శ్రీ అనతోలిలూక్యానోవ్ ఏప్రిల్ మధ్యవరకు జార్జియా కమ్యూనిస్టు పార్టీ అధిపతిగా వున్న శ్రీ జామెర్ పాటియాషివిలి నుండి వచ్చిన టెలిగ్రాములు పార్లమెంటులో చదివి వినిపించారు. గత ఏప్రిల్‌లో రాజధాని తిల్లిసిలో జాతీయ ప్రదర్శకులపై సైనికులను ఉపయోగించేందుకు నిర్ణయం తీసుకుంది రివల్లిక్ నాయకులేనని టెలిగ్రాములలో ఆయన తెలియజేశారు. తిల్లిసి ప్రదర్శకులలో కనీసం 20 మంది చనిపోయిన దృష్ట్యా శ్రీ పాటియా షివిలి పార్టీ పదవికి రాజీనామా యిచ్చివున్నారు. పరిస్థితి బట్టి అవసరమైతే సైనికులను వినియోగించేందుకు అనుమతిని జార్జియా వాస్తవ్యుడు, పాలిట్ బ్యూరో సభ్యుడు అయిన విదేశాంగ మంత్రి శ్రీ షెవర్డనాడ్జె, ప్రత్యామ్నాయ పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ బార్జిరజామొవ్స్కీ యిచ్చారని ఆయన మంగళవారం తెలిపారు.

సోవియట్ పార్లమెంటు విధాన ప్రకటన, ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ సమస్యలు మొదలైన వివిధ సమస్యలను చర్చిస్తోంది

ఇది యిలా వుండగా, రహస్య సమాచారం తెలిసిన రష్యన్లు విదేశాలకు వెళ్లడంపై గల ఆంక్షలను రష్యా కొనసాగిస్తుందని పారిస్‌లో జరిగిన 35 దేశాల ప్రాతిపదిక మానవ హక్కుల సమావేశంలో సోవియట్ ప్రతినిధి శ్రీ యూరీ కాష్లెవ్ తెలిపారు.

రహస్య సమాచారం తెలిసిన రష్యన్లు విదేశాలకు వెళ్లకుండా అడ్డుకోవటం అంతకు మించి వేచి వుండవలసి వుంటుందని, కొత్త చట్టాల ప్రకారము సైబీరియా తరహా ప్రవాసాన్ని రష్యా అంతమొందిస్తుందని, అయితే రష్యన్ల విదేశీ పర్యటనలు ప్రభుత్వ అదుపాజ్ఞలలోనే వుంటాయని ఆయన స్పష్టం చేశారు. రష్యా కొత్త పార్లమెంటు 50 రోజా సంస్కరణ చట్టాలను రూపొందిస్తున్నదన్నారు. ప్రజల కోసమే ప్రభుత్వమన్న ధోరణిలో రష్యా సమాజము పూర్తిగా మార్చివేయబడుతున్నదన్నారు. సాధ్యమైనంత వరకు శిక్షాస్మృతిలో జైదుకు బదులు జరిమానాలు వుంటాయన్నారు.

అరటి చెరకు తోటలకు 18 గంటల విద్యుత్

గుంటూరు, జూన్ 2 (నవవార్త) : గుంటూరు జిల్లాలో రాయపూడి, తాడేపల్లి, దుగ్గిరాల, తెనాలి, వేమూరు, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ప్రస్తుతం 9 గంటలు మాత్రమే పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని, అయితే చెరకు, నిమ్మ, అరటి తోటలకు 18 గంటలుపాటు విద్యుత్ సరఫరా చేయాలని రెవిన్యూ మంత్రి శ్రీ దూలిపాళ వీరయ్య చౌదరి దేశం ఎం.ఎల్.ఎ.లు శ్రీఆన్నాబత్తుని సత్యనారాయణ, జంపని మగర్ ఫ్యాక్టరీ అధ్యక్షులు శ్రీ ముమ్మనేని వెంకటసుబ్బయ్య పై ద్రాబాద్‌లో విద్యుత్ బోర్డును కలసి విజ్ఞప్తి చేశారు.

బోర్డు వెంటనే ఈ విజ్ఞప్తి ప్రకారం ఉత్తర్వులు జారీ చేసిందని తె.దే. కార్యాలయం తెలిపినది.

నేపాల్‌కు భారత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 2 : వర్తక వ్యవహారాలపై భారతదేశంతో తలెత్తిన వివాదాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తే ఫలితాలు ప్రతికూలంగా వుంటాయని భారతదేశం గురువారం నాడు నేపాల్‌ను హెచ్చరించింది.

ఈ సమస్యను ఐక్యరాజ్య సమితికి మరికొన్ని యూరప్ దేశాలకు తీసుకెళ్ళడానికి నేపాల్ చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని అభిజ్ఞవర్గాలు తెలిపాయి. నేపాల్ ఇటువంటి ప్రయత్నాలు విడిచిపెట్టి ద్వైపాక్షిక చర్చలు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఆ వర్గాలు తెలిపాయి. నేపాల్‌కు కలకత్తా నౌకాశ్రయంలో నడుపాయాలను సమకూర్చడానికి కుదుర్చుకున్న ఒప్పందం జూన్ 21 వ తేదీకి ముగుస్తుందని ఆ వర్గాలు తెలిపాయి. నేపాల్‌తో చర్చలు జరపాలనే భారతదేశ ఆకాంక్షను ఆ వర్గాలు వ్యక్తపరిచాయి.

అమెరికా ఆకాంక్ష

భారత్-నేపాల్ దేశాల మధ్య వర్తక వ్యవహారాలకు సంబంధించిన సమస్యనుతక్షణ సమస్యగా పరిగణించి సమర్థవంతమైన చర్చలు జరపడం ద్వారా పరిష్కరించుకోవాలని అమెరికా పార్లమెంటు రెండు దేశాలను కోరింది.

గురువారం నాడు సభలో రిపబ్లికన్ పార్టీకి చెందిన శ్రీ ఇమెల్ ఈ మేరకు ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సమస్య ఇలాగే కొనసాగడం సంభవించే పరిణామాలను మానవతా దృక్పథంతో గుర్తించి రెండు దేశాల మధ్య ఉన్న విభేదాలను సక్రమంగా పరిష్కరించుకోడానికి ఉభయదేశాల నాయకులు హుందాగా వ్యవహరించాలని ఆ తీర్మానం కోరింది.

భారత్-నేపాల్ దేశాల మధ్య వివాద పరిణామాలను ప్రభుత్వ కార్యదర్శి గాని, లేదా అతను నియమించిన మరెవరైనా గాని ఎప్పటికప్పుడు సమాచారం అందివ్వాలని పార్లమెంటు కోరింది.

గ్రామీణ బ్యాంక్ సిబ్బంది నిరసన

పోలకొండ జూన్ 2 (నవవార్త) : శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంక్‌ఆఫీసర్ల ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు పోలకొండ ప్రాంతంలోని గ్రామీణ బ్యాంక్‌లో పని చేస్తున్న సిబ్బంది నేడు నిరసన దినం పాటించారు

బ్యాంక్ యాజమాన్యం మెజారిటి సంఘాలు అయిన ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ఆఫీసర్ల ఆర్గనైజేషన్‌కు తక్షణమే గుర్తింపు నివ్వాలని కార్మిక వ్యతిరేక విధానాలను కక్ష సాధింపు చర్యలనుతక్షణమే ఉప సంహరించుకోవాలన్న తమ కోర్కెకు మద్దతుగా 31న నిరసన దినం పాటించారు

ఈ మేరకు సిబ్బంది యావత్తు బ్యాడ్జిలు దరించారు ఈ కార్యక్రమంలో భాగంగా 8 మంది సిబ్బంది నేడు నిరాహారదీక్షపాల్గొన్నారు అనంతరం సిబ్బంది పెద్ద ఎత్తున నినాదాలిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తమ కోర్కెలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించమని కోరుతూ తీర్మానించారు యాజమాన్యం తమ కోర్కెలను వెంటనే పరిష్కరించని పక్షంలో ఆందోళన ఉధృతం చేయడం మినహా తమకు మరొక గత్యంతరం లేదని సిబ్బంది తీర్మానములో పేర్కొన్నారు. యాజమాన్యంప్రజాస్వామ్యసూత్రాలకు వ్యతిరేకంగా మెజారిటి సంఘాలని బలహీన పరచడానికి మైనారిటి సంఘాలతో చేతులు కలపడాన్ని సమావేశం వేరొక తీర్మానంలో తీవ్రంగా ఖండించింది.

పాలకొండ బుర్జ, గుట్టవల్లి, రాజాం, సంతకవిటి,ఉన్నుకూరు,కొత్తూరు, సీతంపేట, వీరఘట్టం మొదలయిన గ్రామాలకు చెందిన విశాఖ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

పొగాకు బోర్డు అధికారులకు వీడ్కోలు

గుంటూరు జూన్ 2 (నవవార్త) : స్థానిక టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ప్రియదర్శిని దాస్, అధికారులు, శ్రీ కె ఆర్ డబ్ల్యు శ్రీ ఏసుదాసులు బదిలీ అయిన సందర్భంగా బోర్డు చైర్మన్ శ్రీ పి పి విలియమ్స్ అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగింది.

విశాఖకు మరో ఆడిటోరియం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం జూన్ 2 (నవవార్త) : పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకి చక్కని ఆడిటోరియం ఒకటి తయారవుతోంది విశాఖలోని మద్దిలపాలెం దగ్గరలో ఈ ఆడిటోరియం నిర్మాణం పూర్తి కానున్నది దీనిపై ఇప్పటికే రూ 35 లక్షలు వ్యయం చేయబడింది మరొక రూ 10 లక్షలు వచ్చే రెండు మూడు నెలలలో వ్యయం చేసి భవనం పూర్తి చేస్తారని 'విశాఖ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు శ్రీ ఎన్ ఎ ఆర్ శాస్త్రి తెలియచేశారు

ఈ ఆడిటోరియంకి ఆసక్తిదాయకమైన చరిత్ర వుంది కీ॥శే॥ సుసుర్ల శంకరశాస్త్రి అనే త్యాగరాజ భక్తుడు 1971 సంవత్సరానికి ముందు ఈ భవన నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించారు అప్పుడు టౌన్ ప్లానింగ్ ట్రస్టు గా వున్న సంస్థ చైర్మన్ శ్రీ టి వేదాంతం (ఐ ఎ ఎస్) పిఠాపురం కాలనీపద్ద 2100 గజాల స్థలం మంజూరు చేశారు. 1971లో శ్రీ వేదాంతం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆనాటి నుండి నిధులు సేకరించడానికి శ్రీ శంకరశాస్త్రి నిరంత కృషి చేసి ఆనాటి రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి రూ. 2 లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తూ భవనానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం పేరు పెట్టాలనే షరతు విధించారు. కాని త్యాగరాజ భక్తుడు అయిన శ్రీ శంకర శాస్త్రి తాను నిర్మిస్తున్న భవనానికి అంతకి ముందే "కేంద్రీయ త్యాగరాజ నిలయం" అని నామకరణం చేయడం జరిగింది. కనుక ప్రభుత్వ సహాయం అందుకోడానికి ఆటంకాలు ఏర్పాడ్డాయి.

శ్రీ శంకర శాస్త్రి జీవిత ఆశయంగా పెట్టుకున్న "కేంద్రీయ త్యాగరాజ నిలయం" ఒక్క హాలు నిర్మాణంలో ఆగిపోయింది. వృద్ధాప్యం వచ్చి 70 ఏళ్ళ వయస్సులో తాను కలలుకన్న భవన నిర్మాణం పూర్తి కాకుండానే శ్రీ శంకరశాస్త్రి దివంగతులయారు. శ్రీ శంకర శాస్త్రి కుమారుడు శ్రీ సుసుర్ల గోపాలశాస్త్రి కొన్ని విషయాలు తెలియ చేస్తూ. ఈభవన నిర్మాణానికి కొందరు విదేశాలలో వున్న ఆంధ్రులు కూడా ఆర్థిక సహాయం అందించారని ఈ ఆడిటోరియంలో 1000 మంది కూర్చోడానికి సరుపాయం వుంటుందని హాలు ఏర్ కండిషన్ చేయబడుతుందని తెలియచేశారు

డయాబిటిస్ చికిత్సా శిబిరం

కందుకూరు, జూన్ 2 (నవవార్త) కందుకూరు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయాబిటిస్ చికిత్సా శిబిరంలో 35 మందికి బ్లడ్ షుగర్, యూరిన్ షుగర్ పరీక్షలు చేశారని క్లబ్ ఎక్స్ అఫీషియో ప్రెసిడెంట్, సబ్ కలెక్టర్ తెలిపారు.

డాక్టర్ ఎస్ సత్యనారాయణమూర్తి, డాక్టర్ వై వి కోటిరెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు సబ్ కలెక్టరు శ్రీ సురేష్‌చంద్, మున్సిపల్ చైర్మన్ శ్రీ దివి లింగయ్యనాయుడు, ఎమ్ ఆర్ ఓ శ్రీ సి రామకృష్ణారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

91 వేల హెక్టార్లలో సాగు

కందుకూరు డివిజనులో 1988 - 89 రబీ సీజనులో 91,270 హెక్టార్లలో వివిధ రకాల పంటలు వేయడం జరిగిందని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు.

థక్కర్ నివేదిక విషయం మాకెందుకు?

యలమంచిలి, జూన్ 2 (నవవార్త) : విశాఖ జిల్లా యలమంచిలి మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్‌తో కాక, రాంబల్లి, అచ్యుతాపురం, ఎస్.రాయవరం మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్లు,ఇటీవల కేంద్ర సమాచార శాఖ రాష్ట్రంలోని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులకు థక్కర్ కమిషన్ నివేదిక ప్రధానమంత్రి వివరణ అనే అంశంపై పుస్తకాలు పంపడంతో ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

ఈ సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన లోక్‌సభలో థక్కర్ నివేదిక మీద జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ ఇచ్చిన ఉపన్యాసం పుస్తకానికి, మండల అభివృద్ధి అధికారులకు సంబంధమేమిటని ప్రశ్నించుకుంటున్నారు. బి.డి.ఓ.ల పేరున కేంద్ర సమాచార శాఖవారు ఈ పుస్తకాలు పంపుతున్నట్లు, విజయనగరం జిల్లా ఏర్పడక ముందు విశాఖ జిల్లాలో ఉన్న 24 సమితుల మండలాభివృద్ధి అధికారులకు ఈ థక్కర్ కమీషన్ నివేదిక పుస్తకాలు పంపారని పైగా ఆంధ్రప్రదేశ్‌లో సమితుల వ్యవస్థ పోయి, మండల వ్యవస్థ ఏర్పడినట్లు కేంద్ర సమాచార శాఖకు తెలిసినట్లు లేదని, యిక్కడ బి.డి.ఓ.లు అన్నారు.

పాలధర బాగా పెరిగింది

గుంటూరు, జూన్ 2 (నవవార్త) : నిత్యావసర వస్తువుల్లో ఒకటైన 'పాలు', సామాన్యులకు అందని వస్తువులా తయారవుతోంది. జూన్ 1 నుండి ఆకస్మాత్తుగా పెరిగిన ధర సంగం డైరీ చరిత్రలో తొలిసారి అని ప్రజలు భావిస్తున్నారు.

గుంటూరు జిల్లా అంతటికి సంగం డైరీ పాలను అరలీటర్ ప్యాకెట్‌ల ద్వారా సరఫరా చేస్తోంది. అరలీటరు రు.2కు విక్రయిస్తున్నారు.

ఉదయం పాలబూత్‌ల వద్దకు వెళ్లేసరికి పెరిగిన ధర చూసి వినియోగదారులు విస్తుపోయారు.అరలీటరు ప్యాకెటికి 80 పైసలు పెరిగిందని రు.2.80 వసూలుచేయడంతో కొందరు వినియోగదారులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

గుట్టు చప్పుడు కాకుండా ఒక్కసారిగా లీటరుకు 1-60 పైసలు పెంచటం సామాన్యులపై కత్తిపోటు లాంటిది. 80 శాతం ప్రజలు పెరిగిన రేటుకు కొనలేక, డైరీని దూషిస్తూ వెనక్కి తిరిగి వెళ్లటం కనిపించింది

పాలధర తగ్గించకపోతే ఆందోళన చేయగలమని కొన్ని ప్రజాసంఘాలు హెచ్చరించాయి. పాలధర పెరిగినదన్న వార్త తెలియటంతో హోటల్స్‌లో కాఫీ ధరను 25 పైసలకు పెంచారు. పెద్ద హోటల్స్‌లోకాఫీధరను 2 కి చేరుకొంది.

అరలీటరుకు రు.3 ఇస్తే 20 పైసలు చిల్లర గూడ ఇవ్వలేదని, ముందుగా ఎలాంటి ప్రకటనలు లేకుండా ఇలా పెంచటం దారుణమని అంటున్నారు.

DEAR PARENTS/GUARDIANS, PRINCIPALS OF SCHOOLS & COLLEGES

We know you are deeply committed to the Career Planning of your Sons/Wards and Students. The Army needs intelligent and bold youth who can think with originality and act independently meeting the Qualitative Requirement. The Army offers an exciting career, a career that is satisfying, that is adventurous and highly educative too. On the job training in Army is matchless. An integrated and attractive Pay Scale + Perks and various other benefits. The following information will help you to guide your Sons/Wards/Students at the most opportune and right time.

	Type of Entry	Date of Commencement of Course	Age at the Time of Joining	Educational Qualification	Mode of Selection	How to Apply
1.	National Defence Academy	Jan. 1990 Jul. 1990	16½-19 Yrs	12th Class of 10+2 system of education or equivalent	NDA Exam. conducted by UPSC & SSB Interview	Apply to UPSC in response to detailed advertisement during May/June — Nov/Dec.
2	Indian Military Academy Dehradun (for Army only)					
a)	Direct Entry Civilians (Some vacancies are reserved for NCC 'C' Certificate holders for Army Wing)	Jan. 1990 Jul. 1990	19-24 Yrs	Degree or equivalent at the time of joining the course	Combined Defence Services Exam. (CDSE) conducted by UPSC & SSB Interview	Apply to UPSC in response to detailed advertisement during Apr/May — Oct/Nov
b)	Engineering Graduates		20-27 Yrs	Engineering Degree in notified discipline.	SSB Interview only	Apply to Addl Directorate General of Recruiting (TGC Entry) Army HQ, West Block III, R K Puram, New Delhi-66 in response to detailed advertisment during Apr/May — Nov/Dec.
c)	Post Graduate for Army Education Corps & Army Ordnance Corps		23-27 Yrs	Post

డైలీ సీరియల్

కొలుతున్నపూలతోటి

105

నాతవాహన

అప్పటికే ఆ దర్బారు హాలు దుష్టత్వంతో వేడెక్కిపోయివుంది. అక్కడ ఆ సమయంలో దుర్మార్గం తాండవ మాడుతోంది. నిర్దయ. క్రూరత్వం, అమానుషత్వం అక్కడ రుధిర దాహంతో కోరలు నూరుతున్నాయి.

ఆ దర్బారు హాల్లో...

గజేంద్ర భూపతి అప్పుడే సమాధినుంచి నిద్రలేచిన డ్రాకులా లా ఉన్నాడు. అతడొక మహోగ్ర పిశాచంలా అక్కడ వచార్లు చేస్తున్నాడు.

అతడి చేతిలో ఆరోజు దినపత్రిక వుంది.

అతడి ఎదురుగా అతడి కొడుకులందరూ కూర్చుని అతడి దుష్ట ముఖమండల పైనే ఏకదీక్షగా చూస్తున్నారు. వాళ్ళ చేతుల్లో కూడా ఆరోజు దినపత్రికలు వున్నాయి. అన్ని పత్రికల్లోనూ సుధేష్ణాదేవి ఫొటో అచ్చయి వుంది.

అదే వాళ్ళ అసహనానికి కారణం!

ఆరోజు ఉదయం దినపత్రికలో సుధేష్ణాదేవి ఫొటో చూడగానే పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడ్డారు అందరూ.

సుధేష్ణాదేవి భర్త సురేంద్ర భూపతి ఆ ఫొటో చూసి వెంటనే ఢిల్లీ బయలుదేరి వచ్చాడు. అతడు ఆరోజు ఢిల్లీలో అధిష్ఠానవర్గాన్ని కలవవలసివుంది. అయినప్పటికీ ఆ కార్యక్రమాన్ని రద్దుచేసుకుని వచ్చేశాడు.

సుధేష్ణాదేవి జీవించి వుండటమే ప్రమాదం అనుకుంటే, ఆమె బయట వుండటం మరీ ప్రమాదం. తమ రాజవంశానికి చెందిన అతి ముఖ్యమైన రహస్యం ఇప్పుడామె చేతుల్లో వుంది.

సురేంద్ర భూపతికి శాసన సభ్యుడిగా మంచి ఎలుకుబడి వుంది. అతడు ఏనాడూ మంత్రి పదవులకోసం ఎగబడలేదు. పైగా ఇస్తామన్నా వద్దని తిరస్కరించాడు. కారణం అతడికున్న జమీందారీ, అతడి వెనుకవున్న కోట్ల సంపద అన్ని పదవులతోనూ సమానమైనవి.

పెట్టుబడిదారీ దేశాల్లో ఏదేశాన్నయినా ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు పరిపాలిస్తున్నారని ఎవరైనా అనుకుంటే అది కేవలం వారి అమాయకత్వం. ఈ దేశాన్ని పరిపాలిస్తున్నది మంత్రులు కాదు ధనవంతులు.

గజేంద్రభూపతి వంశంలో పాతుకుపోయివున్న నమ్మకం ఇది. అందుకే వాళ్ళు తమ రాజభవనంలోకి ప్రవేశించిన సంపదను వీసమంత కూడా బయటకు వెళ్ళనివ్వరు. ఒక్క పైసాకూడా గడపదాటి వెళ్లటానికి వీల్లేదు.

అంతకు ముందు రోజు.. ముగ్గురు కాళీల్లో ఒక కాళీ పిచ్చిదాని రూపంలో వుందని, ఆమె ఫొటో తను సంపాదించానని భక్తవత్సలరావు గజేంద్రభూపతితో చెప్పాడు. అయితే ఆ పిచ్చిదాని ఫొటోయే సుధేష్ణాదేవి ఫొటో. అని గజేంద్రభూపతి ఏ మాత్రం ఊహించలేదు. సుధేష్ణ ఏనాడో చనిపోయి వుంటుందని వాళ్ళ నమ్మకం.

ఇప్పుడు ఆమె గనుక తమ వంశ రహస్యాన్ని బయటి ప్రపంచానికి తెలియజేస్తే వంశం పరువు మొత్తం గంగలో కలిసిపోతుంది. ముఖ్యంగా ఆమె శాసనసభ్యుడుగా వున్న సురేంద్ర భూపతి భార్య కావటం మరీ ప్రమాదకరమైన విషయం.

గజేంద్రభూపతి బుర్రలో సరిగ్గా ఇక ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయి. సురేంద్ర భూపతి కూడా సరిగ్గా అదే ఆలోచిస్తున్నాడు. మిగతా సోదరులు మౌనంగా కూర్చొని వున్నారు.

సుధేష్ణాదేవి ముగ్గురు కాళీల్లో ఒక కాళీ అంటే వాళ్ళకు నమ్మశక్యంగా లేదు. ఆమె ఒక కాళీ అయితే. మిగతా ఇద్దరు కాళీలు ఏరి? ఎక్కడ వున్నారు?

సుధేష్ణ నిజంగా పిచ్చిది అయి వుంటుంది? నిజంగా అలాగే అయితే మంచిదే! కానీ ఆమె పిచ్చిది కాకుండా వుండి కేవలం పిచ్చిదానిలా నటిస్తూ వుంటే ఏదో ఒక రోజు తమ రహస్యం బయటకు చెప్పేస్తుంది.

ఆమెలో ఆ సాహసం వుంది.

ఆ దుర్మార్గపు రాజభవనంలోకి అడుగు పెట్టిన కోడళ్ళల్లో సాహసవంతురాళ్లు ఇద్దరే వున్నారు. ఒకరు సుధేష్ణాదేవి, రెండో ఆమె ముకుందాదేవి. రెండో కోడలు ముకుందాదేవి ఏనాడో చనిపోయింది. సుధేష్ణాదేవి పారిపాటున పిచ్చానుపత్రి నుంచి పారిపోకుండా వుంటే ఆమెకు కూడా ముకుందాదేవికి పట్టిన గతే పట్టేది.

అయితే ఇప్పుడేమిటి చేయటం?

ఆ హాలులో గాలి దుష్ట చింతనతో వేడెక్కిపోయి వుంది. దాని హృదయం విషగ్రస్తంగా మారిపోయి వుంది.

గజేంద్ర భూపతి కాలనాగులా బుసలు కొడుతున్నాడు.

ఎందరో స్త్రీలను, ఎందరో ఆడ శిశువులను అవలీలగా, ఏ సమస్యా లేకుండా సర్వ నాశనం చేసి భూస్థాపితం చేసిన భూపతుల వంశానికి ఆ రోజు ఒక స్త్రీ పెద్ద సమస్యగా పరిణమించింది.

అసలు ఒక స్త్రీకోసం ఆ రాజవంశం సభ్యులు అందరూ అలా సమావేశమవటం అదే మొదటిసారి. అందుకే ఆ గదిలో. ఒక భయానకమైన వాతావరణం ఏర్పడి వుంది. స్మశాన నిశ్శబ్దం అక్కడ వ్యాపించి వుంది.

"నాన్నగారూ! ఇప్పుడెలా! పొరపాటున ఆమె మన రహస్యం బయటకు చెబితే అది కాస్తా ఇప్పుడు జరుగుతున్న శాసనసభా సమావేశాల వరకూ పాకితే మనకు అప్రదిష్ట కదా?"

సురేంద్ర భూపతి ఆ హాలులోని నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అడిగాడు.

అప్పటి వరకు వచార్లు చేస్తున్న గజేంద్రభూపతి హటాత్తుగా ఆగి కొడుకు ముఖంలోకి సూటిగా చూశాడు.

"సురేంద్రా! నేను భయపడుతున్నది దీన్ని ఒక్కదాన్నే గురించే కాదు." పళ్ళు నూరుతూ అన్నాడు గజేంద్రభూపతి.

"భయం! భయం!"

తండ్రి నోట నుంచి భయం అనే పదం మొట్టమొదటిసారి వింటున్నాడు సురేంద్రభూపతి.

"మిమ్మల్ని సైతం భయపెట్టగల విషయం ఇది కాక మరొకటి కూడా వుందా నాన్నగారూ?"

విస్మయంగా అడిగాడు సురేంద్రభూపతి.

"అవును వుంది. నేను నీకు చెప్పలేదు. అది నాకు ఒక్కడికే తెలుసు. కొన్నాళ్ళ క్రితం ఎవడో ఆకాశరామన్నలా ఫోన్ చేసి ఆ రోజు మనం భూస్థాపితం చేసిన సుధేష్ణ కూతురు జీవించి వుందని చెప్పాడు."

"వా.... వా... వ్హాట్...." ఉలికిపాటుతో చూశాడు సురేంద్రభూపతి.

"కానీ... కానీ... దాన్ని భూస్థాపితం చేసిన దృశ్యాన్ని మీరు కళ్ళారా చూశారు కదా? అదెలా సంభవం...? వాడు నిస్సందేహంగా అబద్ధం చెప్పి వుంటాడు. లేదా బ్లాక్ మెయిల్ చేద్దామనుకుని వుంటాడు."

"నేనూ అప్పుడు అలాగే అనుకున్నాను. కానీ అక్కడ ఏదో ఏదో తిరకాసు జరిగిందేమో అనిపిస్తోంది. ఇప్పుడు ఎందుకంటే మనం ఖచ్చితంగా మరణించి వుంటుందనుకున్న సుధేష్ణ జీవించి వుంది. అలాగే ఆ రోజు చచ్చిందనుకున్న సుధేష్ణ కూతురు....?!?!"

"నాన్నగారూ... అయితే... ఆ ఫోన్ చేసిన వాడు సుధేష్ణ తండ్రి అయి వుండడు కదా...?"

హటాత్తుగా అన్నాడు సురేంద్రభూపతి.

గజేంద్రభూపతి వెన్ను ఒక్కసారే జలదరించింది. హటాత్తుగా శత్రువులందరూ ఏకమై తమ రాజవంశం చుట్టూ ఒక భయానకమైన కుట్ర చేస్తున్నారనిపించింది.

"సురేంద్రా... ముందు... ఆ.... ఆయమ్మ...." గజేంద్రభూపతి ఇంకా చెప్పబోతుండగా ఆ హాల్లో ఫోన్ గణ గణా మోగింది. బహుశా అది భక్తవత్సలరావు దగ్గర నుంచి అయి వుంటుందనుకుంటూ రిసీవర్ అందుకుని చెవి దగ్గర పెట్టుకుంటూ "హలో" అన్నాడు గజేంద్రభూపతి.

"బాస్టర్డ్... నువ్వే ఎత్తావా ఫోన్... ఒరేయ్ బాస్టర్డ్... మంచి పని చేశావు. నాకు టైమ్ వేస్ట్ కాకుండా చేశావురా బాస్టర్డ్...."

అవతల నుంచి ఒక గంభీరమైన స్వరం కటిక తిట్లతో ప్రారంభమైంది.

"ఎ... ఎ... ఎవరు... నువ్వు..."

ఆ తిట్లు విని అప్పటికే ముఖం ఒక వ్రణంలా మారిపోతుండగా అడిగాడు గజేంద్రభూపతి.

"బాస్టర్డ్... నేను... ఈ భూ ప్రపంచమ్మీద ఈ క్షణం నుంచీ నీకూ... నీ రాజవంశానికీ నిద్రాహారాలు లేకుండా చేయగల ఏకైక మనిషిని. నీ రాజవంశం గుండెల్లో మహా ఖడ్గాన్ని దింపడానికి సిద్ధంగా వున్న నీ శత్రువునిరా! బాస్టర్డ్...."

"ఒరేయ్... నువ్వు.. నువ్వు... ఎవడితో మాట్లాడుతున్నావో తెలిసే మాట్లాడుతున్నావురా?"

గర్జించాడు గజేంద్రభూపతి.

"నేను గజేంద్రభూపతి అనే రాక్షస కుక్కతో మాట్లాడుతున్నాను. నేను గజేంద్రభూపతి అనే పైశాచిక ముళ్ళపందితో మాట్లాడుతున్నాను. నేను గజేంద్రభూపతి అనే క్రూయల్ రోగ్‌తో మాట్లాడుతున్నాను..."

తిట్లు, భయంకరమైన తిట్లు.

గజేంద్రభూపతి చేతిలో రిసీవర్ ఆగ్రహంతో కంపిస్తోంది.

"ఒరేయ్! బాస్టర్డ్! నీ రాజవంశంలోని రాకాసులందరినీ దర్బార్ హాల్లో సమావేశపెట్టారా? అయినా నువ్వు చెప్పనవసరం లేదు. నువ్వూ నీ చుట్టూ ని పిల్ల రాక్షసులు నాకు కనిపిస్తున్నారు. నేను ఆ రోజు సుధేష్ణ కూతురు జీవించివుండంటే నువ్వు నమ్మలేదు కదా. ఇప్పుడు నమ్ము. సుధేష్ణ కూతురితోపాటు సుధేష్ణ కూడా జీవించే వుందని ఇప్పుడా పేపర్ చూడగానే నీకు బోధపడి వుంటుంది. అంతే కాదురా బాస్టర్డ్... ఆ తల్లీ, కూతుళ్ళిద్దరూ కలుసుకున్నారు. పరశువుతో నిన్నూ నీ రాజవంశాన్ని తెగ నరకటానికి సిద్ధంగా వున్నారు. ఇది చెప్పడానికే నీకు ఫోన్ చేశాను. ఈ క్షణం నువ్వూ! నీ రాజవంశంలోని రాక్షసులు చచ్చిపోవడానికి సిద్ధంగా వుండండిరా బాస్టర్డ్స్...."

"ఒరేయ్... ఒరేయ్..."

రిసీవర్ చేతిలో పట్టుకుని ఉన్నాదిలా అరుస్తున్నాడు గజేంద్రభూపతి.

సురేంద్రభూపతి ఇక చూడలేక పరుగున వచ్చి తండ్రి చేతిలోంచి రిసీవర్ లాక్కుని తన చెవి దగ్గర పెట్టుకున్నాడు. కానీ అప్పటికే అవతల ఫోన్ పెట్టేశాడు అగంతకుడు.

ఆ ఫోన్ చేసింది సుధేష్ణ తండ్రి అని అతడు చైతన్యవర్మగా పేరు మార్చుకుని హైదరాబాద్ నగరంలోనే వున్నాడని వాళ్ళకు తెలియదు.

"సురేంద్రా! ఇక తప్పదు. మారణహోమం చేయాలి సురేంద్రా... మారణహోమం.. వెంటనే ఆ యస్.పీ. భక్తవత్సలానికి ఫోన్ చేసి పిలిపించు... వెంటనే పిలిపించు.. నేను మారణహోమానికి ముహూర్తం ఆలోచిస్తాను. ఈ భూగోళం మొత్తం గుప్పెడు బూడిదగా మారిపోవాలే తప్ప మన రాజవంశం రహస్యం మాత్రం బయటకు పొక్కకూడదు... అందుకే నాకు మారణహోమం కావాలి సురేంద్రా... మారణ హోమం కావాలి!"

గజేంద్రభూపతి చలి జ్వరం వచ్చిన వాడిలా వణ వణ వణకుతున్నాడు. ఆగ్రహం., ఆవేశం, ఉక్రోశం, పరాభవం అన్నీ ఏకమై అతడిని నిల్వనివ్వటం లేదు

అతడు పిచ్చిపట్టిన ఏనుగులా మరోసారి ఘీంకరించి పక్కనే వున్న సోఫాలో కూలబడిపోయాడు.

సురేంద్రభూపతి యస్.పి. భక్తవత్సలరావు నెంబరు డైల్ చేయటంలో నిమగ్నమయ్యాడు.

ఒక్క నిముషం తరువాత యస్.పి. భక్తవత్సలరావు లైన్లోకి వచ్చాడు.

* * * * * * *

అయిదు నిముషాల్లో వస్తానన్న అగ్నిహోత్రి పది నిముషాలైనా బయటకు రాలేదు.

ప్రియదర్శిని అసహనంగా ఎదురు చూస్తూ కూర్చుని వుంది. అంతలో నడి వయసులో వున్న ఒక స్త్రీ వచ్చి "అమ్మగారూ మిమ్మల్ని లోపలకు రమ్మంటున్నారు" అని ప్రియదర్శినితో చెప్పింది.

ప్రియదర్శిని వెంటనే ఆమెను అనుసరించి లోపలకు నడిచింది. ఆ స్త్రీ ప్రియదర్శినికి అగ్నిహోత్రి వున్న గదిచూపించి తను మరో గదిలోకి వెళ్ళిపోయింది.

అదొక విశాలైన బెడరూం. ప్రియదర్శిని లోపలకు అడుగు పెట్టి, చుట్టూ పరికించి చూసింది.

ఆ గదిలో అగ్నిహోత్రి బెడ్‌కు ఎదురుగా వున్న గోడ మీద వ్రేలాడుతున్న నిలువెత్తు పెయింటింగ్ ముందు నిలబడి వుంది.

"రా! ప్రియదర్శిని!"

ప్రియదర్శినిని తన పక్కకు రమ్మంటూ పిలిచింది అగ్నిహోత్రి. ప్రియదర్శిని వెళ్ళి ఆమె పక్కనే నిలుచుంది.

(రేపు చదవండి)

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు
త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని
మచిలీపట్నం.



త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని
ఫోర్ట్ రోడ్, మచిలీపట్నం-521001.
Ph: 3458
P.B.No.59

విశ్వదర్శనం

పాకిస్తాన్‌లో అమోనియా గ్యాస్ లీక్

పాకిస్తాన్ రాజధాని కరాచికి ఉత్తరాన 100 మైళ్ల దూరంలో ఉన్న హైదరాబాద్ నగరంలో అమోనియా గ్యాస్ లీక్ అవడంతో సుమారు 1500 మంది ఆస్పత్రి పాలయ్యారు. హైదరాబాద్ లోని బియిల్లా ఎస్ ఫ్యాక్టరీ నుంచి విషపూరితమైన అమోనియా గ్యాస్ లీక్ అవడంతో ఈ ప్రమాదం సంభవించింది. గ్యాస్ లీక్ వల్ల ప్రమాదానికి గురైన వారిలో 850 మంది విద్యార్థులు కూడా వున్నారు. అందులో 40 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. వీరు 8 నుంచి 18 ఏళ్ల లోపువారు. అనేక పాఠశాలలు సమీపంలోనే వున్న ఈ ఎస్ ఫ్యాక్టరీ నుంచి అమోనియా గ్యాస్ విడుదలై పాఠశాల గదుల నిండా వ్యాపించినప్పటికీ విద్యార్థులు గుర్తించలేకపోయారు. కొంతమంది పాఠశాల ఉపాధ్యాయులు కూడా విషవాయువు ప్రభావానికి గురై స్పృహ కోల్పోయారు.

విషవాయు బాధితులకు సంబంధిత అధికారులు తక్షణ సహాయం అందించినప్పటికీ, హైదరాబాద్ నగర ప్రజలు భయపడుతున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా సహాయకార్యక్రమాలలో నిమగ్నమయ్యాయి.

ఈ ప్రమాదానికి కారణాలింకా స్పష్టంగా తెలియకపోయినప్పటికీ, అమోనియా గ్యాస్‌ను చల్లబరిచే ప్లాంట్‌లో లోపాలు కారణమని భావిస్తున్నారు.

ఫొటో రైటప్: గ్యాస్ లీక్ బాధితులు.

స్త్రీలపై అత్యాచారాలు

పెట్రోల్ సమృద్ధిగా దొరికే అరబ్ దేశాలలో భవిష్యత్తు సుందరంగా వుంటుందని వివిధ దేశాల నుంచి ఉద్యోగాల కోసం అరబ్ దేశాలు వెళుతున్న యువతీ యువకులు ఆ దేశాలలో చిత్రహింసలనుభవిస్తున్నారని చెప్పే తాజా సంఘటనొకటి కువైట్‌లో జరిగింది. ఫిలిప్పైన్స్ దేశం నుంచి ఉద్యోగం కోసం వచ్చిన ఇరవైమూడేళ్ల యువతి ఎలిన్ తన యజమాని పెట్టిన చిత్ర హింసలను ఎనిమిది నెలలుగా భరించి ఇక తాళలేక పారిపోయి వచ్చి ఇప్పుడు హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్నది. కనుబొమ్మలు గాయమై, మూడుచోట్ల కాళ్లు విరిగి గాయాలకు చికిత్స పొందుతున్న ఎలిన్ కువైట్ వెళ్లినప్పుడు ఆమె చిరునవ్వు, ఆమె దంతాలు అందంగా ఉన్నాయని యజమాని అభినందించాడు. ఇప్పుడు తాను అన్నీ కోల్పోయానని ఎలిన్ విలపిస్తోంది.

దారిద్ర్యం నుంచి బయటపడటానికి అరబ్ దేశాల్లో హెచ్చు జీతాలతో ఉద్యోగాలిప్పిస్తామని చెప్పే ఏజన్సీల మురాలను నమ్మి వీళ్లు అరబ్ దేశాలకు వెళుతున్నారు. ఇలా ఉద్యోగాలకోసం అరబ్ దేశాలకు వెళ్లేవాళ్లలో ఎక్కువగా ఇండియా, శ్రీలంక , ఫిలిప్పైన్స్ దేశాల యువతీ యువకులు వుంటున్నారు. నెలకు 100 నుంచి 200 డాలర్ల జీతం పొందే వీళ్లు తరచూ భయం, లైంగిక హింస, వేధింపులకు గురై పీడకలలాంటి వర్తమానంలో జీవిస్తున్నారు.

ఇలాగే శ్రీలంక దేశానికి చెందిన ఒక బాలికకు అరబ్ యజమాని కాలుతున్న ఇనుపకడ్డీతో 46 చోట్ల కాల్చాడు. ఈ బాలికకు నాలుగేళ్లుగా జీతం ఇవ్వట్లేదు. కువైట్‌లో ఒక మహిళ ఏడేళ్లుగా లైంగిక హింసకు గురై గత ఏడాది మరణించింది. ఇలాంటివే మరెన్నో సంఘటనలు అరబ్ దేశాలలో జరుగుతున్నాయి. అరబ్ యజమానులు హింసకు, ఇతర అత్యాచారాలకు గురైన మహిళలు తరచూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆసియా దేశాల నుంచి వెళ్లే మహిళలపై మానభంగాలు గత ఏడేళ్లలో బాగా పెరిగాయని కువైట్ నుంచి వెలువడే ఇంగ్లీషు దినపత్రిక 'అరబ్ టైమ్స్' వెల్లడించింది. అరబ్ దేశాలలో ఉద్యోగాలు కోసం వెళ్లిన మహిళలకు వ్రెట్‌లో 60వేల మంది, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 70 వేల మంది, సౌదీ అరేబియాలో లక్ష మంది ఉన్నట్లు అంచనా.

గోర్బచెవ్ జీతం 30 వేల రూపాయలు !

సోవియట్ యూనియన్ అధ్యక్షుడిగా పార్లమెంట్‌చే ఎన్నికయిన గోర్బచెవ్ నెలకు 30 వేల రూపాయల చొప్పున జీతం పొందుతున్నారు. మిగతా పొలిట్‌బ్యూరో సభ్యులు మరో వంద రూబుల్లు తక్కువగా 27 వేల. 500 రూపాయలు జీతాన్ని పొందుతున్నారు. సోవియట్ యూనియన్‌లో పారిశ్రామిక కార్మికుడుగా పనిచేసినప్పుడు గోర్బచెవ్ 6 వేల రూపాయల జీతాన్ని పొందేవారు. ఈ జీత భత్యాల వివరాలన్నీ స్వయంగా గోర్బచెవ్ వెల్లడించారు.

58 ఏళ్ల గోర్బచెవ్ తను ప్రవేశపెట్టిన 'గ్లాస్‌నాస్ట్' ను తానే ముందుగా అనుసరించి చూపుతున్నారు. ఇంతకు ముందు సోవియట్ నాయకులు ఈ విధంగా మాట్లాడేవారు కాదు. వాటిని అధికార రహస్యాల క్రింద జమకట్టి పెదవి విప్పేవారు కాదు. కానీ 'గ్లాస్‌నాస్ట్' అన్నింటినీ బహిరంగంగా వెల్లడిస్తుందని గోర్బచెవ్ ఆచరణలో చూపదలచారు.

ఒక పత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో గోర్బచెవ్ మాట్లాడుతూ తన వ్యక్తిగత విషయాలను కూడా చర్చించారు. తాను విశ్రాంతి సమయాల్లో సాహిత్యపఠనం, నాటకం, సంగీతం, సినిమా వంటి కార్యక్రమాల్లోపాల్గొంటానని గోర్బచెవ్ చెప్పారు. తనకు తన భార్య రైసా, కూతురు ఇరినా, అల్లుడు అనటోలీల సహకారం సంతృప్తికరంగా వుంటుందని గోర్బచెవ్ ఆ ఇంటర్వ్యూలో తెలిపారు. గోర్బచెవ్ కూతురు, అల్లుడు ఇద్దరూ వైద్యవృత్తిలో వున్నారు. గోర్బచెవ్‌కు ఇద్దరు మనవరాళ్లు కూడా.

తాను రచించిన గ్రంథం 'పెరిస్ట్రోయికా, నూతన ఆలోచన'కు వచ్చే పారితోషికాన్ని సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ నిధికి గానీ, తనకు వచ్చిన సంస్థలకు గానీ ఇవ్వదలచినట్లు గోర్బచెవ్ వెల్లడించారు. గోర్బచెవ్ రచించిన ఈ గ్రంథం వంద దేశాలలో వివిధ భాషలలో సుమారు ఇరవై లక్షల కాపీలు అచ్చయ్యాయి.

విప్పుల భారతం

ఉత్తరప్రదేశ్ అడవుల పరిరక్షణ పథకాలు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో అటవీ అభివృద్ధి సంస్థను ఏర్పరచనున్నారు. ఈ సంస్థ ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపడుతుంది. ప్రారంభంలో ఈ సంస్థ కార్యకలాపాలు తెరాయ్‌లో, శివాలిక్ ప్రాంతంలో మొదలవుతాయి. ఉత్తరప్రదేశ్ అటవీ శాఖ మంత్రి జగదంబికపాల్ ఈ విషయాన్ని తెలియజేశారు. అటవీ సంపదను చట్టవిరుద్ధంగా తరలించడాన్ని, అటవీ భూముల ఆక్రమణను నిరోధించటానికి త్వరలో అటవీ పరిరక్షణ దళాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం 59 వేల హెక్టార్ల అటవీ భూమి దురాక్రమణ దారుల చేతుల్లో వున్నది. ఒకసారి అటవీ భూమిని ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకుంటే వారిని అక్కడనుండి తొలగించటం కూడా కష్టంగా వుంది. కొత్తగా ఏర్పాటుచేసే అటవీ పరిరక్షక దళాలు ఇటువంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటాయి.

వీటితోపాటు కలప అక్రమ రవాణా చేసే వారిని శిక్షించటానికి జిల్లా అటవీ అధికారులకు మెజస్ట్రీరియల్ అధికారాలను అప్పచెబుతూ అటవీ చట్టాన్ని సవరించనున్నారు. ఇప్పటి వరకూ కలప అక్రమ రవాణాదారులకు 500 రూపాయల జరిమానా విధించే అధికారం మాత్రమే వీరికి ఉన్నది. ఉత్తరప్రదేశ్ మైదాన ప్రాంతాలలో అడవుల పెంపకానికి సామాజిక అడవుల పథకం ద్వారా ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయాన్ని ఏడేళ్లుగా అందజేస్తున్నది. ఈ పథకం ముఖ్యోద్దేశం స్థానిక ప్రజలకు కలప, పంటచేరకు అవసరాలను తీర్చటం, ఈ పథకం ద్వారా ఉమ్మడి భూములలో, రోడ్లు, కాలువలు, రైల్వే లైన్ల పక్కన మొక్కల పెంపకం జరుగుతున్నది. 1979 నుంచి 1985 వరకూ జరిగిన ఈ పథకం మొదటి దశలో 77,661 హెక్టార్ల భూమిలో మొక్కల పెంపకం జరిగింది. రెండవ దశలో 1985 నుంచి ఇప్పటికి 41,715 హెక్టార్ల భూమిలో మొక్కల పెంపకం జరిగింది. ఈ పథకం క్రింద భూమిలేని పేదలకు 'చెట్టుపట్టా' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా పేదలకు మొక్క పెంచిన రెండేళ్ల తర్వాత ఆ చెట్టుపై హక్కును దఖలు పరుస్తారు. చెట్టువున్న భూమిపై తప్ప చెట్టుపై, ఫలసాయంపై ఆ వ్యక్తి పూర్తి హక్కులు కలిగి వుంటాడు. ఈ పట్టాలు 50 శాతం షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి, 30 శాతం స్త్రీలకు ఇస్తున్నారు. ఈ పథకం క్రింద 64,431 చెట్లకు పట్టాలిస్తారు.

కనీస వేతనాలు అందని అసంఘటిత కార్మికులు

అసంఘటిత రంగంలో వున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు కావటం లేదు. ఈ సత్యాన్ని చెప్పింది ఏ కార్మిక నాయకులో కాదు. గ్రామీణ కార్మికుల మీద ప్రభుత్వం నియమించిన కమిటీ కార్యవర్గ సభ్యుడు సురేష్ మాథుర్ చెప్పినదే. 1948లో తయారుచేసిన కనీస వేతనాల చట్టం అమలును పదేళ్లకోసారి సమీక్షిస్తూ వస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో ఈ చట్టం సరిగ్గా అమలు కావటం లేదు. దానికి అనేక కారణాలున్నట్లు సురేష్ మాథుర్ వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాలలో, అసంఘటిత రంగాలలో తక్కువ వేతనంతోనే పనిచేయటానికి కార్మికులు ముందుకు రావటం కూడా చట్టం విఫలం కావటానికి కారణమని ఆయన చెప్పారు. తక్కువ వేతనంతో పనిచేయటానికి నిరాకరిస్తే అసలు పనే పోతుందనే భయం కార్మికుడికి ఉండటం ఇందుకు ప్రధాన కారణం. బీహార్ లాంటి రాష్ట్రాలలో నిరక్షరాస్యులు, నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే తక్కువ వేతనాలకే పని చేస్తున్నారని, ఈ దోపిడీకి వారు ఎదురొడ్డినప్పుడే చట్టం అమలు కాగలదని మాథుర్ అన్నారు.

ఇతర దేశాలలో పని పద్ధతులను బట్టి కనీస వేతనాలను నిర్ణయించినప్పటికీ, భారత దేశంలో దారిద్ర్యరేఖ ప్రమాణంగా గనీస వేతనాలు నిర్ణయించారు. రెండేళ్ల క్రితం భారత ప్రభుత్వం నియమించిన కమిషన్ వ్యవసాయరంగంలో, బీడీ పరిశ్రమలో, ఇటుక బట్టీలలో గనులలో, క్వారీలలో, క్రషర్లలో పనిచేసే అసంఘటిత కార్మికుల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి కనీస వేతనాలు అమలు కావటల్లేదనే నిర్ధారణకు వచ్చింది. కనీస వేతనాల చట్టం విఫలమవటానికి గల కారణాలను గురించి రాష్ట్ర ప్రభుత్వాలకు, కార్మిక సంఘాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ కమిషన్ ఒక ప్రశ్నావళిని రూపొందించి పంపింది. అయితే కొన్ని రాష్ట్రాలనుంచి మాత్రమే సమాధానాలు, అభిప్రాయాలు అందాయి.

గతంలో కనీస వేతనాల చట్టం అమలు గురించి అనేక కమిషన్లు నియమించారు. అయితే ఆ కమిషన్లన్నీ సంఘటిత రంగ కార్మికులపైనే తమ దృష్టి నిలిపాయి. దేశ వ్యాపితంగా ఆ వివరి నుంచీ ఈ వివరిదాకా విస్తరించిన అసంఘటిత కార్మికులకు పారిశ్రామిక కార్మికులకు వున్నట్లు తమ సమస్యలను, డిమాండ్లను చెప్పుకోవడానికి ఒక్క ట్రేడ్ యూనియన్ కూడా లేదు.

"నక్సలైట్ నాయకుడిపై కిడ్నాప్ కేస్"

గత కొన్ని సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉంటూ, పోలీసులకు చిక్కకుండా పనిచేస్తున్న ప్రముఖ నక్సలైట్ నాయకుడు వినోద్ మిశ్రాపై ఒక కిడ్నాప్ కేసు బీహార్‌లో నమోదయింది. తన కొడుకు సాయన్ ఛటర్జీని డమ్‌డమ్ స్కూల్ నుంచి అపహరించాడని వినోద్‌మిశ్రా భార్యా అనితాభరద్వాజ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బీహార్ పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విప్లవోద్యమంలో కలిసి పని చేస్తున్న వినోద్ మిశ్రా, అనితాభరద్వాజలు ఐదేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. తమ అజ్ఞాత కార్యకలాపాలకోసం డమ్‌డమ్ లో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. వివాహమైన ఏడాదికి వారికి ఓ కొడుకు పుట్టాడు. అర్ధరాత్రి, అపరాత్రి లేకుండా ఎప్పుడుపడితే అప్పుడొచ్చే వినోదమిశ్రా పై చుట్టుపక్కలవారికి అనుమానం రాకుండా 'ట్రావెలింగ్ సేల్స్‌మేన్' ఉద్యోగం చేస్తున్నట్లు నాటకమాడారు. వినోద్‌మిశ్రా పేరును దీపక్ గాను, అనితా భరద్వాజ పేరును అనితా చటర్జీగాను మార్చుకున్నారు. కొడుకు పుట్టిన నాలుగేళ్ల తర్వాత దగ్గరలోని ఒక స్కూల్‌లో చేర్పించారు.

అయితే వినోద్‌మిశ్రాకు, అనితా భరద్వాజకు మధ్య సైద్ధాంతిక విభేదాలు ప్రారంభమయ్యాయి. తమ కార్యకలాపాలను సమీక్షించుకోడం అవసరమని అనితా భరద్వాజ కోరుతుండేది. అనితా భరద్వాజలో వచ్చిన ఈ మార్పులతో ఆమె రిలిజనిస్టుగా మారిందని వినోద్‌మిశ్రా భావించి, ఇంటికి రావడం మానేశాడు. భార్యాభర్తల మధ్య విభేదాలు తీవ్రమై ఈ పరిణామానికి దారితీసాయి.

ఇదిలా వుండగా ఏప్రిల్ మొదటి వారంలో వినోద్ మిశ్రా, తన కొడుకు సాయన్ స్కూల్‌కి వెళ్లి ఇంటిదగ్గర ముఖ్యమైన పని వున్నదని నమ్మించి ఎక్కడికో తీసుకెళ్లిపోయాడు. తరువాత అనితా బరద్వాజకు వినోద్‌మిశ్రా ఓ లేఖ రాసాడు. తండ్రిగా సాయన్‌పై పూర్తి హక్కులు తన కున్నాయని ఆ లేఖ సారాంశం. దరిమిలా అనితా బరద్వాజ వినోద్‌మిశ్రాపై కిడ్నాప్ కేసు పెట్టింది. అయితే వినోద్ మిశ్రా, అతని కొడుకు సాయన్‌లు ఎక్కడున్నారో బీహార్ పోలీసులకు అంతుచిక్కట్లేదు.

ఒరులేయవి యొనరించిన నపకార మప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములు కిట్టన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

ప్రజాస్వామికపట్టాలపై సోవియట్

సోవియట్ పార్లమెంట్‌లో ప్రజా ప్రతినిధులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన తీరు ప్రజాస్వామిక దేశాల పార్లమెంట్‌లలో తరుచుగా జరిగే వాదోపవాదాలను, స్వేచ్ఛాయుతమైన చర్చను తలపించింది. దేశాధ్యక్షుడు మిహాయిల్ గొర్బచెవ్ సమర్థవంతమైన సారథ్యంలో సోవియట్ యూనియన్ చక్కని పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి బాటలు వేసుకోగలుగుతున్న దృశ్యం ప్రజా ప్రతినిధుల సభ తొలి సమావేశాలలో కానవచ్చింది.

కమ్యూనిస్టు పార్టీ ఏకపక్ష నిర్ణయాల నిరంకుశ వ్యవస్థతో విసిగివేసారిపోయిన సోవియట్ ప్రజలకు బహుళ అభ్యర్థుల పోటీ ఉండే ఎన్నికల ద్వారా పార్లమెంట్‌ను నెలకొల్పుకొనే మహత్తర అవకాశాన్ని కల్పించిన మిహాయిల్ గొర్బచెవ్ పార్లమెంట్‌లో ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను నిర్భయంగా ప్రకటించే స్వేచ్ఛను కూడా కల్పించి చరితార్థుడయాడు. పార్లమెంట్ తొలిరోజు సమావేశాలలోనే మానవ హక్కుల యోధుడు, నోబెల్ బహుమతి గ్రహీత ఆండ్రే శఖరోవ్ వంటి అసమ్మతి వర్గ నాయకులు నేరుగా అధ్యక్షుడు గొర్బచెవ్‌నే విమర్శించగలగడం ఆయా విమర్శలకు గొర్బచెవ్ సహనంతో, సంయమనంతో, చాకచక్యంతో సమాధానాలు చెప్పడం చెప్పుకోదగిన అంశం. జార్జియాలో తిరుగుబాటును అణచివేసిన తీరు గురించి కొంతమంది సభ్యులు గొర్బచెవ్‌ను నిశితంగా విమర్శించారు.

ఇంత కాలం ఆదేశించడం తప్ప బదులు చెప్పవలసిన అవసరం లేకుండా నిరంకుశాధిపత్యం చెలాయించిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం, సోవియట్ అధినేత తొలిసారిగా ఈ పార్లమెంట్ సమావేశాలలో సభ్యుల విమర్శనాస్త్రాలకు గురి అయి ప్రజా ప్రతినిధుల దర్బారులో బోనులో నిలబడి వినమ్రంగా సమాధానం చెప్పుకోవడం నిజంగానే విశేషమైన పరిణామం.

మాస్కో నగరం నుంచి పార్లమెంట్‌కు ఎన్నికైన అసమ్మతి వర్గ నాయకుడు, అతి తీవ్ర సంస్కరణ వాది ఎల్‌ట్సిన్ సుప్రీం పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికలలో తొలుత వోడిపోవడం, అందుకు సంబంధించి మాస్కో నగరానికి చెందిన ఇతర పార్లమెంట్ సభ్యులు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ "కుతంత్రాన్ని" ఎండ గట్టడం ఏమి చోద్యం! ఇది కలా, నిజమా? అనిపించింది. అన్నింటిని మించి పార్లమెంట్ సమావేశాలను యథాతథంగా టెలివిజన్‌లో దేశమంతటా ప్రసారం చేయడం మరింత ప్రశంసించ దగిన అంశం. మన పార్లమెంట్‌లో, శాసన సభలలో జరిగే కార్యక్రమాన్ని కూడా టెలివిజన్‌లో చూపించాలని మేధావులు, ప్రజాస్వామ్య ప్రియులు కోరుతున్న విషయం విదితమే. మనకు ఇంకా లభించని అటువంటి మహద్భాగ్యం సోవియట్ యూనియన్ ప్రజలకు కలగడం హర్షించవలసిన అంశం.

అధ్యక్ష పదవికి ఎన్నిక జరగడానికి ముందు ఆ పదవికి నిలబడే వ్యక్తి దేశీయ, వైదేశిక సమస్యలపై తన విధానాన్ని పార్లమెంట్‌కు కూలంకషంగా ఎరుక పరచాలని శఖరోవ్ డిమాండ్ చేయగా అందుకు సమ్మతించి గొర్బచెవ్ సావధానంగా ఆయా సమస్యలపై తన అభిప్రాయాలను, దృక్పథాన్ని వివరించారు. అలనాటి వ్యక్తి ఆరాధనా తత్వాన్ని తిరిగి తల ఎత్తనిచ్చే ప్రసక్తి ఉండబోదని, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని, అధికార దుర్వినియోగాన్ని తొలగించగలమని, ప్రజలపై సైన్యాన్ని ఇక ముందు ప్రయోగించబోమని గొర్బచెవ్ పార్లమెంట్‌కు నివేదించుకోవడం, ఆ విధంగా మొన్న జార్జియాలో 19 మంది అమాయకుల ప్రాణాలను బలితీసుకొన్న సైనిక చర్యకు లెంపలు వేసుకొని క్షమాపణలు చెప్పుకోవడం సోవియట్ యూనియన్ వంటి కమ్యూనిస్టు సమాజంలోనే కాదు ఇంకా పరిణతి చెందని కొన్ని ప్రజాస్వామిక దేశాలలో కూడా అసంభవమనిపించే అంశమని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

సోవియట్ పార్లమెంట్‌కు జరిగిన బహుముఖ పోటీ ఎన్నికలలో దాదాపు 30 శాతం స్థానాలు తీవ్ర సంస్కరణ వాదుల కైవసం కావడం అక్కడ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు వోడిపోవడం సోవియట్ పార్లమెంట్‌లో ప్రతిపక్షం అవతరణకు ఆస్కారం కల్పిస్తున్నది. అయువంటి ప్రతిపక్షానికి గొర్బచెవ్ మనసారా స్వాగతం చెప్పడం తొలుత వోడిపోయిన ఎల్‌ట్సిన్‌కు తదువరి సుప్రీం పార్లమెంట్‌లో చోటు కల్పించడం ప్రశంసించదగిన అంశాలు.

సోవియట్ సమాజంలో ప్రజాస్వామిక స్వేచ్ఛా ప్రకరణాన్ని ఘనంగా ఆవిష్కరించిన గొర్బచెవ్ అక్కడ సర్వ సమగ్రమైన ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పడంలో ఆ వైపుగా సోవియట్ ప్రజలను తన వెంట నడిపించుకొని తీసుకు వెళ్లడంలో కృతకృత్యులు కాగలరనే గాఢమైన విశ్వాసం సోవియట్ పార్లమెంట్ సమావేశాల తీరు తెన్నులను పరిశీలించే వారికి కలగక మానదు.

ప్రజాస్వామ్యమంటే కేవలం వ్యక్తి స్వాతంత్ర్యం మాత్రమే కాదు. సమష్టి, సామాజిక ప్రయోజనాన్ని ప్రోత్సహించే, ప్రోద్బలించే మేరకే వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అనుమతించడం, ప్రజల సమష్టి అభిప్రాయాన్ని గౌరవించడం నిజమైన ప్రజాస్వామ్యం కాగలదు. అటువంటి ఆదర్శవంతమైన ప్రజాస్వామ్యం సోవియట్ రష్యాలో వర్ధిల్లగలదని ఆశిద్దాం.

మంచిమాట

* దేవలోకం భూలోకం ఎట్లా భయశంకా రహితంగా, నాశ రహితంగా ఉండునో, అట్లే ఓ నా ప్రాణమా! నీవు కూడా భయరహితవై ఉండు

-అధర్వణవేదం

విషవలయం అభివృద్ధిన్న పర్యావరణ పరిరక్షణ

చైతన్యం పోరాట స్థాయిని చేరుకున్నాక పాలకులు కూడా దీన్ని గుర్తించి తీరుతారు. పర్యావరణ చైతన్యం కూడా అంతే. ఒకప్పుడు పర్యావరణం గురించి, దానికి కలుగుతున్న నష్టాల గురించి మేధావులే మాట్లాడేవారు ఒక దశాబ్ది కాలంగా ప్రజలు కూడా మాట్లాడుతున్నారు ప్రజలు మాట్లాడటమంటే ఆందోళన చేయడమే. ఎప్పుడైతే ప్రజలు మాట్లాడటం మొదలుపెట్టారో ఇంక పాలకులు కూడా మాట్లాడక తప్పలేదు. ఐక్యరాజ్యసమితి, సంవత్సరంలో ఒక రోజును అంతర్జాతీయ పర్యావరణ దినంగా ప్రకటించక తప్పలేదు. ఈ సందర్భంలో ఒక దశాబ్ది కాలంగా జరుగుతున్న పర్యావరణ జనావరణ ఉద్యమాన్ని సమీక్షించుకోవాల్సిన అవసరం వుంది

పర్యావరణ సమస్య ఎప్పుడు మొదలైంది అని ఖచ్చితంగా తేల్చి చెప్పడం కష్టమే పారిశ్రామికీకరణ వాతావరణ కాలుష్యానికి మూల కారణాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. ఎప్పుడైతే సామాజిక ఉత్పత్తిలో పెట్టుబడి ప్రవేశించిందో అప్పుడు ప్రజల శ్రేయస్సు, పర్యావరణ రక్షణకన్నా లాభార్జనే ముఖ్యమైపోయింది. పెట్టుబడికి లాభం పెట్టుబడే ప్రకృతి, మానవుల సంక్షేమాన్ని డబ్బు రూపంలో కొంపలేమి గనక అవి లాభాల జాబితాలోకి రావు అందుకే పరిశ్రమలు పెరిగాక వాతావరణ కాలుష్యం ఎంగిపోయింది సాంకేతిక అభివృద్ధితో సరి సమానంగా కాలుష్యం కూడా పెరుగుతూ వచ్చింది. పారిశ్రామిక విప్లవంగాలిని,నీరుని కలుషితం చేస్తే, హరిత విప్లవం భూమిని, తద్వారా పంటలను, పంటను తిన్న మానవులను మొత్తాన్ని కలుషితం చేసింది దీనికి ఉదాహరణ మానవ శరీరాల్లో పేరుకుపోతున్న బి.హెచ్ సి శాతం. ఆఖరికి అన్నిటికన్నా స్వచ్ఛం అని చెప్పబడే తల్లి పాలలో కూడా బి.హెచ్ సి. ప్రమాదకరమైన శాతానికి చేరుకుందని పరిశోధనలు చెప్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో పారిశ్రామిక కాలుష్యం ఒక పెద్ద సమస్య అయిపోయింది. భూమి వాతావరణంలోని 'ఓజోన్' అనే రక్షణ పొర కాలుష్యం వల్ల దెబ్బ తిని, సూర్యుడి నుండి వచ్చే ప్రమాదకరమైన కిరణాలు నరాసరి భూమి మీద జీవజాతులకు నష్టం కలిగిస్తున్నాయి. దీనినే 'గ్రీన్ హౌస్ ఎఫెక్ట్' అంటారు

వాతావరణ కాలుష్యం ఒక సమస్య అయితే అడవి నిర్మూలన ఇంకా ప్రమాదకరమైన సమస్య అడవి భూమండలం మీద జీవిస్తున్న మొత్తం జీవరాశికి తల్లిలాంటిది. వాతావరణాన్ని శుభ్రం చేయడంతోపాటు, భూమి ఉష్ణోగ్రత పెరగకుండా కాపాడుతుంది, వర్షాలు పడడానికి తోడ్పడుతుంది. ఈ లాభాలతోపాటు అడవి సంపద కూడా మనందరికీ ఎంతో ఉపయోగపడుతుంది. ఏ సంపదనైనా జాగ్రత్తగా వాడుకుంటే కలకాలం వుంటుంది. గిరిజనుల చేతిలో వున్నన్నాళ్లు అడవికిగాని అడవి సంపదకుగాని ఏ లోటు రాలేదు. ఎప్పుడైతే పాలకుల లాభార్జన దృష్టి అడవి మీద పడిందో, నాశనం మొదలైంది. అడవి జనావరణలో సమతుల్యం దెబ్బ తిన్నది. ఎన్నో జీవజాతులు అంతరించిపోయాయి. వర్షాలు తగ్గిపోయాయి, కరువు అన్ని వైపుల నుండి చుట్టేసింది. అడవి నిర్మూలన వల్ల మట్టి జారి నదుల్లో, రిజర్వాయర్లలో పేరుకుపోయి వరదలు వస్తున్నాయి.

ఇది మనం ప్రస్తుతం జీవిస్తున్న పర్యావరణ పరిస్థితి. ఈ స్థితిలో గత ఇన్ని ఏళ్లుగా ఏ మార్పు లేదు రోజు రోజుకీ మళ్లీ బాగు చేసుకోలేని స్థితికి పర్యావరణం నాశనం అవుతోంది. ఈ వినాశనానికి సమాజంలో అంతర్గత కారణాలు వున్నాయి. సమాజంలో దోపిడీ కొనసాగినన్నాళ్లు పర్యావరణ కూడా దోపిడీకి గురి కాక తప్పదు. దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లో సమూలమైన మార్పులు సంభవించనిదే ఈ దోపిడీ అంతం కాదు ఇప్పటి వరకు మనం చూసిన వినాశనమంతా పరోక్షమైన చర్యల వల్ల జరిగింది ప్రత్యక్షంగా అభివృద్ధి పేరు మీద జరిగే వినాశనం ఇప్పటికే చాలా ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంది. అణు రియాక్టర్లు, అణు విద్యుత్తు ఎన్నో అభివృద్ధి ముసుగులు తొడుక్కుని క్యాన్సర్‌లా జన జీవితాల్లోకి ప్రవేశించింది. దేశ అభివృద్ధి అంతటితో ఆగదు గనుక భారీ డ్యామ్‌లు నిర్మించి లక్షలాది మంది ప్రజలను నిరాశ్రయుల్ని చేసి, వేల ఎకరాలు భూమిని, భూమి మీద జీవరాశిని నాశనం చేస్తోంది ప్రభుత్వం. ఇదంతా నడుస్తున్న చరిత్ర.

> యుద్ధాలు నివారించొచ్చు. ఉన్మాదాన్ని అణచివేయొచ్చు. కాని అజ్ఞానంతో మానవుడు పర్యావరణాన్ని విషపూరితం చేసుకుంటే ఏ శక్తీ ఈ భూమండలంమీద లేనంతటి జాతిని ఉనికిని కాపాడలేదు. అందు కే ప్రపంచ వాతావరణ పరిరక్షణ దినం సందర్భంగా అమ్మను బిడ్డ ఎలాకాపాడుకుంటూడో మనం అలాగే ఈ వాతావారణాన్ని పర్యావరణాన్ని కాలుష్యం నుండి రక్షించుకోవాలంటున్నాడు
> కె. అనూరాధ

వాతావరణ కాలుష్యం ఎరిగిపోయింది అడవి నిర్మూలన ఇంకా ప్రమాదకరమైన సమస్య అడవి భూమండలం మీద జీవిస్తున్న మొత్తం జీవరాశికి తల్లిలాంటిది. వాతావరణాన్ని శుభ్రం చేయడంతోపాటు, భూమి ఉష్ణోగ్రత పెరగకుండా కాపాడుతుంది, వర్షాలు పడడానికి తోడ్పడుతుంది. ఈ లాభాలతోపాటు అడవి సంపద కూడా మనందరికీ ఎంతో ఉపయోగపడుతుంది. ఏ సంపదనైనా జాగ్రత్తగా వాడుకుంటే కలకాలం వుంటుంది. గిరిజనుల చేతిలో వున్నన్నాళ్లు అడవికిగాని అడవి సంపదకుగాని ఏ లోటు రాలేదు. ఎప్పుడైతే పాలకుల లాభార్జన దృష్టి అడవి మీద పడిందో, నాశనం మొదలైంది. అడవి జనావరణలో సమతుల్యం దెబ్బ తిన్నది. ఎన్నో జీవజాతులు అంతరించిపోయాయి. వర్షాలు తగ్గిపోయాయి, కరువు అన్ని వైపుల నుండి చుట్టేసింది. అడవి నిర్మూలన వల్ల మట్టి జారి నదుల్లో, రిజర్వాయర్లలో పేరుకుపోయి వరదలు వస్తున్నాయి.

ఇది మనం ప్రస్తుతం జీవిస్తున్న పర్యావరణ పరిస్థితి. ఈ స్థితిలో గత ఇన్ని ఏళ్లుగా ఏ మార్పు లేదు రోజు రోజుకీ మళ్లీ బాగు చేసుకోలేని స్థితికి పర్యావరణం నాశనం అవుతోంది. ఈ వినాశనానికి సమాజంలో అంతర్గత కారణాలు వున్నాయి. సమాజంలో దోపిడీ కొనసాగినన్నాళ్లు పర్యావరణ కూడా దోపిడీకి గురి కాక తప్పదు. దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లో సమూలమైన మార్పులు సంభవించనిదే ఈ దోపిడీ అంతం కాదు ఇప్పటి వరకు మనం చూసిన వినాశనమంతా పరోక్షమైన చర్యల వల్ల జరిగింది ప్రత్యక్షంగా అభివృద్ధి పేరు మీద జరిగే వినాశనం ఇప్పటికే చాలా ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంది. అణు రియాక్టర్లు, అణు విద్యుత్తు ఎన్నో అభివృద్ధి ముసుగులు తొడుక్కుని క్యాన్సర్‌లా జన జీవితాల్లోకి ప్రవేశించింది. దేశ అభివృద్ధి అంతటితో ఆగదు గనుక భారీ డ్యామ్‌లు నిర్మించి లక్షలాది మంది ప్రజలను నిరాశ్రయుల్ని చేసి, వేల ఎకరాలు భూమిని, భూమి మీద జీవరాశిని నాశనం చేస్తోంది ప్రభుత్వం. ఇదంతా నడుస్తున్న చరిత్ర.

చరిత్రలో సమస్యలు వుంటే తిరుగుబాటూ వుంటుంది. అలజడి వుంటే ఆందోళనా వుంటుంది. అందుకే పర్యావరణ రక్షణకోసం ప్రజలు ఎప్పటికప్పుడు పరుగుతూనే వున్నారు. 1973లో ఉత్తర ప్రదేశ్‌లోని 'చిప్కో ఉద్యమం' మొదలుకుని ఈనాటి 'నర్మదా రక్షణ ఉద్యమం' వరకు ఎన్నో పర్యావరణ ఉద్యమాలు సాగుతూనే వున్నాయి. చిప్కో ఉద్యమం మన దేశంలో పర్యావరణ ఉద్యమాలకు నాంది పలికింది. ఉత్తరప్రదేశ్‌లోని హిమాలయా ప్రాంతంలోని 'చమోలి' జిల్లాలో ప్రజలు అడవిని కాంట్రాక్టర్ల బారి నుండి తప్పించడానికి చాలా తీవ్రంగా పోరాడారు. మరీ ముఖ్యంగా అక్కడి స్త్రీలు. ఒక్కొక్కరూ వెళ్లి ఒక్కో చెట్టును కౌగిలించుకొని చెట్లను నరకకుండా అడగిలిగారు. 'చిప్కో' అంటే కౌగిలించుకోవడం అని అర్థం. ఆ పోరాటాన్ని విజయవంతంగా నడిపిన మేధావి, వాతావరణ పరిరక్షణ యోధుడు, శ్రీ సుందర్‌లాల్ బహుగుణా ఆ తర్వాత ఎన్నో చోట్ల పోరాటాలు నడిపారు. డూన్ లోయలోని పాలరాతి క్వారీలకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి గెలిచారు. కర్నాటకలో చిప్కో ఉద్యమం ఇచ్చిన ఉత్సాహంతో 'అప్పికో ఉద్యమం' చేపట్టారు. యూకలిప్టస్ తోటలకు వ్యతిరేకంగా కూడా వాళ్లు పోరాడారు.

ఈ పోరాటాలన్నిటిలో ప్రజలు ఎంతో లెగించి తమ హక్కును సాధించారు. కాని ప్రతిసారి గెలుపు మనదే అనడం. పైగా పర్యావరణ సమస్యలాంటి జటిలమైన విషయంలో గెలవడం మరీ కష్టం. ఇప్పటి వరకు ప్రజలు ఎంతో కొంత గెలిచింది ప్రభుత్వాలు పరోక్షంగా చేసే పాని మీదనే కాని అభివృద్ధి పేరు మీద ప్రత్యక్షంగా చేసే పాని మీద ఇంత వరుకూ ఎవరూ ఎక్కడా గెలవలేకపోయారు. భారీ నీటి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజలు ఎప్పుడూ ఓడిపోతూనే వున్నారు ఎన్ని పోరాటాలుజరిగినా, ఎంత రక్తపాతం జరిగినా పర్యావరణం ఎంత నాశనం అయినా అది 'అభివృద్ధి' గనక ఆగదు. అందుకే బలియాపాల్‌లోని ప్రజలు ఆయుధ పరీక్షా కేంద్రానికి వ్యతిరేకంగా ఎంత పోరాడినా 'అగ్ని' క్షిపణిని అక్కడికి దగ్గరలోనే చాందిపూర్‌లో ప్రయోగించడం మానలేదు. అక్కడి ప్రజల కన్నీళ్లు, ఉద్యోగాలను 'అగ్ని' మింగేసింది. బాలాసోర్‌లోని అల్యూమినియమ్ గనులకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజల గతి కూడా అంతే అయ్యింది.

ఇవన్నీ ఒకెత్తు అయితే అణుశక్తి ఇంకొకెత్తు. అభివృద్ధికర దేశాల్లోనే ఎంతో ప్రమాదకరంగా పరిగణింపబడే అణు రియాక్టర్లను మన దేశంలో పెట్టి, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నది ప్రభుత్వం. ప్రజల జ్ఞాపకాల్లోంచి 'చెర్నోబిల్' ప్రమాదం చెరగకుండానే, మన దేశాన్ని మరో చెర్నోబిల్‌గా మారుస్తుంది ప్రభుత్వం. ఇప్పటి ఎంకు అణు రియాక్టర్లు పెట్టిన నాటి నుంచీ మేధావులు, ప్రజలు నిరసన ప్రకటిస్తూనే వున్నారు. ప్రభుత్వానికి ఇవేవీ పట్టడం లేదు సరిగదా ప్రగతి పథంలో ముందుకు పోవడానికి మరిన్ని అణు రియాక్టర్లను నిర్మిస్తోంది. కర్నాటకలో 'కైగా', ఉత్తరప్రదేశ్‌లో 'నరోరా' అణు విద్యుత్తు కేంద్రాల స్థాపనను అక్కడి ప్రజలు తీవ్రంగా ఖండించారు. మన రాష్ట్రంలో నాగార్జునసాగర్ దగ్గర పెదదామనుకున్నప్పుడు కూడా ఇక్కడి ప్రజలు ఆందోళన చేసారు. ఎన్ని చేసినా అవి మాత్రం ఆగటం లేదు.

దీన్ని బట్టి మనకు ఒక విషయం స్పష్టం అవుతుంది. అభివృద్ధి అనే ముసుగులో ఎన్ని దురాగతాలైనా చెల్లుబాటు అయిపోతాయి. అందుకే మన ప్రధానమంత్రిగారు ఒక ప్రక్క అణు విద్యుత్తును సమర్థిస్తూనే మరో ప్రక్క వాతావరణ కాలుష్యం గురించి మాట్లాడతారు. నర్మదా లోయ ప్రజల పోరాటాన్ని ఒక ప్రక్క కిరాతకంగా అణచివేస్తూనే మరో ప్రక్క పర్యావరణ పరిరక్షణ గురించి పుస్తకాలు ఆవిష్కరిస్తారు. ఈ ద్వంద్వ వైఖరి ప్రభుత్వాలకు ఎప్పుడూ అలవాటే, కాని ప్రజలు ఆ వైఖరికి గురైతేనే కష్టం. ప్రజలు ఈ ద్వంద్వ వైఖరి మాయలో పడిపోయే ప్రమాదం వుంది. మరీ ముఖ్యంగా మేధావులు జాగ్రత్తగా వుండాలి. యూనివర్సిటీలో పర్యావరణ ఒక ప్రత్యేక శాఖగా రూపొందింది. ఇంజనీరింగులో పర్యావరణ ఇంజనీర్లు పేరే వున్నారు ఈ సమస్యకు సంబంధించి ఎన్నో పరిశోధనలు కూడా జరుగుతున్నాయి. కాని ఇవన్నీ యూనివర్సిటీ నాలుగు గోడలకే పరిమితం అయిపోతున్నాయి. లైబ్రరీల్లో కొన్ని పుస్తకాల పేజీల్లో చేరి భద్రంగా వుంటున్నాయి.

పర్యావరణ సమస్య పుస్తకాలకో, ప్రధాన మంత్రి ఉపన్యాసాలకో పరిమితమైపోకుండా మేధావులు దాన్ని కాపాడాలి. వాతావరణ చైతన్యం గురించి ప్రజల్లో అవగాహన కలిగించాల్సిన బాధ్యత మేధావులదే. అభివృద్ధి పేరు మీద సాగుతున్న కుట్రను బట్టబయలు చేయాలి. అభివృద్ధి అంటే 'కేవలం కొంత మందికి లాభాలు గడించేది కాదు, సకల మానవులకు సంక్షేమాన్ని చేకూర్చేదే అభివృద్ధి అవుతుంది. రోజువారీ ఎన్నో సమస్యల్లో పర్యావరణ కూడా ప్రజలకు జీవన్మరణ సమస్య అయిపోయింది. పరిస్థితులే ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్నాయి. తల్లిని ఎలా కాపాడుకోవాలో వాళ్ల కన్నా బాగా ఎవరికీ తెలియదుగనుక ఎన్నటికైనా ప్రకృతిని కాపాడితీరుతారు పునర్ నిర్మిస్తారు. అందాకా వాళ్ళ పోరాటానికి చేయూతని ఇవ్వాల్సిన బాధ్యత మనందరి మీద వుంది.

రామాయణ ప్రవచనములు

దాంపత్యానికి సార్థక్యం ధర్మాచరణలోనే

డా॥ యోగి దేవి కృష్ణప్రియ

మన పెద్దలు భార్యను ధర్మపత్ని, సహధర్మచారిణీ అన్నారు. సహకామచారిణీ అనలేదు. దాంపత్యం పరమ పవిత్రమైనది. దంపతులు ఎదగదలుచుకుంటే అది దంపతుల వరకు ఎదగవచ్చు. అద్వైత సిద్ధివరకు ఎదగవచ్చు. అద్వైత స్థితికి తొలి సోపానం దాంపత్యం. భార్య భర్తను ఆరాధించాలి. భర్త భార్యను ఆరాధించాలి. భార్య భర్త కొరకు బ్రతుకుతుంది. భర్త భార్య కొరకు బ్రతుకుతాడు. పాశ్చాత్య ప్రభావంలో పడి, 'మీ డబ్బు మీ అక్కౌంట్‌లో వేసుకోండి. నా డబ్బు నా అక్కౌంట్‌లో వేసుకుంటాను' అంటే అది రైలు బోగీ దాంపత్యం అవుతుంది.

కనుక త్యాగం నేర్పినా, విరాగం నేర్పినా దాంపత్యం మాత్రమే మనం అనుకుంటాం. దాంపత్యం బంధానికి ఆరంభం అని. కాని నేనంటాను- దాంపత్యం వైరాగ్యానికి ఆరంభం శిక్షణ అక్కడ ఉన్నది. ఒకరికొరకు ఒకరు త్యాగం చేయడం ఉన్నది బిడ్డ కలిగితే తన సౌందర్యం తగ్గుతుందని ఆ తల్లికి తెలుసు. అయినా బిడ్డ కావాలని కోరుకుంటుంది బిడ్డను కని, తన రక్తాన్ని పాలుగా మార్చి, ఆ పాలతో బిడ్డను పెంచుతున్న వేళలో - ఒకరి కొరకు ఒకరుగా బ్రతికిన వాళ్లు ఇద్దరూ మరొకరి కొరకు బ్రతుకుతున్నారు. పట్టుదీర కొనడం మానేసి పాలడబ్బా కొంటున్నారు.

ఇలా రెండు విభిన్న మనస్తత్వాలు కలుసి శృతి కుదుర్చుకొని జీవితంలో ప్రయాణం చేయడానికి ఒకరి యెడల ఒకరు ఒదిగితే - ఎంతటి శిక్షణ! ఎంతటి సహజీవనం ! ఎంత త్యాగం! ఎంత వైరాగ్యం ! ఎంత ఎదుగుదల!

దానికి పరాంకోటి స్థితిని సీతారాములు చూపించారు

తల్లి కౌసల్యకు వెంట రావద్దని , భర్త వద్దనే నీ స్థానం అని చెప్పి, రాముడు లడవికి బయలుదేరుతూ ఉంటే - 'నేనూ వస్తాను' అన్నది సీత.

'నీవా?'- అన్నాడు రాముడు

సీతాదేవి ఎంత సాగనరో అంత గడుసరి. "తల్లికొక నీతి, భార్యకొక నీతినా?" అన్నది

"అది అరణ్యం అక్కడ రక్షణ ఉండదు. ఇక్కడ ఉండి నాతల్లి దండ్రులను సేవించు."

"మీతో ఉండడమే ధర్మం అనుకుంటున్నాను."

"నీవు ఇక్కడ హాయిగా ఉండు "

"నేనొకటి గ్రహించాను. మీకు, సౌందర్యం ఉంది. సామర్థ్యం లేదు. మా తండ్రి నన్ను పురుషరూపంలో ఉన్న స్త్రీకి ఇచ్చి పెళ్లి చేశాడు. నాతండ్రి నన్ను రాముడికి ఇచ్చాడు తప్ప అయోధ్యకు ఇవ్వలేదు "

ఆ మాటకు రాముడు చిరునవ్వు నవ్వి 'బయలుదేరు' అన్నాడు నీపేమితో చూద్దామని ఆ మాట అన్నాను ఆవేశంగా వద్దామనుకుంటున్నావా, ఆవరణశీలివై వద్దామలుకుంటున్నావా అని తెలుసుకుందామని అలా అన్నాను

ఆ దాంపత్యంలో అరమరికలు లేవు రాముడు ఎంత చనవు ఇవ్వకపోతే ఆవిడ ఆ మాట అనగలదు?

ఆ తర్వాత అరణ్యవాసం చేస్తూ సీతారాములు రుస్యాశ్రమాలను సందర్శిస్తున్నారు.

"ఈ వాతావరణంలో దనుర్బాణములు ఎందుకు? వాటిని విసర్జిస్తే నష్టమేమిటి? - సలహా ఇచ్చింది సీత"

"ఈ రుషులు ఏమి చెప్తున్నారు? రాక్షసుల నుండి రక్షించమని అడుగుతున్నారు. మనం భరతుడి ప్రతినిదులం దర్మసంస్థాపన మన బాధ్యత". అంటున్నాడు రాముడు.

ఈలోగా విరాదుడు ఆమెను పట్టుకెళ్ళిపోతున్నాడు రాముడు బాణం వేశాడు యుద్ధం జరిగింది.

అత్రి మహర్షి ఆశ్రమానికి వెళ్లారు వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు వారు పండు ముదుసలులు ఋషి దంపతులు.

విరాదుడు మరణించాడు.

ఆ తర్వాతి శరభంగుని ఆశ్రమానికి వెళ్లారు ఆయన చెప్పబోయాడు విరాదుడి గురించి. ఇప్పుడే నిర్జించబడ్డాడు. అని నమస్కరించి రాముడు చెప్పాడు. రాజు అలా ఉండాలి సమస్యలను పూర్తిచేసి ప్రజలకు కనబడే వాడు పాలకుడు. సమస్యలను అట్టేపెట్టి ఓట్లు వేయించుకొనేవారు భిక్షుకులు

అత్రి మహర్షి అన్నాడు-"అనసూయాదేవి ఆశీస్సులు మీకు మేలు కలుగజేస్తాయి " ఆవిడ మహా ప్రతివతి. మహాతపస్వి. చెలుగు ముద్ద "

ఆ దంపతుల అన్యోన్యతకు, తపశ్శక్తికి ముగ్ధుడైనారు రాముడు. అనసూయ సీతాదేవిని దగ్గర కూర్చోబెట్టుకుని - 'ఆయనలాగే చెప్పుతారమ్మ ఆయన సేవలోనే నాకీ శక్తులు వచ్చాయి' 'అని నీవు భర్తవెంట వచ్చినందుకు నాకెంతో ఆనందంగా ఉంది ఈ కానుకలు స్వీకరించి, ఈ పూలమాల వాడదు. ఈ బట్టలు మాయవు ఈ ఆభరణాలు నిన్ను రక్షిస్తాయి.'అన్నది. సీతా కల్యాణ ఘట్టాన్ని సీతతో చెప్పించుకుంది.

చిత్రమేమంటే- రావణుడు ఎత్తుకుపోతున్నప్పుడు సీత ఆ చీర కొంగు చించి ఆ ఆభరణాలు కట్టి క్రిందకు పడవేసింది. అవి వానరులకు దొరికాయి. వాటినిబట్టి వారు గ్రహించారు.

ఆ నిండైన దంపతుల ఆశీస్సులు, బలం, ఫలం అది పెళ్లికి పిలవటం అలాంటి ఆశీస్సుల కోసం. ప్రజెంటేషన్స్ కోసం కాదు.

ఆ అరణ్యవాసంలో - సీత బంగారులేడి తెమ్మంది. ఆయన లేచి బయలుదేరాడు. ఇది రాక్షస మాయ. అన్నాడు. లక్ష్మణుడు. 'మీ వదిన ఎన్నడూ ఏది అడుగలేదు. అడిగింది పోనీ తెచ్చి పెడదాం.' రాక్షసుడైతే నష్టమేముంది ? చంపుతాం. అంతేకదా - అన్నాడు. రాముడు

గ కద మలుపు తిరిగింది. సీతను రావణుడు ఎత్తుకువెళ్లాడు రాముడు ఎంతగా శోకించాడో చెట్టుకు తెలుసు. పుట్టలకు తెలుసు. కొండలకి తెలుసు. గువాలకి తెలుసు.

అంతగా ఏడ్చిన రాముడు దేవుడు అలా అయ్యాడు?

ఏడువులో రెండు రకాలున్నాయి. తనకోసం దుఃఖించడం, ఎదుటివారికోసం దుఃఖించడం . రాముని దుఃఖం ఈ రెండవ తరహా దుఃఖం. సీతాపక్కదున్నావు? ఎలా ఉన్నావు? రక్షణ ఇస్తానని తీసుకువచ్చి రక్షించుకోలేని వ్యర్థ జీవిని నేను'- ఇది దేవుడి దుఃఖం.

అలా దుఃఖిస్తూ సుగ్రీవాదుల దగ్గరకు వెళ్లాడు. 'నేనూ అలాంటి దుఃఖంలోనే ఉన్నాను. నా భార్యను మా అన్న తీసుకుపోయాడు'- అన్నాడు సుగ్రీవుడు. రాముడు సుగ్రీవునకు అభయమిచ్చాడు.

అంత బాధలో కూడా రాముడు కర్తవ్యంనుండి, ధర్మంనుండి దూరం కాలేదు. అదీ మానవ ధర్మం అంటే. రాముడు మానవజాతికి నేర్పేది అది. మనం బాధపడవచ్చు. కాని కర్తవ్యాన్ని విస్మరించరాదు.

ఆ బాధలోనే శబరి దగ్గరకు వెళ్లాడు. ఆవిడ పండ్లు పెడుతోంది. శబరి కోసం తిన్నాడు.

అదీ రామ స్థితి. ఇన్ని బాధల మధ్య ఎవరిని ఎలా చూసుకోవాలో, ఎలా దగ్గరకు తీసుకోవాలో, ఎవరు తననుండి ఏమి కోరుతున్నారో వారికి అది ఇచ్చుకుంటూ ముందుకు సాగిన ఆ దివ్యమూర్తి దుఃఖాన్ని మనం చూసితీరాలి

వారధి కట్టాడు యుద్ధం జరిగింది రావణ వధ అయిపోయింది. ఎన్నాళ్లకు రాముని జీవితంలో వసంతం- అని వానరులంతా పండుగ చేసుకుంటున్నారు. ఆ సీతాదేవిని చూడాలని కళ్లు పెద్దవి చేసుకొని కూర్చున్నారు. సీతాదేవి సమీపిస్తున్నది. రాముడు ఒక్కసారి ఉగ్రనేత్రుడై పోయాడు. ఏమిటీ అనుకోని సన్నివేశం ? ఇన్నాళ్లు గుండె పగిలినట్లు ఏడ్చిన రాముడు సీతాదేని కనవడితే ఆగగలడా? ఆగగలగడమే కాదు. ఆగు

ఏజెంట్లు కావలెను

1990 అన్నిరకముల క్యాలెండర్లు, కీచెయిన్లు, డైరీలు అర్జరు చుకోగ ఏజెంట్లు కావలెను.
Chitrakannan Process
P.B. No381/1 Sivakasi-626 123

వేలం ప్రకటన

దక్షిణ రైల్వే పనికిరాని రైలు పట్టాలు, క్లిప్పులు, రోలింగ్ స్టాకు, ఫ్రెష్ అండ్ నాన్ ఫ్రెష్ ప్యాకింగ్స్, బ్యాటరీలు, యంత్ర సామాగ్రి, వేస్టు పేపరు, బ్యారెల్సు, వేస్టు ఆయిల్, గోనెసంచులు మొదలైనవి 7-6-89న AP/సైదాపురు, 14-6-89న GOC/తిరుచ్చి, 21-6-89న GSD/శేరంబూరు, 28-6-89 COS/అయనావరం వద్దు ఉ. 10.30లకు వేలం వేయబడును. Galley & Co., MADRAS-600002.

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

ఈ క్రింది పనులకు గాను ఆసక్తి గల కంట్రాక్టర్ల నుండి పిలిచిన టెండర్లు 12-6-89 నాటికి సా॥ 5 గం॥కు, డైరెక్టర్ & విశాఖపట్నం తోన్ 9 ఎ.ఆర్.ఎస్.డి ఏరియా, కంటరిపాలెం పోస్ట్ విశాఖపట్నం-530008చే కోరబడుచున్నవి.

1) నావేనాడాగ్ వద్ద కేంద్రీయ విద్యాలయంనకు డి టైపు క్వార్టర్ల భవనం నిర్మాణం. అంచనా విలువ రూ. 96 00లక్షలు దరావత్తు సొమ్ము రూ. 70 000/-

2) విశాఖపట్నం కేంద్రీయ విద్యాలయంనకు 'డి' టైపుక్వార్టర్ల భవనం నిర్మాణం, అంచనా విలువ రూ. 96 00 లక్షలు. దరావత్తు సొమ్ము రూ. 70.000/- ఇతర వివరాలకై 31 5 89నాటి ఇండియన్ ఎక్స్ ప్రెస్ పేపర్ చూడండి

davp 683 (283) 89

అగ్నేయ రైల్వే

టెండర్లు

వాల్తేరు డివిజను, మెయిన్ లైనుపై విజయనగరంవద్ద CST-9స్టేట్సు మరియు సర్మినెంటు వే ఫిట్టింగ్స్‌ను వాగన్లలోకి లోడింగ్ చేయుటకు అనుభవంగల కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు (Tender Notice No 19/89/ML/Wat/Engg) కోరబడుచున్నవి. ధరావతు డిపాజిటు రు. 2000/- పని మొదలు విలువ రు 80000/-

టెండర్లను ది 20-6-89 సా 3 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా 3-30 కు హాజరైన టెండర్ల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును

టెండరుఫారాలు (ఇతరులకు మార్చుకొనరాదు) వివరాలను ఈ దిగువ సంతకదారుని ఆఫీసుమందు వాటిఖరీదు ప్రతి సెట్టుకు రు 50/-వంతున (తిరిగి ఇవ్వబడదు),డివిజనల్ క్యాషియర్ అండ్ స్టోర్స్, అగ్నేయ రైల్వే, వాల్తేరు లేదా వాల్తేరు డివిజన్‌లో విశాఖపట్నం మినహా మరి ఏ స్టేషన్ స్టాళ్లు కైవసం చెల్లించి పదరు రశీదు దాఖలు చేసుకొని పొందవలెను మనీఆర్డరు ద్వారా టెండరుఫారంఖరీదు అంగీకరింపబడదు టెండరు ఫారాలు 19-6-89సా.5 గం వరకుఖరీదు చేయబడును

డివిజనల్ రైల్వేమేనేజరు,
ఇంజనీరింగ్, వాల్తేరు
Engg 92 Dt 19-6-89

గ్రామపంచాయతీ కార్యాలయం,
జంపని.

రీ టెండరు

ఆర్.సి.నెం. 97/89,
తేది. 31-5-89.

గుంటూరు జిల్లా నెమూరు మండల పరిధిలోని జంపని గ్రామ పంచాయతీ కార్యాలయమునకు 1989-90 సం.మునకు వలయు 1) స్టేషనరీ సామాన్లు 2) పబ్లిక్ హెల్త్ సామాన్లు, 3) వంపు సామాన్లు, 4) రబ్బిష్ కార్టు లాగుటకు డ్రైవరుతో సహా దున్న వస్లయి చేయుట మరియు 5) రోలింగ్ బండ రిపేరు చేయుటకు ది. 24-4-89 టెండర్లు స్వీకరించగా సరియైన టెండర్లు రాలేదని మరల పిలువ వలసిందిగా పంచాయితీ వారు తీర్మానము సంఖ్య 100 మండి 104 వరకు 26-5-89 తేది. యందు తీర్మానించి యున్నారు. కావున వదరు పనులు నిర్వర్తించుటకు యీ పంచాయితీ కార్యనిర్వహణాధికారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 12-6-89 న మధ్యాహ్నం గం. 3-00ల వరకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యాలయము వద్ద నిర్ణీత నమూనాలో స్వీకరించబడి అదేరోజు హాజరైన టెండరుదార్ల సమక్షమున గం. 4-30 ని.కు తెరువబడును. యితర వివరములు పంచాయితీ కార్యాలయము పనివేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. ప్రతిపాటంనకు రూ. 200లు రొక్కముగా ధరవత్తు చెల్లించవలెను. 1,2 మరియు 3 పాటములకు ప్రభుత్వము వారి సేల్సుటాక్సు ఆర్.సి. ఉన్న వరములు మాత్రమే టెండర్లు దాఖలు చేయుటకు అర్హులు.

(సం) యు. భాస్కరరావు
కార్యనిర్వహణాధికారి

క్రీడలలో ప్రకాశం జిల్లా వెనుకబాటు

ఇంకొల్లు, జూన్ 2. (నవవార్త): క్రీడారంగంలో ప్రకాశం జిల్లా బాగా వెనుకబడి వున్నదని ఉత్తమ క్రీడాకారులు ఉన్నప్పటికీ ప్రోత్సాహం లోపించిందని ఒంగోలు శాసనసభ్యుడు శ్రీ పానుగుబాటి కోటేశ్వరరావు తెలిపారు. ఇంకొల్లులో జరుగుతున్న దగ్గుబాటి చెంచురామయ్య స్మారక రాష్ట్ర స్థాయి షటిల్ బాడ్మింటన్ పోటీలు ముగింపు సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు.

జిల్లాలో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన జరిగి మూడేళ్లయి రు. 10లక్షల గ్రాంటు ఉన్నప్పటికీ ఇంకా నిర్మాణంలో జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు.

స్థానిక స్పిన్నింగ్ మిల్లు చైర్మన్ శ్రీ రావి ముత్తయ్య చౌదరి, మండలాధ్యక్షుడు శ్రీ భవనం శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. ఆంధ్రా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. పాణిరావు టోర్నమెంట్ వివరిక చదివారు.

ఎమ్.ఆర్.ఓ. శ్రీ భానుప్రసాద్, కర్షకపరిషత్ ఇ.ఓ. శ్రీ కె. మదన్‌మోహన్, శ్రీ ఎ. వీరాంజనేయ స్వామి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ రామి ముత్తయ్య బహుమతి ప్రదానం చేశారు.

ఈ పోటీలలో పురుషుల సింగిల్స్‌లో శ్రీ కె.పి.నాయక్(విశాఖపట్నం) ప్రథమ బహుమతి పొందగా శ్రీ కనకలింగేశ్వరరావు (విశాఖపట్నం) ద్వితీయ బహుమతి పొందారు.

పురుషుల డబుల్స్‌లో హైదరాబాద్ ఆటగాళ్ళు రావి చంద్రారెడ్డి, విజయరాఘవన్‌లు ప్రథమ బహుమతి కైవశం చేసుకున్నారు.

సీనియర్ కోచ్ శ్రీ ఎమ్.-సిహెచ్. పున్నయ్యచౌదరి వందన సమర్పణ చేశారు.

కరువు నివారణ చర్యలు తీసుకోలేదు

నెల్లూరు, జూన్ 2 (నవవార్త) . జిల్లాలోని 36 మండలాల్లో ప్రభుత్వం కరువు నివారణకు చర్యలు ఇంతవరకు తీసుకోకపోవడం శోచనీయమని మాజీ శాసనమండలి సభ్యుడు, పీ సీ సీ. సంయుక్త కార్యదర్శి శ్రీ మాదాసు గంగాధరం అన్నారు.

ఎన్ ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి పథకాల్లోని నిధులను ఈ కరువు నివారణకు ఉపయోగించడం, రు 8 లక్షల నిధులు ఖర్చుచేయటం కంటితుడుపు మాటలని ఆయన విమర్శించారు.

కృష్ణానది మిగులు జలాల్ని నెల్లూరుకు తరలించి జిల్లా ప్రజల్ని ఆదుకోవాలని ఆయన కోరారు. అవగాహన లోపంతో రాష్ట్ర ప్రణాళికను రూపొందించినందువల్ల నిరుద్యోగం, విద్యుత్‌కొరత, నీటిఎద్దడిలాంటి ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆయన చెప్పారు.

తెలుగుగంగ పథకాన్ని ఉదయగిరికి పొడిగించాలని, మెట్ట ప్రాంతాలలోని జనం నీటికోసం అల్లాడుతున్నారని, కావలి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలకు కాంగ్రెస్ శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఆ ప్రాంతాలలో అభివృద్ధి శూన్యమైపోయిందని శ్రీ గంగాధరం ఆరోపించారు.

మినీ మహానాడు పేరుతో ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన అన్నారు.

1984 లో శ్రీ రామారావును ఆదుకున్న శాసనసభ్యులకు 1985 లో టిక్కెట్లు ఇవ్వలేదని, 1990 లో జరిగే ఎన్నికలలో ఇప్పుడు వున్న వాళ్లని తోస్తాడని ఆయన చెప్పారు.

ఎంతో మహోన్నత ఆశయాలతో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన నెహ్రూ రోజ్‌గార్ యోజనని వ్యతిరేకించడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ఆత్మహత్య

కోదాడ, జూన్ 2 (నవవార్త) : కోదాడ పట్టణంలో రాజధాని థియేటర్ వద్ద నివసించే వడ్డెర ఏడుకొండలు (29) ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నిప్పంటించుకున్న ఏడుకొండలును స్థానిక ప్రైవేటు హాస్పటల్‌లో చేర్పించారు. డాక్టర్లు చికిత్స చేసినా అతను మరణించాడు.

ఏడుకొండలుకు 5 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు వున్నారు. 4 సంవత్సరాల క్రితం సుద్దేపల్లి నుండి జీవనోపాధి కోసం కోదాడ వచ్చామని ఆయన తల్లి చెప్పింది.

ఇటీవలి కాలంలో భార్యతో కాపురం చేయకుండా ఏడుకొండలు వేరే అమ్మాయితో సంసారం సాగిస్తున్నాడని ఆమె తెలిపారు. 5 రోజుల క్రితం ఆ అమ్మాయి ఏడుకొండలును వదిలేసి మరొకరితో వెళ్ళిపోయిందని ఆమె చెప్పారు.

తన ప్రియురాలిని ఎవరో తీసుకుపోయారని పోలీసు స్టేషన్‌లో ఏడుకొండలు రిపోర్టు ఇచ్చినట్లు తెలిసింది.

అదే రోజు ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మాయిత్యానికి పాల్పడ్డాడు. కోదాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

మంచినీటి ఎద్దడి

పాల్వంచ , జూన్ 2 (నవవార్త) : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) పరిధిలోని పలు గ్రామాలలో వేసవి కాలం దృష్ట్యా సంభవించిన మంచినీటి ఎద్దడి పరిస్థితులను నివారించటంలో అధికారులు విఫలం కావటం వల్ల, గిరిజన గ్రామాల ప్రజానీకం పలు ఇబ్బందులకు గురవుతున్నారు.

లోర్స్ నిర్మించటం వరకూ మాత్రమే తమ విధి అని బోర్ పాయింట్స్ మరమ్మతులు నిర్వహణ మండల ప్రజాపరిషత్ కార్యాలయం చేపట్టవలసిఉంటుందని ఐ.టి.డి.ఎ. అధికార్లు తెలిపారు. మంచినీటి విషయం పట్టించుకోకపోవటం కాదని, ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాకపోవటం వల్ల ఉన్న నామమాత్రపు నిధులతో నిర్వహణ అతి కష్టంగా ఉందని అన్నారు.

మండల ప్రజాపరిషత్ కార్యాలయల సిబ్బంది పట్టించుకోకపోవటంతో మంచినీటి ఎద్దడి సమస్య విక్రుత రూపం దాల్చుతుంది. ఆ గ్రామ పంచాయితీ పరిధిలో గల మంచినీటి బోర్స్ నిర్వహణ మరమ్మతులకు సంబంధించి పంచాయితీలు రెండు వందల రూపాయలకు మించకుండా ఖర్చు చేసుకోవచ్చునని ఇటీవల జిల్లా కలెక్టర్ సూచించారు.

అయితే ఒక్కొక్క పంచాయితీ పరిధిలో గల సుమారు 5 నుండి 10 వరకు గల బోర్‌లు పాయింట్‌లలో సగ భాగం దీర్ఘకాలంగా మరమ్మతులకు నోచుకోకపోవటంతో కలెక్టర్ ప్రతిపాదించిన రెండు వందల రూపాయలు ఒక బోర్ పాయింట్ మరమ్మత్తుకు సరిపోవటం లేదని కొంతమంది పంచాయితీ సర్పంచ్‌లు తెలిపారు.

తిరుపతిలో యు.జి.సి. సదస్సు

తిరుపతి, జూన్ 2 (నవవార్త) : విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ ఏడవ ప్రణాళిక సదస్సు స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సోమవారం నుండి బుధవారం వరకు జరిగింది.

వివిధ శీర్షికల కింద రు. 75 లక్షలు మంజూరు అయ్యాయని శ్రీమతి కోలా రాజ్యలక్ష్మి తెలిపారు.

మొదటి ప్రణాళికను రెండున్నర సంవత్సరాల తర్వాత విశ్వవిద్యాలయ ప్రణాళికా సంస్థ సమీక్షించిందని ఆమె తెలిపారు.

హోమ్ సైన్స్, న్యూట్రిషన్, ఫుడ్ టెక్నాలజీ రంగాలలో చాలా అభివృద్ధి చెందిందని, నిరక్షరాస్యత నిర్మూలనకై వలంటీర్ల బృందం గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత కార్యక్రమాలను చేపట్టి వరకట్న వ్యవస్థ మొదలైన వాటి గూర్చి వివరించారని ఆమె తెలిపారు.

ఈ శైశవ విశ్వవిద్యాలయాన్ని అన్ని కోణాల నుండి అభివృద్ధి చేయాలని, ఆమె అన్నారు. భవనాల నిర్మాణం జరిగిందని ఆమె తెలిపారు.

పాట్నాకు చెందిన సైకాలజీ ప్రొఫెసర్ ఎ.కె.పి.సిన్హా కమిటీకి అధ్యక్షునిగా వున్నారు.

మద్రాసు విశ్వవిద్యాలయంకి చెందిన తెలుగు విభాగం ప్రొఫెసర్ గంధం అప్పారావు, తంజావూర్‌లోని తమిళ విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగం ప్రొఫెసర్ డి. బాలసుబ్రహ్మణ్యం, యు.జి.సి. సంయుక్త కార్యదర్శి శ్రీ సేతు మాధవరావు, అన్నా విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర ప్రొఫెసర్ శ్రీ ఎస్.నటరాజన్, అన్నా విశ్వవిద్యాలయం రసాయనిక శాస్త్ర ప్రొఫెసర్ వి. కృష్ణస్వామి పాల్గొన్నారు.

తల్లిభూమిపై కన్నేసారు

నాయుడుపేట, జూన్ 2 (నవవార్త) : లక్ష్మీ అనంతసాగరంలో కొందరు భూస్వాములనుంచి ప్రభుత్వంవారు మిగులు భూమికింద స్వాధీనం భూమిని 16 మంది గిరిజనులకు ఇదివరకే కేటాయించారు. ఒక్కొక్కరికి పదిసెంట్ల భూమి లభించింది.

అయితే కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వ అధికార్లతో కలసి ఆ గిరిజనుల భూముల్ని అక్రమ పద్ధతుల్లో తిరిగి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టరు ఈ విషయంలో శ్రద్ధ వహించి భూస్వాముల అక్రమ పద్ధతులను అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ భూములకు పట్టాలు కూడా ఇచ్చేశారు.

పొలం తగాదాలో 29మంది అరెస్టు

వెంకటగిరి, జూన్ 2 (నవవార్త): గూడూరు మండలంలోని మంగలపూరు గ్రామంలో పొలం తగాదాకు సంబంధించి తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 29మందిని గూడూరు పోలీసులు అరెస్టు చేశారు. వారిని రిమాండుకు పంపారు.

అరెస్టుఅయిన వారిలో మంగలపూరు సర్పంచ్ శ్రీ వై. రామిరెడ్డి వున్నారు. గూడూరు ఎస్.ఐ. శ్రీ మహబూబ్ షరీఫ్ దర్యాప్తు చేస్తున్నారు.

బస్సుల జాతీయంతో వీధినపడ్డ కార్మికులు

బూర్గంపహాడ్, జూన్ 2 (నవవార్త): 1987 నవంబర్, 1988 సెప్టెంబర్ నెలలో జాతీయం అయిన ప్రైవేట్ బస్ రూట్లలోని బస్సులలో పని చేసిన కార్మికులు, అవగాహన లేని ఆర్.టి.సి. అధికారుల వలన ఉపాధి కోల్పోయి దుర్భర జీవితం అనుభవిస్తున్నారు.

1987 సంవత్సరంలో సారపాక, ఏటూర నాగారం, సారపాక పినపాక 1988 సంవత్సరంలో బూర్గంపహాడ్, అశ్వారావుపేట, భద్రాచలం, కూనవరం రూట్లలో జాతీయం కాబడ్డ ప్రైవేట్ బస్సులలో పని చేస్తున్న కార్మికులకు ఆర్.టి.సి. అధికారులు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించినదని, జాతీయం కాబడ్డ బస్సులలో పని చేసిన అసలు కార్మికులకు ఆర్.టి.సి.లో ఉపాధి లేకపోవటానికి కారణం మధ్య దళారులేనని, ఉపాధి లేక ప్రస్తుతం దుర్భర జీవితం గడుపుతున్న కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ బస్సులలో వాస్తవంగా పని చేసిన కార్మికులకు ప్రత్యామ్నాయంగా ఆర్.టి.సి.లో ఉద్యోగాలు రాలేదని, మధ్య దళారులు కొంతమంది కార్మికశాఖ అధికారులకు లంచాలు పెట్టి దొంగ సర్టిఫికెట్‌లు సంపాదించి, సంబంధిత అధికార్లకు పెద్ద మొత్తాలలో ముడుపులు ముట్టచెప్పి ఆర్టీసిలో ఉద్యోగాలు సంపాదించారని, ఫలితంగా ప్రైవేట్ బస్సులలో పని చేసి జాతీయంతో ఉపాధి కోల్పోయిన కార్మికులకు జీవనోపాధి లభించలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రైవేట్ బస్సులలో పని చేసిన కార్మికుడు బస్సు ఆపరేటర్ వద్ద నుండి సర్వీస్ సర్టిఫికెట్లు తీసుకొని కార్మిక శాఖ అధికారులతో దానిని ధృవీకరణ చేయించితే తప్ప ఆర్.టి.సి.లో ప్రైవేటు కార్మికుడిగా ఉద్యోగం లభించదని కాగా ఆర్.టి.సి. వారు మాత్రం ఆపరేటర్ సర్టిఫికేట్ లేకుండానే చాలా మందికి ఉద్యోగాలు ఇచ్చారని, కార్మిక శాఖ అధికారులు కూడా ముడుపులు స్వీకరించి ఆపరేటర్ సర్టిఫికెట్ లేకుండానే కొంతమందికి ధృవీకరణ సర్టిఫికెట్లు ఇచ్చి వారికి ఉద్యోగాలు లభించేలా అవినీతికి పాల్పడ్డారని జీవనోపాధి లభించని అసలు కార్మికులు ఆరోపిస్తున్నారు.

కాగా వారు తమ బస్సులలో పని చేయలేదని వారికి కార్పొరేషన్‌లో ఉద్యోగాలు ఇవ్వద్దని బస్ ఆపరేటర్లు ఆర్.టి.సి. అధికారుల వద్ద తగు సాక్ష్యాధారాలతో రుజువు చేసినా, కార్మిక శాఖ అధికారుల వద్ద ధృవపత్రాలు వారి వద్ద ఉన్నాయి కనుక వారికి ఉద్యోగాలు ఇస్తామని ఆర్.టి.సి. అధికారులు మధ్య దళారులతో ఉద్యోగాలు ఇచ్చారని, బస్ ఆపరేటర్లను కూడా అధికారులు భాతరు చేయలేదని, అధికారులు మధ్యదళారీలకు ఉద్యోగాలు ఇవ్వడం వలన వాస్తవంగా పని చేసిన కార్మికులకు ఉద్యోగాలురాకుండా పోయాయని, వారు సంబంధిత ఉన్నతాధికారులకు రవాణా శాఖా మంత్రికి ముఖ్యమంత్రికి వినతిపత్రాలలో పేర్కొన్నారు.

కార్మిక నాయకుని కన్నుమూత

నెల్లూరు, జూన్ 2 (నవవార్త): కమ్యూనిస్టు నాయకులు, ప్రముఖ న్యాయవాది శ్రీ పి.వి. నరశింహం (70) మృతిచెందారు. ఆయనకు నలుగురు కుమారులు.

ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యుడు శ్రీ కె.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ నరశింహం రెండు పర్యాయాలు నెల్లూరు మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేసారని, మోటార్ లేబర్ యూనియన్ అధ్యక్షులుగా 15 ఏళ్లపాటు వ్యవహరించారని, శ్రీ నరసింహం ఉన్నతాశయాలుకోసం పాటు పడ్డ వ్యక్తిగా అభివర్ణిస్తూ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

గ్రామాల్లో ప్రశాంతతకరువౌతుంది

నెల్లూరు, జూన్ 2 (నవవార్త) : రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో మంచి నీటి ఎద్దడి, వర్షాభావం వల్ల పైర్లు ఎండిపోతూ ప్రజలు ఎన్నో ఇక్కట్లకు గురి అవుతుంటే కర్షక పరిషత్‌కు నాలుగు కోట్ల ఖర్చుతో ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి శ్రీ రామారావు యోచించడం ఎంతో శోచనీయమని మాజీ మంత్రి పి.సి.సి. ప్రచార కమిటి సభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విలేఖర్ల సమావేశంలో అన్నారు

ఈ ఎన్నికల కారణంగా ప్రస్తుతం ఉన్న గ్రామాల్లోని ప్రశాంత వాతావరణం కలుషితమై పోగలదని, కక్షలకు కార్పణ్యాలకు ముఖ్యమంత్రి ఈ ఎన్నికల ద్వారా ఆజ్యం పోయబోతున్నారని ఆయన విమర్శించారు.

ప్రజలసమస్యల్నితీర్చడంలోతెలుగుదేశం ప్రభుత్వంపూర్తిగా విఫలమై పోయిందని మినీ మహానాడుకు జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు, నివరి రోజు జనాన్ని తోలుకు వెళ్లారని ఆయన అన్నారు.

జనతాదళ్ తమ ఎన్నికల ప్రణాళికలో పనిహక్కుకల్పిస్తానని తెలియపర్చడం బూటకమని శ్రీ శ్రీనివాసులరెడ్డి అన్నారు. శ్రీ వి.పి.సింగ్ ప్రకటనను తాను ఎన్నికల స్టంట్‌గా భావిస్తున్నానని శ్రీ రెడ్డి తెలిపారు.

శ్రీ రాజీవ్ గాంధి ప్రవేశపెట్టిన నెహ్రూ రోజ్‌గార్ పంచాయితీ బిల్లుల్ని చూసి భయపడి శ్రీ రాజీవ్ పలుకుబడి పెరుగుతుందని భావించి పై నినాదాన్ని ఎన్నికల ప్రణాళికలో దళ్ చేర్చిందని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరులో మెడికల్ కాలేజి పెట్టి స్తానడం ఒక బూటకమని, ప్రజలు దాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. మెడికల్ కాలేజీని నిజామాబాద్‌లోనే పెడ్డబోతున్నామని సంబంధిత మంత్రి శ్రీ సుబ్బయ్య చేసిన ప్రకటన అందుకు నిదర్శనమని ఆయన అన్నారు.

కౌన్సిలర్‌కు గాయాలు

చీరాల, జూన్ 2 (నవవార్త) : చీరాల మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో తీవ్ర వాగ్యుద్ధం జరిగి ఒక కౌన్సిలర్ గాయపడ్డారు. ప్రతిపక్ష కౌన్సిలర్ మైకు విరిచి విసరగా అది తోటి తె.దే. కౌన్సిలర్ శ్రీ అందెజాలయ్య తలకు తగిలి గాయమయ్యింది. తె.దే. కౌన్సిలర్ శ్రీ పులిపాటి బాబూరావు ఒక రోడ్డు కాంట్రాక్టు సంబంధించిన టెండరు ఆమోదించే విషయంలో మాట్లాడుతూ ఈ ఆవేశాన్ని ప్రదర్శించారు. సమావేశానంతరం చైర్మన్ శ్రీ తిరువీధుల దశరధరామయ్య విలేఖరులతో మాట్లాడుతూ అజెండాలోని 16 నుంచి 22 వరకు గల వివిధ కాంట్రాక్టు అంశాలను రద్ద చేసినట్లు తెలిపారు.

సమావేశంలో సభ్యులు విద్యుత్‌కోతపై తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. సమావేశం మధ్యలోనే సభ్యులంతా విద్యుత్ కార్యాలయంకు వెళ్లి అధికారులను నిలదియ్యాలని ఉద్యుక్తులవుతుండగా పులిపాటి ఆగ్రహానికి ఆ కార్యక్రమానికి అంతరాయం కల్గిందిగా సమావేశానికి చైర్మన్ అధ్యక్షత వహించారు.

జరిమానా విధించి బంగారం వాపసు

తిరుపతి, జూన్ 2 (నవవార్త) : తిరుమల తిరుపతి దేవస్థానం వారు గత ఏడాది మార్చిలో 40 నుండి 50 కేజీల బంగారాన్ని లొంబాయిలో టంకసాలకు పంపించారు. శ్రీవారు, పద్మావతి అమ్మవారి కోసం పాత శిక్కాలను తయారుచేయడానికి ఈ బంగారాన్ని పంపించారు. అందులో 2.325 కేజీల బంగారంపై విదేశీ ముద్రలు వుండటంతో బొంబాయి కస్టమ్స్ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. ఆ బంగారాన్ని శ్రీవారి హుండీ నుండి తీశామని, అదంతా శ్రీవారి ఆస్తేనని తెల్పడంతో వెయ్యి రూపాయల జరిమానా విధించి బంగారం తిరిగి ఇచ్చేశారని టి.టి.డి.ఇ.ఓ. శ్రీ సి.హెచ్. వెంకటపతిరాజు విలేఖర్లకు తెలిపారు.

తొమ్మిది రహదార్లలో ఏడిటని తిరుపతి మున్సిపాలిటికి తిరిగి అప్పజెపుతూ టి.టి.డి. బోర్డు తీర్మానం చేసింది. డి.ఆర్.మహాల్‌రోడ్డు, పాత అలిపిరి రోడ్లను వెడల్పు చేసి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు.

తిరుపతి డి.ఇ.ఇ.గా ఆర్.వి. శేషయ్య

తిరుపతి, జూన్ 2 (నవవార్త) : తిరుపతి మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శ్రీ ఆర్.-వి. శేషయ్య నియమితులయ్యారు. శ్రీ డి. మస్తాన్ నాయుడుని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థకు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో శ్రీ శేషయ్యను నియమించారు.

నిందితులు అరెస్టు

తిరుమల, జూన్ 2 (నవవార్త) : తెలుగుదేశం కార్యకర్త రామకృష్ణారెడ్డి మృతికి కారకులైన కాంగ్రెస్ నాయకుడు కె.ఎమ్. కృష్ణయ్య, కె. దామోదర్, ఎ. జనార్దన్‌ను తిరుమల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. పుల్లయ్య అరెస్టు చేశారు. అదయ్య అనే కాంగ్రెస్ కార్యకర్తను కత్తితో గాయపరచిన సందర్భంగా తెలుగుదేశంకి చెందిన గంటా మనోహర్‌ను సి.ఐ. రాత్రి అరెస్టు చేశారు.

చెన్నూరుహత్యకేసులో మరోఐదుగురు అరెస్టు

నెల్లూరు, జూన్ 2 (నవవార్త) : చెన్నూరులో ఇద్దరు కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల హత్య కేసులో మరో అయిదుగురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. వారిని రిమాండుకు పంపించినట్లు గూడూరు సి.ఐ. తెలిపారు.

అగ్నిప్రమాదంబాధితుల్ని పరామర్శించిన కృష్ణమనాయుడు

తిరుపతి, జూన్ 2 (నవవార్త) : ఇక్కడ సమీపంలోని సి.రామపురంలో అగ్నిప్రమాదం బాధితులను పరామర్శించడానికి మాజీ మంత్రి శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడువెళ్లారు. ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన చాలా మంది స్త్రీలు విలపిస్తూ ఆయన కాళ్ల మీద పడి పోయారు.

జిల్లాలో ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరగటం ఇదే మొదటిసారి అని శ్రీ నాయుడు అన్నారు.

దగ్ధమైన ఇళ్ల బదులు బలమైన వర్గాల గృహకాలనీని నిర్మించడానికి ప్రయత్నంచేస్తామని ఆయన అన్నారు. డిజైన్లను తయారు చేయమని ఆయన జిల్లా గృహ నిర్మాణ సంస్థ మేనేజరు శ్రీ నంజిరెడ్డికి తెలిపారు. అప్పటి వరకు తాత్కాలికంగాచిన్నగుడిశలు వేయడానికి నిధులు ఇప్పించమని ఆయన కోరారు. వాటికి అవసరమయ్యే వాసాలు, తాటాకులనుతాను అటవీ శాఖ అధికార్ల ద్వారా తక్కువ దరకు ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

బాధితులకు వంట పాత్రలు, దుస్తులు ఇప్పించమని ఆయన టి.టి.డి. ఇ.ఓ. శ్రీ వెంకటపతిరాజును కోరారు.

గృహ భూమా పథకం కింద బాధితులకు ఒక్కో ఇంటికి వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తామని ఆయన తెలిపారు.

బాధితులను ఆదుకోడానికి, వారికి సహాయ పడటానికి స్థానిక స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వెంకటగిరి ప్రజల్లో కలవరం

వెంకటగిరి,. జూన్ 2 (నవవార్త): స్థానిక తర్కభూషణం వీధిలో గతనెల 24న ఒక గుర్తు తెలియని స్త్రీ మృతదేహం కనిపించిందనేది పాఠకులకు విదితమే. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. కాలిన మృతదేహాన్ని శవపరీక్షకు పంపారు.

ఆ స్త్రీ ఏ ప్రాంతానికి చెందిందో, ఆమె వెంకటగిరి వడివీధిలో శవమై ఎందుకు తేలిందో అంతుబట్టడంలేదు. ఆమెకోసం ఇంతవరకు ఎవరూ రాలేదు. ఆ దీనురాలి కోసం బాధపడే వాళ్లే లేరా, ఆమెను ఇంత పైశాచికంగా హత్యచేసింది ఎవరు అని స్థానికులు కలవరపడుతున్నారు.

అయితే పోలీసులు ఈ సంఘటనలో వివరాలను రాబట్టాలనే దృఢదీక్షతో వున్నారు.

గూడూరు ఎమ్.డి.ఓ. సస్పెన్షన్

వెంకటగిరి, జూన్ 2 (నవవార్త) : గూడూరు మండల అభివృద్ధి అధికారి కె.ఆర్. సుబ్బలక్ష్మి, కె. నారాయణ, రాంబాబు అనే ఇద్దరు ఉద్యోగులను నెల్లూరు జిల్లా కలెక్టరు సస్పెండ్ చేశారు.

జీవనధార పథకం నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు రావడంతో సస్పెండ్ చేశారు. జీవనధార పథకం లబ్ధిదారుల వద్ద లంచాలు పుచ్చుకున్నారనే ఆరోపణలు కూడా వున్నాయి.

ఇల్లెందు ప

సీట్లపై ఒప్పందం తథ్యం

సూరజ్‌కుండ్ జూన్ 2: వచ్చే సభ ఎన్నికలలో సీట్ల సర్దుబాటు... కు ఒప్పందానికి రాగలమన్న దృఢ... సాన్ని జనతాదల్, భారతీయ లోక్‌దళ్ పార్టీ వ్యక్తం చేశాయి. సీట్ల సర్దుబాటుపై ఇక్కడ... రోజులు చర్చలు జరిగిన... జనతాదల్ పార్లమెంటరీ... నాయకుడు శ్రీ దేవీలాల్, ... నాయకుడు శ్రీ వాజ్‌పేయి పత్రికల... మాట్లాడుతూ, కాంగ్రెస్... ఓడించడం తమ పార్టీల... డి లక్ష్యమన్నారు.

చర్చలు సరైన దారిలో సాగుతున్నాయనీ, సీట్ల సర్దుబాటుపై ఒప్పందం తప్పకుండా కుదురుతుందని వారు పేర్కొన్నారు.

సీట్ల సర్దుబాటు ఎప్పుడు ఖరారు కాగలదని విలేఖరులు ప్రశ్నించగా, సాధ్యమైనంత త్వరలో తుది నిర్ణయానికి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వారు చెప్పారు.

సీట్ల సర్దుబాటు ఏ విధంగా చేసుకుంటున్నారని ప్రశ్నించగా, ఇది చాల చిక్కు ప్రశ్న అనీ, చాలా అవరోధాలున్నాయనీ, వాటిని క్రమంగా తొలగించుకోగలమని ఆశిస్తున్నామని శ్రీ వాజ్‌పేయి చెప్పారు.

అభ్యర్థులకు ఎన్నికల చిహ్నం కటాయింపు గురించి ప్రశ్నించగా, తమ పార్టీ అభ్యర్థులకు 'కమలం' గుర్తే వుంటుందని ఆయన స్పష్టం చేశారు.

జూన్ 9, 10, 11 తేదీలలో పాలంపూర్‌లో జరిగే బి.జె.పి. జాతీయ కార్యవర్గ సమావేశంలో శ్రీ దేవీలాల్‌తో తాను జరిపిన చర్చల సరళిని వివరిస్తామని శ్రీ వాజ్‌పేయి తెలిపారు.



వామపక్షాలతో జనతాదల్ సీట్లు సర్దుబాటు చేసుకుంటుందా అని ప్రశ్నించగా, ఈ విషయంపై ఆ పార్టీలతో జనతాదల్ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ చర్చలు జరుపుతున్నారని శ్రీ దేవీలాల్ చెప్పారు.

సి.పి.ఐ., సి.పి.ఎం.లతో అంగీరాం కుదిరే అవకాశం వుందని ఆయన అన్నారు. జనతాదల్- బి.జె.పి. సీట్ల సర్దుబాట్లకు ఇది ప్రతిబంధకం కాదన్నారు.

అభ్యర్థుల ఎంపిక గురించి ప్రశ్నించగా, అది ఆయా పార్టీల నిర్ణయానికి వదిలి వేశామని శ్రీ వాజ్‌పేయి తెలిపారు.

చర్చలు ప్రాథమికమైనవని, ఇష్టాగోష్ఠిగా జరిగాయని నాయకులిద్దరూ అభివర్ణించారు.

హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిగాయి. బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, జమ్ము- కాశ్మీర్‌లపై తరువాత చర్చిస్తారు.

అకాలీలఐక్యతాగీతం

గురుదాస్‌పూర్, జూన్ 2 : ఐక్యమవడానికి అకాలీదళ్ వర్గాలన్నీ అంగీకరించినట్లు అకాలీదళ్ (ఎల్.) నాయకుడు శ్రీ సూర్జిత్‌సింగ్ బర్నాలా గురువారం చెప్పారు. ఇందుకు సంబంధించిన చర్చలకు తుదిరూపమిచ్చినట్లు ఆయన ఇక్కడ పత్రికల వారికి చెప్పారు.

అకాలీదళ్ తెండా క్రింద రామన్న ఎన్నికలలో పోరాడనున్నట్లు ఆయన చెప్పారు. అకాలీదళ్ కాంగ్రెస్ (ఐ) మధ్య ఏ విధమైన ఎన్నికల సర్దుబాటును ఆయన త్రోసిపుచ్చుతూ కాంగ్రెస్ (ఐ) దుష్టపాలనను అంతమొందించడానికి జాతీయ ప్రతిపక్షాలతో పొత్తుకు అకాలీదళ్ ప్రయత్నిస్తుందని శ్రీ బర్నాలా చెప్పారు.

పంజాబ్‌లో అన్నిరకాల ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ సక్కు రాజకీయాలలో తీవ్రవాదాన్ని ప్రవేశపెడుతున్నారని కొందరు కాంగ్రెస్ (ఐ) నాయకులను ఆయన నిందించారు. రాష్ట్రంలో నిరవధికంగా ఉగ్రవాదం కొనసాగలేదని, కానీ ఈ ఉపద్రవాన్ని అంతమొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తగినంతగా లేవని ఆయన విమర్శించారు.

ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పొందాలని, యువతకులకు ఉపాధి అవకాశాలు కల్పనకు యత్నించాలని ఆయన అన్నారు.

'విండో' అధ్యక్షునిపై విచారణకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 2- మహాబూబ్ నగర్ జిల్లా మక్కల్ నియోజకవర్గంలో తారాస్థాయికి చేరుకున్న అవినీతి అక్రమాల దృష్ట్యా 'విండో' అధ్యక్షునిపై విచారణకు ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్ అధికారిని ఆదేశించి, తగిన చర్యలు తీసుకోవాలని బి.జె.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బండారుదత్తాత్రేయ, సింగిల్ విండో డైరెక్టరు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ నారాయణ రెడ్డి, బి.జె.పి మక్కల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి శ్రీ తిరుపతి సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈ సందర్భంగా సింగిల్ విండోలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వివరిస్తూ, ఒక విజ్ఞాపన పత్రాన్ని రాష్ట్ర సహకార శాఖ మంత్రికి బుధవారం అందజేశారు విండో అధ్యక్షుడు సభ్యులనుమతి లేకుండా ఫర్నీచరు కొనుగోలు చేశాడని, లంచం పుచ్చుకొని వివిధ భూవాదేవీలు నడిపాడని, మొత్తం రు 2 లక్షల విలువచేసే ప్లాట్లను అమ్ముకొని స్వాహా చేశాడని విజ్ఞాపన పత్రంలో ఆరోపించారు

లంచాన్ని వ్యతిరేకించడంతో సన్నకారు రైతులకు సకాలంలో మంజూరు చేయవలసిన సుమారు రు 55 వేలను స్తంభింపచేశాడని వారు ఆరోపించారు.

గతంలో పలుమార్లు ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని వారు విచారం వ్యక్తం చేశారు.

కూలిపోయిన సీలింగ్ దెబ్బతిన్న మిరేజ్‌లు

న్యూఢిల్లీ, జూన్ 2 : మధ్యభారతంలో గతవారం ఒక విమానాశయం కూలిపోవడంతో ఫ్రాన్సు నుంచి నరపరా అయిన మిరేజ్ 2000 అనే మన దేశ ప్రధాన వైమానికదళ యుద్ధ విమానాలలో కొన్ని దెబ్బతిన్నాయి. కానీ వాటిలో ఏవీ రద్దు చేయబడవని, స్థానికంగా మరమ్మతు చేయబడతాయని రక్షణ మంత్రిత్వశాఖ గురువారం స్పష్టం చేసింది.

ఈ యుద్ధ విమానాలకోసం, నిర్మించబడుతూన్న ప్రత్యేక ఎయిర్ కండిషన్డ్ విమానాశయం సీలింగ్ కూలిపోవడంతో మిరేజ్‌లు దెబ్బతిన్నట్లు ఆ మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రమాద స్థలంనుంచి యుద్ధ విమానాలను తొలగించడానికి ఉన్నతస్థాయి వైమానిక ఇంజనీరు హుటాహుటిన వెళ్ళినట్లు వారు చెప్పారు. ఆ ఘటనపై విచారణకు ఆదేశించారు. విమానాశ్రయంకూలిపోవటంతో ఎనిమిది మిరాజ్-2000 యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయని ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన వార్తకు రక్షణమంత్రిత్వ శాఖ ప్రతినిధి ప్రతిస్పందిస్తూ పై విధంగా చెప్పారు.

భారత వైమానికదళం 1986-లో 40 మిరాజ్ 2000 యుద్ధ విమానాలను సేకరించింది. ఆ వార్త బాధ్యతారహితమైనదని ఆ ప్రతినిధి అభివర్ణించారు.

టెలికమ్యూనికేషన్స్‌కు నూతన జి.ఎం.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2 : ఆంధ్రప్రదేశ్ టెలికమ్యూనికేషన్స్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా గురువారం శ్రీ ఎం. ఆర్. సుబ్రహ్మణ్యం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ పదవీ హోదాలో ఇక నుంచి రాష్ట్రంలోని టెలి కమ్యూనికేషన్స్ నిర్వహణ, అభివృద్ధిని పర్యవేక్షిస్తారు.

రాజకీయ చరిత్రకారుడు జేమ్స్ కన్నుమూత

లండన్, జూన్ 2 : ప్రముఖ రాజకీయ చరిత్ర కారుడు శ్రీ సి. ఎల్. ఆర్. జేమ్స్ బుధవారంనాడు లండన్‌లో మరణించినట్లు ఆయన మేనల్లుడు శ్రీ డర్క్‌సహోవ్ తెలిపారు. శ్రీ జేమ్స్ వయసు 88 సంవత్సరాలు.

"బ్లాక్ జాకొబిన్స్" పుస్తక రచయితగా శ్రీ జేమ్స్ ప్రసిద్ధి కెక్కారు.

శుగ్రాసం యంత్రాలపై అవకతవకలు లేవు

న్యూఢిల్లీ, జూన్ 2 పశుగ్రాసం యంత్రాల విషయంలో ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఉత్తర్వుల ఉల్లంఘన జరగలేదని భారత్ కృషిక్ సమాజ్ నియమించిన ఉపసంఘం పేర్కొన్నది. సంజీవని ఫోడర్ ప్రొడక్షన్ మెషీన్స్ ప్రైవేటు లిమిటెడ్ తనిఖీరా చేసిన పశుగ్రాసం ఉత్పత్తి యంత్రాలకు సంబంధించి ఆ ఉప సంఘం పరిశీలించింది

యంత్రాల విరాళం, శిక్షణా యంత్రాల నిర్మాణం, కార్యక్రమాలకు స్పందనపై సంతకాలు చేయడానికి సంబంధించి భారతీయ కృషిక్ సమాజ్ లేదా దాని కార్యకర్తలెవరూ ఏ విధమైన అవకతవకలకు పాల్పడలేదని మరుగు సభ్యులుగల ఉప సంఘం వేదించినట్లు ఆ సంస్థ గురువారం ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపింది.

సంస్థ కార్యవాహక చైర్మన్, సంజీవిని కంపెనీల మధ్య కుదిరిన ఒప్పందం, ప్రముఖ న్యాయవేత్తలు ఇచ్చిన న్యాయపరమైన అభిప్రాయాలతో సహా సంబంధిత రికార్డులను కూడా ఆ ఉప సంఘం దర్యాప్తు చేసిందని ఆ ప్రకటన తెలిపింది.

16 నుంచి భారత్-పాక్ విదేశాంగ కార్యదర్శుల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 2 : భారత్, పాకిస్తాన్‌ల విదేశాంగ కార్యదర్శులు ఈ నెల 16 నుంచి 19 వరకు ఇస్లామాబాద్‌లో సమావేశమౌతున్నట్లు గురువారం ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

రాజ్‌భాషా కమిటీకి వాజ్‌పేయి రాజీనామా

న్యూఢిల్లీ, జూన్ 2 పార్లమెంటరీ రాజ్‌భాషా కమిటీకి బి.జె.పి. నాయకుడు శ్రీ అటల్‌బిహారి వాజ్‌పేయి గురువారంనాడు రాజీనామా చేశారు.

కమిటీ చైర్మన్, దేశీయాంగశాఖ మంత్రి శ్రీ బూటాసింగ్ పార్లమెంటరీ కమిటీ పర్యటనను నిర్వహించిన తీరును విరిసిస్తూ, శ్రీ వాజ్‌పేయి రాజీనామా చేశారు.

కమిటీ పర్యటనలో పాల్గొనడంలో తనకంతగా ఆసక్తి లేకున్నా, పర్యటనను రద్దు చేసిన తీరును తాను ఆమోదించజాలనని ఆయన చెప్పారు.

జూన్ 6న పార్లమెంటు సభ్యులు పర్యటనకు బయలుదేరవలసి వుంది. కమిటీ సమావేశం జరిపి నిర్ణయం తీసుకుంటే బాగుండేదని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

కోతులనుపట్టుకుంటే బహుమానం

బళ్ళారి, జూన్ 2 : : ఉగ్రవాదులను, తీవ్రవాదులను, ప్రభుత్వ వ్యతిరేక శక్తులను సజీవంగా పట్టుకున్నవారికి బహుమానాలు ప్రకటించడం సాధారణంగా వింటూ ఉంటాం. అయితే ఇప్పుడు కోతులను పట్టుకున్న వారికి కూడ బహుమానం ప్రకటించారు. ఇక్కడ కంప్లీషుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో సజీవంగా ఒక కోతిని పట్టుకుంటే 50 రూపాయలు బహుమానంగా ఇస్తామని బళ్ళారి అటవీ అధికారులు ప్రకటించారు. గత కొద్ది నెలలు నుండి కోతులు ఫ్యాక్టరీ ఆవరణలో బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. ప్రజల మీద దూకడం,బైట నిల్వ ఉంచిన చెరుకును తినేయడంచేస్తున్నాయి. కోతిని సజీవంగా పట్టుకొని, బళ్ళారి జిల్లా జంతు ప్రదర్శనశాలకు తెచ్చిన వారికి ఈ బహుమానం లభిస్తుందని అటవీ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

దధీచి సదస్సుకు పెండేకంటి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 2 : కర్నాటకలోని గుల్బర్గాలో ఈ నెల 3న జరుగనున్న అఖిలభారత దధీచి సదస్సుకు కర్నాటక గవర్నర్ శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రారంభోత్సవం చేస్తారు. దక్షిణ, దక్షిణమధ్య దధీచి ఆర్య సమాజ్ వారు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు.

కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి శ్రీ శివరాజ్‌పాటిల్ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారు. దక్షిణ భారత దేశంలో ఈ సదస్సు నిర్వహించటం యిదే ప్రథమం.

రాజస్థాన్‌కు చెందిన దధీచి బ్రాహ్మణులు నేడు దేశవ్యాప్తంగా నివశిస్తున్నారు. వారు దధీచి మహర్షి వంశీయులు.

ప్రధాని పర్యటన ఖరారుకాలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2 : : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్రంలో ఎప్పుడు పర్యటించేది ఇంకా తేదీలు ఖరారుకాలేదని గురువారం పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలిపారు.

చైనా పరిణామాలపై 'మౌనగీతం'

బీజింగ్, జూన్ 2 : విదేశాలతో చైనా సంబంధాలు అక్కడి అనగా చైనాలో అంతరంగిక పరిణామాల వలన కంటె, ప్రస్తుతం అక్కడి సంక్షోభం గురించి వివిధ దేశాలు వహించే వైఖరిచే ప్రభావితం కాగలవని, సీనియర్ ఆసియన్, తూర్పు యూరపియన్ దౌత్యపరిశీలకులు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం అక్కడ అధికారానికి జరిగే పోరాటంగురించి, ఇతోధిక ప్రజాస్వామ్యంకోసం అవినీతికి వ్యతిరేకంగాను ఆరువారాలుగా సాగుతున్న విద్యార్థి ఉద్యమం గురించి, ఒక నిర్దిష్ట వైఖరినీ, చక్షన్నీ అవలంబించటం అనేది అవివేకమే అవుతుందని ఇవ్వేళ, నిన్న, పి.టి.ఐ. విలేఖరి విడివిడిగా ఇంటర్వ్యూ చేసిన దౌత్యవేత్తలు ఏకగ్రీవమైన అభిప్రాయాన్ని ప్రకటించారు.

చైనాలో "అధికారంకోసం పెద్దమొత్తున పోరాటం సాగుచున్నది" అని గమనిస్తూ ఒక సీనియర్ ఆసియన్ దౌత్యవేత్త ప్రధాని లీపెంగ్ గతవారం పరిస్థితి గందరగోళంగా వుంది. విదేశీయులు నిర్ణయాలు నిర్ధారణలు చేయటానికి ఇంకొంతకాలం వేచి వుండవలసిన అవసరం వుంది. అని చేసిన ప్రకటనను గుర్తుచేశారు.

వివిధ దేశాలు చైనాలో అక్కడి ప్రజాస్వామ్యంలో ఆసక్తి ఆధారంగా తమ అభిప్రాయాలు ఏర్పరచుకోవచ్చునని ఆయన అంటూ, ప్రధాని లీ, సంస్కరణవిధానం, బయటి ప్రపంచానికి బాహాటంగా చైనాలో వ్యవహారాలను తెలుసుకోటానికి అవకాశం ఇచ్చే పద్ధతి కొనసాగగలదని ఇచ్చిన హామీని గుర్తుచేశారు. "సంస్కరణ, బాహాట విధానం" అంతరంగిక పరిణామాల వలన కంటె, అంతర్జాతీయ స్పందన వలన ఎక్కువ ప్రభావితం అవుతుంది అని, ఒక తూర్పు యూరప్‌దేశ దౌత్య ప్రతినిధి పేర్కొన్నారు. ఆందోళన, కలవరం వ్యక్తంచేయటం, చైనా నాయకత్వానికి గిట్టదని, ఒక ఆసియన్ దౌత్యవేత్త పేర్కొన్నారు.

చైనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనకుండా వూరుకోవటమే మనంఅవలంబించగల అత్యుత్తమ విధానం అని తూర్పు యూరోపియన్ దౌత్యవేత్త అన్నారు. అయితే పరిస్థితి ఇప్పటివరకు వున్న మాదిరిగానే ప్రశాంతంగా వుండగలదనే ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీలో "రెండు పథాల పోరాటం" గురించి చైనా అధికార పత్రికలలో వచ్చిన ప్రస్తావనల గురించి కలవర పడినట్లు ఆయన అంగీకరించారు. అది 1966-76లో సంభవించిన అతి వామపక్ష సాంస్కృతిక విప్లవాన్ని స్మృతికి తెస్తున్నదని అన్నారు. అయితే "చైనా మిత్రునిగా పరిస్థితిని నేను అర్థం చేసుకొనగల్గుతున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

పారిస్‌లో ఒలింపిక్ కాంగ్రెస్

పారిస్, జూన్ 2 : 1994లో జరిగే 12వ ఒలింపిక్ కాంగ్రెస్‌కు పారిస్ అతిథ్యమిస్తుంది.

ఒలింపిక్ కాంగ్రెస్‌కు సుమారుగా 60 మిలియన్ పౌండ్‌ల వ్యయమవుతుంది.

పాలకొల్లు లలిత కళాంజలి నాటక అకాడమి సప్తమ నాటకోత్సవాల సందర్భంగా ప్రముఖ సినీ దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్‌ను సన్మానించి మెమెంటోను బహూకరిస్తున్న దృశ్యం. హైకోర్టు రిజిస్ట్రార్ శ్రీ యియ్యపు పాండురంగారావు, శ్రీ పి.పి.సి. గోపాలరాజు కూడా చిత్రంలో ఉన్నారు.

ఏలూరులో 52ఇళ్లు దగ్ధం

ఏలూరు, జూన్ 2 : ఇక్కడ పవరుపేట వాసుదేవాలయం వద్ద 31వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 52 ఇళ్లు దగ్ధమైపోగా 160 కుటుంబాలకు చెందిన 400మంది నిరాశ్రయులైనారు. ఐదు లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం సంభవించింది.

నగరం మధ్యలో క్రిక్కరిసిన పాకల్లో నివసిస్తున్న వారంతా మేదర వృత్తి చేసేవారు. లక్ష రూపాయలకు పైగా ఎదురు కర్ర ఈ ప్రమాదంలో కాలిపోయింది.

గత రాత్రి సుమారు 12 గంటల వేళ కరెంటులేక చీకటిమయంగా వున్న సమయంలో ఒక లక్ష కార్మికుని ఇంట్లో నుండి మంటలు ఒక్కసారిగా గుప్పుమని పైకి లేచినవి. వెంటనే ప్రక్క ఇల్లు అంటుకుంది.

12.15 నిమిషాలకు కరెంట్ రావడంతో అంత వరకు ఎవరు ఎక్కడ వున్నారో వెతుక్కుంటున్న జనం తమ సామాన్లుబయట పడ వేయటానికి యత్నించారు. ఈ లోగా రెండవ ఆట సినిమా వదిలిన జనం చేరి, మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. ఈలోగా కొందరు అందిన సామాను ఎత్తుకు పోయారు

ఏలూరు కాలువలో నీరు లేక, దూరంగా వున్న గడ్డలవారి చెరువు నుండి ఫైర్ ఇంజన్లు నీరు తేవలసి వచ్చింది. తర్వాత అంబికా వారి బోర్‌వెల్ నుండి నీరు తీసుకుని, ఏలూరు, చింతలపూడి బీమడోలు ఫైర్ ఇంజన్లు సిబ్బంది తెల్లవార్లూ పోరాడి మంటలను అదుపులోకి తెచ్చారు.

వారం క్రితమే వేసుకున్న ఒక పాక ఈ ప్రమాదంలో పూర్తిగా ఏ వస్తువూ మిగలకుండా కాలిపోవడంతో అందులోని వారు నిరాశ్రయులై, విలపిస్తున్నారు.

మరొక యువతి గోడు గోడున విలపిస్తూ డబ్బాల్లో దాచుకున్న రూపాయల కట్టలు కాలి మసి అయినవి చూపించి, ఒక బంగారు గొలుసుకూడా మంటల్లో మాడిపోయిందని చెప్పింది

రెండు బంగ్లా వెంకుటిళ్ళు మినహా, మిగిలిన పాకల్లో ఒక బంగ్లా వెంకుటిల్లు కూడా పూర్తిగా కాలిపోయినవి

ఈ అగ్ని ప్రమాదానికి ఒక వ్యక్తి కారణమని పలువురు చెప్పారు. అయితే ఆ వ్యక్తి ఎవరైందీ వివరాలు తెలియదంటున్నారు

అనియత విద్యకు రు. 13.51 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2 : రాష్ట్రంలో అనియత విద్యకై 1989-90 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రణాళిక క్రింద 585 లక్షలు, కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద రు. 766.23 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయసుగల పాఠశాలకు వెళ్ళడం మానివేసిన విద్యార్థులను తిరిగి విద్యాబోధనపట్ల ఆకర్షించడమే ఈ పథకం ఉద్దేశం ప్రస్తుతం 24 ప్రాజెక్టుల క్రింద 24,512 అనియత విద్యాకేంద్రాలు విజయవంతంగా పనిచేస్తున్నాయి.

అడ్డదార్లు తొక్కిన ప్రభుదాస్

(నిమ్మరాజు చలపతిరావు)

గుంటూరు, జూన్ 2 గుంటూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పినపాటి ప్రభుదాస్ ఉద్యోగాల నియామకాల కమిటీలోని కౌన్సిలర్‌లను మోసంచేసి మున్సిపాల్టీలో ఎన్నో సం.లుగా ఎన్. ఎం.ఆర్.లుగా చేస్తున్న వారికి ద్రోహం తలపెట్టారని ఉద్యోగాల నియామక కమిటీలోని కాంగ్రెస్ కౌన్సిలర్‌లు శ్రీ పసుపులేటి గోపయ్య, శ్రీ బావిరెడ్డి సుబ్బారావు గురువారం సాయంత్రం కౌన్సిల్ ఛాంబర్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ ఆరోపణలతో కాంగ్రెస్ పాలకవర్గంలో రగులుతున్న మనస్పర్థలు, అభిప్రాయబేధాలు మరింత తీవ్రస్థాయికి చేరుకున్నట్లయినది. చైర్మన్ డా. ప్రభుదాస్ చర్యలను బాహాటంగా విమర్శిస్తూ వారు ధ్వజమెత్తారు. ఉద్యోగాల నియామకకమిటీ సమావేశం నిర్ణయాలకు వ్యతిరేకంగా 25 మంది ఎన్. ఎం. ఆర్.లకు శాశ్వత ఉద్యోగాలు ఇచ్చేందుకు ఉత్తర్వులు సిద్ధం చేయటంతో ప్యానెల్ కమిటీలోని కాంగ్రెస్ కౌన్సిలర్‌లు శ్రీ పసుపులేటి గోపయ్య, శ్రీ బావిరెడ్డి సుబ్బారావు శ్రీమతి చిలకలపూడి ఇందిర, శ్రీ మండాది సుబ్బారావు, శ్రీ హస్సేన్ ఖాన్, శ్రీ అబ్దుల్ రజాక్ తె. దే. కౌన్సిలర్ శ్రీ వెంకటేశ్వరరెడ్డి గురువారంనాడు కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీ కృపానందం 25 మందికి ఉద్యోగనియామక ఉత్తర్వులు నిలుపుదల చేయవల్సినదిగా ఆ కమీషనర్‌కి ఆదేశాలు జారీ చేశారని వారు తెల్పారు. ఫిర్యాదుపై 6వ తేది తర్వాత తాను విచారించగలనన్నారు

శ్రీ గోపయ్య, శ్రీ సుబ్బారావు విలేఖరులతో మాట్లాడుతూ మున్సిపాల్టీలో 170 మంది ఎన్ ఎం. ఆర్.లలో ఐదేళ్ళు దాటినవారు 139 మందికాక, వారందరూ దశలవారీగా సామూహికంగా తమ ఉద్యోగాలు పర్మినెంట్ చేయమని కోర్టులకెక్కారు. తొలుత వెళ్ళిన 41 మందికి ఉద్యోగాలు పర్మినెంట్ చేయమని కోర్టు ఆదేశాలిచ్చినది, తర్వాత అందరూ కోర్టులకెళ్ళగా అదే కోర్టు సీనియార్టీప్రకారం ఇవ్వమని చెప్పినదన్నారు.

కలెక్టర్‌కు కౌన్సిలర్ల ఫిర్యాదు

ఈ నియామకాలకు సంబంధించి ప్యానెల్ కమిటీ సమావేశం ఒకసారి వాయిదా పడినదని, చివరకు గత నెలలో జరిగిన సమావేశంలో సీనియార్టీ లిస్టును ఆమోదిస్తూ, కేటగిరివారిగా అర్హతనుబట్టి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలనితీర్మానించినట్లు వారన్నారు.

ప్రస్తుతం 25 పోస్టులు సిద్ధంగానున్నందున సీనియార్టీ ప్రకారం 25 మంది ఎన్. ఎం ఆర్ లను పర్మినెంట్ చేయాల్సి ఉన్నది అయితే ప్యానెల్ కమిటీ ఎజెండాలో 13 అంశంలో 25 పోస్టుల పర్మినెంట్‌కు సంబంధించి చైర్మన్ తమకు తెల్పకుండానే రహస్యంగా ఆఫీస్ నోట్ అని వ్రాశారని వారన్నారు దీనిప్రకారం చైర్మన్ తాము తీర్మానించినట్లు సీనియార్టీ ప్రకారంగా కాకుండా ఇష్టానుసారం 25 మందికి ఉద్యోగాలు పర్మినెంటు చేస్తూ వక్రమార్గంలో వైల్ నడిపారని, కమిషనర్ గూడ సహకరించారని, అయితే మున్సిపల్ ఇంజినీర్ చెప్పిన అడ్డంకులు ఫలించకపోవటంతో ఆ నియామకాలు ఆపటకు కలెక్టర్‌ని ఆశ్రయించాల్సివచ్చినదన్నారు

తమకు వారంరోజులనుండి చైర్మన్ డాక్టర్ ప్రభుదాస్ దర్శనాలు లేవని, మంచినీరు ఇతర సమస్యలు ఎవరితో చెప్పకోవాలని తమ బాధలు వర్ణనాతీతమన్నారు

విలేఖరుల సమావేశంలో వైస్ చైర్మన్ శ్రీ ఏ వి ఎల్ నరసింహారావు, కౌన్సిలర్ శ్రీ చెన్ను రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు

ఆనందగజపతిరాజు ఢిల్లీ యాత్ర

విజయనగరం జూన్ 2 'తెలుగుదేశం' మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ పి ఆనందగజపతిరాజు, ఆయన భార్య శ్రీమతి ఉమాగజపతిరాజు గురువారం సాయంత్రం ఇక్కడ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు

శ్రీ ఆనందగజపతిరాజు ఢిల్లీలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని, ఇతర కాంగ్రెస్ (ఐ) నాయకులను కలుసుకుంటారు

శ్రీ రాజు మే 22న తెలుగుదేశం పార్టీకి, లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

CALLING YOUNG GRADUATES FOR DIRECT ENTRY AS HAVILDAR CLERKS IN THE ARMY

1. Graduates are to be enrolled directly as Havildar Clerks in the Army.
2. **Age Limit:** Candidates must be in the age group of 20 to 25 years on the date of entrance test. There will be no age restriction for serving Army clerks who are graduates and wish to apply for this entry.
3. **Physical and Medical Standards:** Candidates must conform to the prescribed Physical and Medical Standard as applicable to the Regular Army. Only male candidates are eligible.
4. **Educational Qualifications:** Minimum Education Qualification required for the recruitment will be BA, B.Sc, B.Com or equivalent degree of a recognised University. Candidates must have qualified with English and Maths in Matric, Higher Secondary or equivalent examination/ higher examination.
5. **Date of Examination:** Written test will be held on 07 August 1989. Only those candidates selected in the initial screening will be permitted to appear in the written examination. The question paper for the written test will be of Higher Secondary level and will consist of four sections as follows:-

(a) Section I — English
(b) Section II — Intelligence Test
(c) Section III — Arithmetic
(d) Section IV — General Knowledge

The duration of the examination will be 3 hours. To qualify, candidates will have to obtain minimum 40 per cent marks in each section.

6. **Where to Contact:** Eligible candidates are advised to contact the nearest RECRUITING OFFICE for further details immediately.

davp 89/77



లెండిల్, విలాండర్ పురోగమనం

పారిస్, జూన్ 2 : ఫ్రెంచి ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలో ప్రస్తుత ఛాంపియన్ మాట్స్ విలాండర్, మాజీ ఛాంపియన్ ఇవాన్ లెండిల్‌లు సులభంగానే మూడవ రౌండులో ప్రవేశించారు.

1984, 1986, 1987 లలో ఫ్రెంచి ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొని, యిప్పుడు కూడా గెలుకుంటారని భావిస్తున్న లెండిల్ మంచిఫామ్‌ను ప్రదర్శించి అమెరికాకు చెందిన డెర్రిక్ రోస్టాంగోను 6-1, 6-3, 6-1 స్కోరుతో సులభంగా ఓడించారు.

కాగా విలాండర్ మాత్రం విజయాన్ని సాధించేందుకు కొంచెం తంటాలుపడవలసి వచ్చింది. ఉరుగ్వేకు చెందిన డిగో పెరిత్‌ను ఓడించటంలో కొద్దిగా కష్టపడవలసివచ్చింది. అంతిమంగా 6-3, 7-6, 6-3తో గెలిచారు.

కాగా మరో టాప్ సేడ్ అండ్రి అగాస్సీ 6-2, 6-2, 6-3 తో ఇటలీకి చెందిన పావులో కెన్‌ను ఓడించారు.

బాల్యంనుండి కూడా స్నేహితులు గాను, ప్రత్యర్థులుగాను వున్న అమెరికాకు చెందిన మైఖేల్ చాంగ్, పెటి సంప్రాక్‌లు మరోసారి పోటీపడ్డారు. చివరకు చాంగ్ 6-1, 6-1, 6-1 స్కోరుతో గెలిచారు.

స్త్రీల విభాగంలో యుగోస్లావియాకు చెందిన 15 సంవత్సరాల మోనికాసెలెస్ 6-0, 6-3 తో అమెరికాకు చెందిన స్టెఫీ మార్టిన్‌ను ఓడించి మూడవ రౌండులో ప్రవేశించారు.

ఐదవ శ్రేణిగా పరిగణింపబడే అమెరికాకు చెందిన లొరిమాన్ నీల్ 6-2, 6-1 తో నెదర్లాండ్స్‌కు చెందిన మనోన్ బొలిగ్రాఫ్ చేతిలో ఓడిపోయారు. ఆరవసీడ్ మాన్యులా మలీవా బెల్జియంకు చెందిన సాంద్రా వస్సెర్సన్‌ను ఓడించి మూడవ రౌండుకు చేరుకున్నారు.

టైసన్ "నాక్ డౌట్"

సామర్‌విల్లి జూన్ 2 : ప్రపంచ హెవీ వెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్, నటీమణి రాబిన్ గివెన్స్ అధికారికంగా విడిపోయారు.

వీరిరువురికి ఆమోదయోగ్యమైన విడాకులు పొందుటకు కోర్టు గురువారంనాడు వారి వాదనలు వినేందుకు వాయిదా వేసింది. అయితే 20 నిమిషాలపాటు సాగిన కోర్టు వ్యవహారాలకు గివెన్స్ హాజరుకాలేదు.

గత సంవత్సరం ఫిబ్రవరి 12న వివాహం చేసుకున్న టైసన్, ఈ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన డోమినికన్ రిపబ్లిక్ దేశం వెళ్ళి తన విడాకుల పత్రాల మీద సంతకాలు చేసాడు. అయితే వాటిని తరువాత వంపడం జరిగింది. అయితే ఈ విడాకులకు న్యూజెర్సీలో అధికారికంగా గుర్తింపు లభించలేదు.

15 నెలల వీరి వివాహం ఇరువురు ఒకరినొకరు ఆరోపణలతో విడాకుల వరకు దారితీసింది. గివెన్స్, అతడు తనను సరిగా చూడటం లేదని ఆరోపించగా, టైసన్, ఆమె పెళ్ళికి గర్భవతి యని మోసగించి పెళ్ళి చేసుకుందని ప్రత్యారోపణ చేసాడు.

ఇద్దరి తరపున హాజరైన అటార్నీలు ఏ పద్ధతిపై వీరు అవగాహనకు వచ్చారన్న విషయాన్ని దాటవేశారు. అయితే టైసన్‌కు ఇద్దరికి చెందిన 40 ఆస్తులు ఖరీదు చేసే బంగ్లాను ఇవ్వడం జరిగిందని, గివెన్స్‌కు, టైసన్ ఇచ్చిన నగలు, కార్లు, లెక్కకు మించిన నగదు ఇవ్వడం జరిగిందని వారు చెప్పారు.

షూటింగ్ పోటీలు

కొల్హాపూర్, జూన్ 2 : జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో సరిహద్దు భద్రతదళాలకు చెందిన యస్.యం. మార్వా స్టాండర్డు రైఫిల్ షూటింగ్ ఈవెంట్‌లో ప్రథమస్థానాన్ని సాధించారు.

మార్వా మొత్తం 600 పాయింట్లకు గాను 551 పాయింట్లు సాధించారు.

ఫ్రీ రైఫిల్ ఈవెంట్‌లో సరిహద్దు భద్రత దళానికే చెందిన రాజ్‌కుమార్ 582 పాయింట్లతో ప్రథమస్థానం సాధించారు.

"ఆర్తనాదం"లో ప్రసాద్‌బాబు, బ్రహ్మానందం, ఆలి, మల్లికార్జునరావు, చంద్రమోహన్, సీత.

ఊటీలో "ఆర్తనాదం" షూటింగ్ పూర్తి !

కె. ఎస్. రామారావు సమర్పణలో యువదర్శకుడు ఎం. వి. రఘు దర్శకత్వంలో ప్రమోద ఆర్ట్ ఫిలిం స్ పతాకంపై రూపొందిస్తున్న వర్ణచిత్రం "ఆర్తనాదం" ఒక్క పాట మినహా చిత్ర నిర్మాణం పూర్తయిందని చిత్ర నిర్మాత కె. బెనర్జీ తెలియజేశారు.

దర్శకుడు రఘు...ఇటు ఆర్టిస్టులు, అటు టెక్నిషియన్స్ అంతా కలిసి 80 మందితో కేవలం 30 రోజుల్లో అనుకున్న ప్లాను ప్రకారం చిత్రాన్ని ఊటీలోనే పూర్తిచేశారు.

ఈ చిత్రంలో వున్న నాలుగు పాటలకుగాను -మూడు పాటలను ఊటీలోనే చిత్రీకరించారు.

ఈ చిత్ర కథ అంతా ఒక సినిమా యూనిట్ పై కేంద్రీకృతమయి ఉంటుంది. షూటింగ్ కోసం ఊటీ బయలుదేరెల్లిన యూనిట్‌లో అక్కడ జరిగే హత్యలు వెనుక దాగిన భయంకరమైన నిజాన్ని చేధించడం కోసం రాజశేఖర్ ఆ యూనిట్‌లోకి ప్రవేశిస్తాడు. అక్కడనుండి కథ అనేక మలుపులు తిరుగుతుంది.

రాజశేఖర్, సీత, చంద్రమోహన్, ప్రసాద్‌బాబు, బ్రహ్మానందం, మహార్షి రాఘవ, అహతి ప్రసాద్, మల్లికార్జునరావు, డి. ప్రతాపరాజు, ప్రసన్నకుమార్, అరుణ్‌కుమార్, ఆలి, చిదంబరం, వాసు, సత్తిబాబు, లక్ష్మీమోహన్, అంజిబాబు, విజయలలిత, సుధ, అరుణకుమారి, గీత ముఖ్య పాత్రలను పోషించారు.

ఈచిత్రానికి పాటలు-వేటూరి, సిరివెన్నెల సీతారామశాస్త్రి, మాటలు-నడిమింటి నరసింగరావు (కథ), సంగీతం-హంసలేఖ, కళ-అరుణ్ ఘోడ్‌గావ్‌కర్, కూర్పు-అనిల్ మల్నాడ్, నృత్యాలు-శివశంకర్, శివసుబ్రహ్మణ్యం, థ్రిల్స్-సాహల్, స్టిల్స్- నారాయణరావు, ప్రొడక్షన్-శాయి, కో-డైరెక్టర్-రాజేంద్ర కావుగంటి, అసోషియేట్ - కె. హనుమంతరెడ్డి, అసిస్టెంట్స్-రాజావన్నెంరెడ్డి, కె.కె. సత్యనారాయణ, నిర్మాత- కె. బెనర్జీ, సమర్పణ-కె.ఎస్.రామారావు, స్క్రీన్ ప్లే-ఫొటోగ్రఫీ-దర్శకత్వం-ఎం.వి.రఘు.

కె. ఉమామహేశ్వరరావు

బీజింగ్‌లో ఉక్కుపాదాలకవాత

బీజింగ్, జూన్ 2 : మార్షల్‌లాను ధిక్కరించి తియ్యన్ మెన్ స్క్వేర్‌నుఆక్రమించుకొని వున్న విద్యార్థులను చెదరగొట్టే వుద్దేశ్యంతో దాదాపు వెయ్యిమంది సైనికులు పోరాటవీరుల యూనిఫారమ్, ఉక్కుశిరస్త్రాణాలు ధరించి నగర వీధులలో కవాతు ప్రదర్శన జరిపారు.

బీజింగ్‌లో మార్షల్‌లాను ప్రకటించిన తర్వాత యింత పెద్దయెత్తున సైనిక కవాతు ప్రదర్శన యింతకుముందెన్నడు జరగలేదు. పోరాటవీరుల యూనిఫారమ్‌ను ధరించినప్పటికి సైనికుల వద్ద ఎటువంటి ఆయుధాలు లేవు. గురువారం నాడు బీజింగ్ గారిసన్ నుండి పిలపించిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ యూనిట్‌కు ఈ సైనికులు చెందిన వారని పౌరులు తెలిపారు.

50 మంది సైనికులు వరుసలుగా నిలబడి కొంచెంసేపు కదంత్రొక్కుతూ, మరికొంతసేపు పాటపాడారు, మధ్య మధ్యలో విప్లవ గీతాలను ఆలపిస్తూ ముందుకు సాగారు. ఉదయం ఆరుగంటలకు ప్రారంభమైన సైనిక కవాతు సుమారు 30 నిమిషాలలో ముగిసింది.

విద్యార్థులు మే పురం, నుండి ఆక్రమించుకొని వున్నపతి, మెన్ స్క్వేర్ వైపు వెళ్లే విద్యార్థులు ప్రయత్నించలేదు గారిసన్‌కు కేవలం 500 మీ దూరంలోనే స్క్వేర్ వున్నది.

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకుడు డెంగ్‌జైయ పింగ్ సంస్కరణల విధానాన్ని ప్రశంసిస్తూ ప్రధానమంత్రి లాపెంగ్ సందేశం యిచ్చారని బీజింగ్ రేడియో తెలియచేసింది.

ఆంధ్రాలో మహేంద్రా కొత్త ప్రొడక్ట్ 'ఎం.సీల్'

మద్రాస్, జూన్ 2 : ప్రముఖ కంపెనీ మహేంద్ర ఇంజనీరింగ్ అండ్ కెమికల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వారు ఎం.సీల్ పేరిట కొత్త ప్రొడక్టును ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టారు. దీనిని గృహోపయోగాలకు వినియోగించుకోవచ్చును. తేలికగాసీలువేయడం, అతికించడం వంటి పనులకు ఎం.సీల్ బాగా ఉపయోగపడుతుంది.

ఓవర్ హెడ్ టాంకులు, ఫ్లష్ టాంకులు, బకెట్లు, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, వంటసామగ్రి, హాండిల్స్, లీకయ్యే కిరోసిన్ స్టవ్‌లు, నీళ్ళపైపులు రిపేర్‌లకు 'ఎం.సీల్' ఉపయోగపడుతుంది.

7గురు దుర్మరణం

క్విటో, జూన్ 2 : ఈక్వెడార్‌లో ఒక సైనిక హెలికాప్టర్ కూలిపోగా ఏడుగురు వ్యక్తులు మరణించారు. 'సిపే' అనే ఒక చమురు కంపెనీకి చెందిన నలుగురు ఉద్యోగులను ఈ హెలికాప్టర్ తీసుకువెడుతుండగా ప్రమాదం జరిగింది.

ద్వాదశ వర్ధంతి

శ్రీ ముప్పిసత్యనారాయణమూర్తి

ఐహికమైన జీవితాన్ని చరితార్థం చేసుకొని పవిత్ర కేదారేశ్వర క్షేత్రంలో జీవయాత్రను సింగరవామనం రథ వైశాఖ అమావాస్యకు సరియగు 17-9-1977న ముగించి పరమార్థాన్ని సాధించారు మీ శిక్షణలో పెరిగినందుకు మీరు ఎక్కడున్నా మీ ధీవెనలతో మమ్ములను ముంచెత్తు మీమమతాళు బోపార్లు ఎప్పటికీ మమ్ము వీడవి మీ ఆత్మకు శాంతిని కోరుతూ ద్వాదశ వర్ధంతిని పురస్కరించుకొని మా శ్రద్ధాంజలులు.

ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్ (1953)
వ్యవస్థాపకులు
శ్రీ కల్లూరి సూర్యనారాయణ
విజయవాడ-520 010.
మరియు ఆశేషమైన బంధుమిత్రులు

ప్రైవేట్ స్కూళ్ళకు లాభాలు!

పోటీలో, రద్దీలో; నిలబడి, బలపడేందుకు అనేక ప్రత్యేకతల కొరకు మార్గదర్శకత్వం! కాగలదు మీది ఓ విశ్వ స్కూల్! మరికొన్ని అడ్మిషన్లకు, మరింత సంఖ్యాబలానికి, ఆర్థిక పరిపుష్టతకు దోహదకారిఅకాడమీ అనుబంధం!
మీ కాలం, శ్రమ, పైకం పొదుపు అయ్యే విధంగా రంతిరాయంగా, ప్రత్యక్షంగా, తక్షణం ఉపయోగపడే అనేక సేవలు
టి.వి., ఇం.మీ.లలో-స్టేట్, సెంట్రల్ సిలబస్‌లలో LKG నుంచి అన్ని తరగతులకు, అన్ని సబ్జెక్ట్స్, అదనపు (నాన్) సబ్జెక్ట్స్‌కు-నోట్స్; యూనిట్, త్రైమాసిక పరీక్షల ప్రశ్నాపత్రాల శనివారపు కో & ఎక్స్‌ట్రా కరిక్యులర్ కార్యక్రమాలకు మార్గదర్శకత్వం, నోట్స్
ఆంగ్లో ఇండియన్స్; కేరళ టీచర్స్ ఎసోషియేషన్
ANDHRA PRADESH ACADEMY OF CHILD EDUCATION
KANKIPADU-521151; VIJAYAWADA PHONE 89-441

మౌనపోరాటం

అటవీ ప్రాంత అమాయక గిరిజనులు నాగరిక మానవాధముల దోపిడీకి ఏ విధంగా గురి అవుతున్నదీ చెప్పనలవికాదు.నిత్యం వారి ధన, మాన, ప్రాణాలు వీరి దోపిడీకి గురి అవుతున్నాయి. అలా ఒక పట్నం బాబు మోసానికి గురి అయి, ఆపై తల్లి అయిన ఓ గిరిజన పల్లె ఆడబిడుచు మౌనపోరాటం సాగించి తనకి పుట్టిన తనయుడికి తండ్రిని సాధించి ఘనవిజయం పొందిన సజీవ కథా చిత్రమే ఉషాకిరణ్ మూవీస్ వారి "మౌనపోరాటం".

విశాఖ జిల్లా అటవీ ప్రాంతంలోని అనంతగిరి గ్రామ గిరిజనులకి అక్కయ్య దొర పేరు చెబితే పాడల్ గిరిజన యువతి చుక్కమ్మని "భార్య"గా అడ్డుపెట్టుకొని అక్కయ్య అక్కడ మోసాలు సాగిస్తూంటాడు.

గిరిజన సంక్షేమ అధికారిగా ఆ గ్రామం కొత్తగా వచ్చిన యువకుడు రాజా, అక్కయ్య దొరలా పులిలా కనిపించేకంటే మేకలా నటించి గిరిజనులని దోచుకోవడం సులువనుకుంటాడు. అలా నటిస్తూ గిరిజనులతో పాటుఅక్కయ్య దొరకి కూడా టోపీ వేస్తాడు.

తండ్రి పోతంరాజుకి నక్సలైట్ ముద్రవేసి పోలీసులు తీసుకుపోగా, అక్కయ్యదొర గూండాల ఆయుధాలకి అన్న భీముడు బలికాగా ఒంటరిగా మిగిలిన దుర్గ, రాజా వలలో చిక్కుకుంటుంది. తత్తరితంగా ఆమెకి నెల తప్పుతుంది. అది తెలుసుకున్న రాజా స్వస్థలం విశాఖపట్నం ఉడాయిస్తాడు.

దుర్గ తనకి జరిగిన అన్యాయానికి చెదిరిపోకుండా, చెదరని గుండె ధైర్యంతో విశాఖ బయలు దేరుతుంది దారిలో అరకులోయ అందాలు చూసి తిరుగుముఖం పట్టిన విశాఖ కళాశాల విద్యార్థులు దుర్గ దీక్షకి అభయహస్తం ప్రకటిస్తారు. వారి సహాయంతో రాజా ఇంటికి చేరుతుంది. అతడు ఆమెని తిరస్కరిస్తాడు. కాని, పట్టువదలని దుర్గ అతడి భవనం ముందే "మౌనపోరాటం" సాగించి విజయం సాధిస్తుంది. అలా సాధించిన సన్నివేశం శ్రేక్షకుల మనస్సుని కదిలించివేస్తుంది. అదే చిత్రం చివరి ఘట్టం!

మాతన నటుడు వినోద్ కుమార్, నూతన నటి యమున చాల ప్రీగా, ఎంతో అనుభవం ఉన్న నటుల స్థాయిలో నటించారు. కోట, వేలు, రాళ్లపల్లి, నర్రా,ప్రసాద్‌బాబు, మల్లికార్జునరావు, విద్యాసాగర్, ముచ్చర్లఅరుణ, రాజ్యలక్ష్మి, కృష్ణవేణి ప్రభృతులు తమ తమ పాత్రలకి జీవం పోశారు.

అరకులోయ, పాడేరు వంటి అద్భుత ప్రకృతి సౌందర్య ప్రాంతాలలో నిర్మించిన ఈ చిత్రంలో దర్శకుడు ఎ.మోహన్ గాంధీ విసుగు జనించని రీతి కథను నడిపాడు. చిత్రం చివరి సన్నివేశం పూర్తిగా రక్తి కట్టింది.

చోటా నటీ నటులతో చక్కని చిత్రాలు అందించడంలో, చక్కని కథలని ఎన్నుకోవడంలో దిట్ట అయిన రామోజీరావు నిర్మించిన "మౌనపోరాటం" మయూరి, ప్రతిఘటన స్థాయి చిత్రంగా పేర్కొనవచ్చు.

మహిళలని విశేషంగా ఆకర్షించగల ఈ చిత్రానికి ఉషాకిరణ్ యూనిట్, పరుచూరి బ్రదర్స్, వేటూరి, జాలాది, ఎస్.డానకి, ప్రసాద్‌బాబు, రఘు, గౌతంరాజు, భాస్కరరాజు సాంకేతిక వర్గం. ఎగ్జిక్యూటివ్ నిర్మాత అట్లూరి రామారావు.

ఈ చిత్రాన్ని కృష్ణా జిల్లాలో విడుదల చేసినవారు మయూరి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

-కామవరపు

ఆకాశవాణి
3-6-89
శనివారం
ఉదయం
6-10 శ్రీ వెంకటేశ్వరసుప్రభాతమ్
7-00 సూక్తిసుధ
7-15 "భిక్షాందేహి" నాటిక)
7-30 వెలుగుబాట
7-45 శ్రీ పి. మాలకొండారావు: డోలు
8-30 శ్రీ ఎస్.ఎస్. రామకృష్ణశాస్త్రి : వయోలిన్
మధ్యాహ్నం
2-30 పాలవెల్లి
సాయంత్రం
6-25 పల్లెసీమలు
7-15 పంటసీమలు
8-15 నడుస్తున్న చరిత్ర
9-15 హిందీపాఠం
9-30 శ్రీ షహీద్ పర్వేజ్ : సితార్

గుంటుపాలెం ఘర్షణ: పోలీసుల తీర్పు

వినుకొండ,మే 2 (నవవార్త) : శావల్యాపురం మండలంలోని గుంటుపాలెం గ్రామంలో గత నెలలో జరిగిన ఘర్షణలు బాధ్యులయిన వారిపై కేసులు పెట్టి కోర్టుకు త్రిప్పి శిక్షించవలసింది పోయి, మరొక వినూత్న పద్ధతిలో నరసరావుపేట యస్.పి. శ్రీ యి. దామోదర్ అనుసరించారు. తనక్రింద అధికార్ల సమక్షంలో రెండు వర్గాల వారిని, పిలిపించి ఒక ప్రజా కోర్టులాగ పెట్టి విచారణ జరిపారు. విశేషమేమంటే వారుభయులు తమ తప్పులను అంగీకరించి, ఇక ముందు గ్రామంలో ఎలాటి ఘర్షణలు, జరగకుండా చూచుటకు ఇరు వర్గాలు నుండి పది మందిని శాంతి కమిటీగా ఏర్పరిచారు.

ఇరు వర్గాల వారు పెట్టుకున్న తప్పుడు కేసులను ఎత్తివేసుకొనుటకు అంగీకరించి నిజమైన కేసులో వున్న ఒక వర్గం నుండి నలుగురు మరొక వర్గం నుండి ఐదుగురు ముద్దాయిలను నిర్ధారించి వారిపై తగిన చర్యలు తీసుకొనుటకు అంగీకరించారు. నిర్ధారులను వదిలేశారు. ఇకపై దాడులు ఘర్షణలు జరుగుకుండా శాంతి కమిటీ బాధ్యత వహిస్తుందని, అలాంటిది ఏదైనా జరిగితే అందుకు తాము బాధ్యత వహిస్తామని డి.యస్.పి. శ్రీ యి. దామోదర్ ముందు హామీ పత్రం మీద సంతకం చేశారు.

ఆ గ్రామ సర్పంచ్ శ్రీ మద్దినీడి లక్ష్మీనారాయణ వారి పెద తండ్రి కొడుకు శ్రీ పెద అంజయ్య సర్పంచ్ కావాలని ఆకాంక్షించి ముందుకు వచ్చారు. కాని వారి ముతా పెద్దలు మంచి చెడ్డలు ఆలోచించి దూరపు దృష్టితో శ్రీ లక్ష్మి నారాయణను నిర్ణయించారు. అందుకు ఆగ్రహించిన అంజయ్య, అతని తండ్రి వెంకటేశ్వర్లు ప్రత్యర్థి వర్గంలోకి వెళ్ళడం తగాదాకు మూల కారణమయింది. గత నెల ఒకటోవ తేదీన పాలకేంద్ర నూతన భవనం ప్రారంభం చేయటానికి వచ్చిన ముగ్గురు మంత్రులను మూడు గంటలసేపు గ్రామంలో రానీయకుండా నిలువుదల చేశారు.

ఈ గ్రామ ఘర్షణలు తారాస్థాయికి చేరుతాయని అనేక ఘర్షణలకు దారితీస్తాయని తలపండిన రాజకీయ నాయకులు ఊహించారు. కానీ పోలీసు వారు అందుకు భిన్నంగా చాలా చాకచక్యంతో పరిష్కరించారు. పోలీసు వారు ప్రవేశపెట్టిన నూతన విధానం మిగిలిన ప్రాంతాల వారికి ఆదర్శం కావాలని, ఈ పద్ధతి వలన ఆర్థిక నష్టం శ్రమ ఉండదని రాజకీయ విజ్ఞులు తెలియజేశారు.

వినుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వి. రమణయ్య, యస్.ఐ. శ్రీ జి. పెంచల నాయుడు శావల్యాపురం యస్.ఐ. శ్రీ వి. చిన్నయ్యలు ఈ రాజీ సమావేశంలో పాల్గొన్నారు.

కబాడీలో ఆంధ్ర బాలికల గెలుపు

విజయవాడ, జూన్ 2 : గత నెల 25-28 తేదీల మధ్య లక్నోలో జరిగిన సబ్ జూనియర్ జాతీయ కబాడీ ఛాంపియన్ షిప్ పోటీలో ఆంధ్ర బాలికల జట్టు ప్రథమస్థానాన్ని సాధించడం, బాలుర జట్టుకు ద్వితీయ స్థానం లభించింది.

బాలికల జట్టులో శ్యామలా, పుష్పవేణి, సౌమిత్ర, (వీరందరూ శ్రీకాకుళం) బి.వి. లక్ష్మి, డి.ఎ. లక్ష్మి, వై.వి. లక్ష్మి, బి. ప్రభ, బి. కామేశ్వరి (వీరందరూ విజయనగరం) బి.వి. రాణి (విశాఖ) యం.డి. లేగం (ప్రకాశం) సునీత (ప్రకాశం) డి. సరోజినీ (కృష్ణా) లు వుండగా జట్టు కోచ్‌గా శ్రీమతి ఎ.ఎ. ఝాన్సీ మేనేజర్‌గా వి. చిన్నంనాయుడు వ్యవహరించారు.

బాలుర జట్టులో పి. శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, డి. మనోరాజు, వి. కృష్ణమూర్తి (వీరంతా విశాఖజిల్లా) యస్. రమేష్ (విజయనగరం) యస్. చలపతిరావు, కె. సుదర్శనరావు (శ్రీకాకుళం) టి. పుల్లయ్య (నెల్లూరు) యస్. శ్రీనివాసరావు (ప్రకాశం) టి. ఆనంద్ (కర్నూలు) ఎ. శ్రీనివాసరావు (తూర్పుగోదావరి) యస్. శ్రీనివాసులు (చిత్తూరు) లు వున్నారు. జట్టుకో కాచ్‌గా శ్రీ యస్. నాగేశ్వరరావు, మేనేజర్‌గా శ్రీ వి. శ్రీకృష్ణ వెళ్ళారు.

లక్నోలో జరిగిన ఆరవ సబ్ జూనియర్ జాతీయ కబాడీపోటీలలో పాల్గొన్న ఆంధ్ర బాలుర, బాలికల జట్లు



దక్షిణ మధ్య రైల్వే
రైలు ప్రయాణీకులకు విజ్ఞప్తి

సురక్షితంగాను, సంతోషకరంగాను ప్రయాణం చేయడానికి యీ క్రింది జాగ్రత్తలు పాటించవలసిందిగా రైలు ప్రయాణీకులకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేస్తున్నది.

* నడుస్తున్న రైలుదుక్కు కిటికీల లేదా తలుపులకు ఆనుకొనకండి. అది ప్రమాదకరమైనదే కాకుండా తత్పరితముగా మీ అత్యంత విలువైన అవయవాలు కోల్పోవచ్చును.
* సామిక విద్రోహ శక్తుల దృష్టిలో పడకుండా వుండేందుకు ప్రయాణం చేసేటప్పుడు అడంబరంగా వగలు, బంగారు ఆభరణాలు ధరించవద్దని మహిళా ప్రయాణీకులను కోరడమైనది.
* రైళ్లు, రైలు పెట్టెలోనికి విక్షిప్తాళను అనుమతించకండి. అందువల్ల అనేక ప్రయాణీకులకు అసౌకర్యం కల్గడమే కాకుండా, దొంగతనాలు జరగడానికి అస్కారమవుంది.
* మీకు పరిచయంలేని వ్యక్తులనుండి మరియు అనధికార అమ్మకందారుల నుండి తినుబండారాలు, ఆహారపదార్థములు తీసుకొన వద్దు. తత్పరితంగా మీ ఆరోగ్యానికి హానికల్గడమే కాకుండా దొంగతనాలు జరగడానికి వీలుంది.
* రాత్రుళ్లు నిద్రించుటకు మరియు తలుపులు సరిగా చేసుకోండి. రైలు పెట్టె తలుపులు లోపలి వుంచవద్దు
* రాత్రి కాలం ప్రయాణ సమయంలో దొంగతనాలు జరగకుండా తెరిచివున్న కిటికీ పైన తల పెట్టి నిద్రించ వద్దు.
* రైలులో దొంగతనం లేదా దోపిడీలు జరిగిన సందర్భంలో టి.టి.ఇ./కండక్టర్/కోచ్ అటెండెంట్ వద్ద నున్న స్టాండర్డ్ ఫారంలో ఒక ఫిర్యాదు చేయండి. రైలు పోలీస్ స్టేషన్ వద్ద ఫిర్యాదు అందజేయడానికి మీకు రైలు దిగలేని పక్షంలో ఆ ఫిర్యాదుపై మీకు సంతకం చేసి, తర్వాత రైల్వే స్టేషన్‌లో అందజేయడానికి పైన చెప్పిన రైల్వే అధికారులకు అందజేయండి.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్

PUB 137/89-90

Printed and Published for Nageswara Rao Estates Ltd, by S Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003 Chief Editor S Radhakrishna Editor G Sreeramamurty, (Vijayawada), Phones Business 61247, 61248, Editorial 75667